

వ్యవస్థాపకులు
**శ్రీ బి.ఎన్.శాస్త్రి**


సంపుటి : 24 సంచిక : 3
జనవరి - 2021
'శార్వరి' మార్గశిర - పుష్యాలు

సంపాదకులు
**సాగి కమలాకర శర్మ**

Printed and Published by
B. Anantha Laxmi
*Type Setting at :*
**Kavyasree Graphics**
Ph: 934 797 1177
Printed at : Sri Sai Process
Ph. 27563075

విడిప్రతి : 20/-
సంవత్సర చందా : 200/-
శాశ్వత సభ్యత్వం : 2500/-
(పది సంవత్సరాలు మాత్రమే)

చెక్కులు, డి.డి.లు 'మూసీ తెలుగు మాసపత్రిక' (MUSI Telugu Monthly Magazine) పేరుపై మాత్రమే పంపాలి.



వివరాలకు : మేనేజర్, మూసీ సాహిత్య సాంస్కృతిక చారిత్రక మాసపత్రిక,
2-2-1109/బికె - ఎల్ఐజి-10,
బతుకమ్మకుంట, బాగ్ అంబర్‌పేట,
హైదరాబాద్ - 500 013
ఫోన్ : 9347971177
email : editormusi@gmail.com



INTERNATIONAL STANDARD SERIAL NUMBER
ISSN 2457-0796




# మూసీ

సాహిత్య సాంస్కృతిక చారిత్రక

చదివి దాచుకోదగిన ఏకైక తెలుగు మాసపత్రిక

## ఈ సంచికలో ...

### వ్యాసాలు


మూసీ సాహిత్య ధార 6
మొదటి పరాంతక చోళుని శాసనం ... ఆచార్య జి.నరసింహన్ 7
మూసీ పదవినోదం - 25 ... డా. తాడేపల్లి పతంజలి 12
ఒక తురక సర్దార్ విశిష్ట శాసనం... డా. సంగనభట్ల నరసయ్య 13
ఆచార్య పేటశ్రీ రచనలు - ఇతివృత్త పరిశీలన ... డా. కుమ్మెత లక్ష్మీనారాయణ రెడ్డి 15
కందిమళ్ళ ప్రతాపరెడ్డి రచనలు - పరిశీలన ... వి. వింధ్యవాసినీ దేవి 23
పద్య మనోహరం -16 ... డా. గన్నమరాజు గిరిజా మనోహర్ బాబు 26
పీ.వీ. హృదయ ఆర్తి - తరతరాలకు ఉద్యమ స్ఫూర్తి ... డా. వొజ్జల శరత్ బాబు 27
తోడు (కథ)... శీలం భద్రయ్య 29
ఆంధ్రభాషా భూషణం - సమీక్ష ... డా. బాణాల భుజంగరెడ్డి 31
తెలుగు భాష ఎక్కడ? ఎలా? ... ఆచార్య వై. రెడ్డి శ్యామల 37
కె.విశ్వనాథ్ చలన చిత్రాలు - సామాజిక అవలోకనం 9 ... టి. లక్ష్మీనారాయణ 41
భారతీయ సంగీతం - 49 ... సామల రాజవర్ధన్ 47
శాసనముల ద్వారా తెలుగు భాషా పరిణామము ... కీ.శే. బి.ఎన్.శాస్త్రి 51
'రచన'కు అర్ధ శతాబ్దం ... నల్ల భూమయ్య 53
చిన్నయ్య నవలల్లో మానవతా కోణం ... ఆఫ్రీన్ బేగం 57


### కవితలు


సంక్రాంతి శోభ ... ఆచార్య శ్రీవత్స - 5; తుకారాం అభంగం ... అను : మంత్రి శ్రీనివాస్ - 6; ఆకలి పురుగు ... శ్రీతరం బింగి శ్రీకాంత్ - 35; భారతమాత ... కుశ్నపల్లి సురేశ్ -36; ఎముకల గూడుకు విశ్రాంతినిచ్చే రాతిరి ... కాళై కవిత సుభాష్ - 36; ఆకలిని తీర్చే ఆపద్బాంధవులు ... కొలిపాక శ్రీనివాస్ - 46; హేమంత సీమంతిని! సంక్రాంతి ... వి.ఎస్.ఆర్. సోమయాజులు - 50; సంక్రాంతి ఆశ ... ఎస్. ఆర్ పృథ్వి - 58; భవిష్యత్తును చూద్దాం ... జక్కని వేంకటరాజం - 58; సంక్రాంతి సంబరాలు ... కాశిరాజు లక్ష్మీనారాయణ - 62.


### సమీక్షలు


పాల్కురికి సోమనాథుని బసవపురాణము - పదప్రయోగ సూచిక ... డా. శ్రీరంగాచార్య 59
స్వీకృతి ... 62



**ఈ పత్రికలోని వ్యాసాలు, కథలు, కవితలు, అభిప్రాయాలు ఆ యా రచయితల సొంతమే కాని పత్రికకు ఆ అభిప్రాయాలతో ఎటువంటి సంబంధం లేదు.**



*Printed, Published and Owned by* : **B. Anantha Laxmi,** 3-4-245/1, Lingampally, Kachiguda, Hyderbad - 500 027. Telangana.
*Office :* 2-2-1109/BK-LIG 10, Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13.
*Printed at* Sri Sai Process, 3-4-612/1, Narayanguda, Hyderabad - 500 029. Telangana.
*Editor :* **Dr. Sagi Kamalakara Sharma.** **RNI No. 37723/80**

## సంపాదకీయం







వ్యక్తి శక్తి కావాలి

మనిషి మనీషి కావాలి

మానవుడు
మహనీయుడు కావాలి

ఉన్న స్థానం నుండి
ఉన్నత స్థానానికి చేరాలి

పరిమితుడు
అపరిమితుడు కావాలి

స్థాయి విస్తరించాలి

దైవత్వం మేల్కొనాలి

తనను తాను నిరంతరం
ఉద్ధరించుకోవాలి

అందరికీ ఆదర్శంగా
ఆమృతమూర్తిగా
మారాలి

**నీలో దీపం వెలిగించు**
**నీవే వెలుగై వ్యాపించు**





# స్థాయి

తాము ప్రస్తుతం ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయి వైపు అందరూ దృష్టి సారిస్తుంటారు. అది ఏమాత్రం కష్టపడకుండా, దైవదత్తంగా లభిస్తే ఇంకా సంతోషం. స్థాయి అనేది అనేక రూపాల్లో ఉంటుంది. భౌతికంగా కనిపించే జీవన స్థాయి... దీనిలో ఆర్థిక స్థాయి, సామాజిక స్థాయి ముఖ్యం. ధనం రావడం వల్ల తమ కోరికలు తీరాలి, తమను అందరూ గుర్తించాలి. సంపదలు అనుభవించాలి. రెండవది సామాజిక స్థాయి. నలుగురి వల్ల వచ్చే గౌరవం, గుర్తింపు. ఇది రాజకీయంగా రావచ్చు, తాము పనిచేసే ఉద్యోగం వల్ల కూడా ఏర్పడవచ్చు. ఇవన్నీ ప్రయత్న పూర్వకంగా సాధించాల్సిందే. ఏది ఏమైనా తాము పుట్టిన సమయంలోని ఆర్థిక, సామాజిక స్థాయిల కన్నా... పెరిగిన తర్వాత బయటికి కనిపించే స్థాయిని బట్టి అతని ఎదుగుదలను సమాజం గుర్తిస్తుంది. అదే ముఖ్యమైనదని సమాజం భావిస్తుంది. ఆర్థిక స్థాయి మాత్రమే ఎదుగుదలగా భావిస్తున్న ప్రస్తుత ఉద్యోగ, వ్యాపారులు అందరూ తమను తాము పూర్తిగా కోల్పోయి మరొకరికి దాసోహం అనడం కాని, లేదా మోసాలతో కూడుకున్న వ్యాపారాలు నిర్వర్తించి తాత్కాలిక ప్రయోజనాలు పొందడం కాని చేస్తూనే ఉన్నారు. నిజానికి స్థాయి ఇదేనా... మనం వెళ్తున్న మార్గం సరియైనదేనా... ఈ స్థాయిని మనం నిజంగానే అనుభవిస్తున్నామా... అనేవి ఆలోచించాల్సిన అంశాలే.

ప్రకృతిలోనూ... బద్ధకించిన నీటి ఆవిరి క్రమంగా నీరుగా మారి రూపాన్ని తెచ్చుకుని భూమిని ఆధారం చేసుకుని గుర్తింపును పొందుతుంది. నీటి కణాలు క్రమంగా మంచు ముక్కలుగా మారి ఇంకా గుర్తింపును పొందుతున్నాయి. అయితే నీటి ఆవిరి విస్తరణకు, మంచు ముక్క ఉండే ప్రదేశానికి ఎంత తేడా! మన ఆలోచనలు కూడా ఇలాగే ఉంటున్నాయి. ఉన్న భౌతిక శరీరంతో గుర్తింపుకు ప్రయత్నం చేసి, ఇదే స్థాయి, స్థితి అనుకుంటున్నాం... రూపం ధరించిన అదే మంచుముక్క రూపాతీతం కావడానికి విస్తరించడానికి తనలో అగ్ని అనే గురువును లేదా దైవాన్ని ఉపాసించాలి. కణాల విస్తరణకు మానసికంగా సిద్ధం కావాలి. నీరు క్రమంగా నీటి ఆవిరిగా మారాలన్నా అగ్నితో సంబంధం పెట్టుకోవాల్సిందే. నీటి ఆవిరి మనకు కనిపించకపోయినా... ప్రకృతిలో ఎక్కువ భాగంలో విస్తరిస్తుంది. నిజమైన స్థాయిని పొందేవాడు ప్రస్తుత జీవితంలో చేసే పనులను చేస్తూ ఆశించని సేవలు ఏ రూపంలోనైనా చేస్తూ పోతే మరణం తర్వాత అమరులయ్యే స్థితి వస్తుంది. తాత్కాలికమైన గుర్తింపు కోరుకునే వాడు శరీరంతో ఉన్నప్పుడు మాత్రమే గుర్తింపు పొందుతాడు. అన్ని జీవులలాగే. కాని కొన్ని పనులు ప్రకృతికి, సమాజానికి, పశుపక్ష్యాదులకు మేలు చేసే ధోరణిలో ఉన్నవాడు ఉన్న సమయంలో కష్టాలు అనుభవించినా మరణానంతరం అమృతమయులు అవుతారు. శరీరం ఉన్నప్పుడే, శరీరంతోనే అన్నీ అనుభవించాలని కోరుకునే వాడు కనీసం తాము సంపాదించిన దానిని కూడా పరిపూర్ణంగా అనుభవించ లేడు. దానికి అతని ఆరోగ్యం మొదలైనవి ఎన్నో అడ్డంకులుంటాయి. తాము సంపాదించినది అందరూ అనుభవిస్తుంటే బాధ పడడం తప్ప ప్రయోజనం లేదు. ఈ సంపాదనల వెనుక ఘర్షణతో కూడుకున్న జీవితమే ఉంటుంది.

అందుకే కనిపించే స్థాయి నుండి కనిపించని స్థాయి వరకు ఎదగడమే మానవ జీవనవికాసంలో ముఖ్యమైన పాత్ర. మృత్యోర్మా అమృతం గమయ అనే భావనకు చేరువ కావాలి. అమృతమయులు ఎవరో, ఈ ప్రకృతికి, వ్యక్తులకు ఆధారమైన శక్తి ఏదో... దానివైపు మనసును నిరంతరం కేంద్రీకరించి ఈ లోక వ్యవహారాలు నిర్వహించేవాడు తప్పనిసరిగా తామున్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి చేరుకొని తీరుతాడు. మానవ జీవన లక్ష్యం శక్తితో నిరంతరం సాన్నిహిత్యం పెంచుకోవడమే.

# సంక్రాంతి శోభ




శ్రీలు చెంగలించు – సిగబంతి కాంతుల
తెలుగు సంకురాత్రి వెలుగు నింపె;
సాహితీ ఫలాల సస్య సంపదలిచ్చె
శాంతి దాంతి కలిత క్రాంతి హేల

హేమంత వీధిలో చేమంతి పూబంతి
మురిపాల సిరులతో పరిమళించె;
గంధమ్ము వెదజల్లి గరిక పువ్వులు మీరి
ప్రకృతి కాంత ఒడిలో పరవశించె;
గొబ్బిళ్ళ సొగసుతో కుటిలతత్త్వ రహిత
గుమ్మడి సొగసుతో కుటిలతత్త్వ రహిత;
రంగవల్లుల సౌరు రంజిల్లి సాతాని
వలిపాట పొందుతో పలవరించె;
నవత సమత మమతల మానవతపు సిరి
పరిమళాల భవ్య స్రవంతి యౌచు,
కదలివచ్చి చూపించె సంక్రాంతి పథము
తెలుగు జాత్యాభిమానమ్ము తేజరిల్ల

జానపదుల సంక్రాంతులు సంశ్రుతమయి
సంప్రదాయ సంస్కృతులకు సంభృతమయి
తెలుగు ప్రాచీన భాషతో దెసలు విరియ
పల్లె సీమల భాగ్యమ్ము పరగు వేళ
కల్ల కపట మెరుగని సంగళ్ళనొసగి
దివ్య ప్రభలతో నొప్పారి తేజరిల్లె!

వేడుకల పసందు పేరంటముల జోరు
పల్లె సీమల కవి భాగ్యనిధులు;
ముద్దబంతి పూల మురిపాల సొగసులు
జానపదుల సొత్తు – చవులు పుట్టు;

ప్రతిపక్ష నేతల పర్వరీణమ్మున
హస్తినాపురమంత – హడలిపోవ;
దొరికినంత వఱకు దోచుకొనెడి దేశ
దోపిడిగాంఢ్రులు – తుడిచిపెట్టె
తరతరమ్ముల నుండి తలమోచి కొని వచ్చు
అవినీతి పరులు వినాశమొంద;
మధురానుభూతుల మకర సంక్రాంతులు
పల్లె పల్లెకు వచ్చి – పరవశించె;



తెనుగు శబ్దమహిమ – తెలుగు ధీ గరిమంబు
తెలుగు ధర్మనిరతి – తేట పడగ
తెలుగు వెలుగు విడుచు – తేజమ్ము వికసింప
స్వాగతమ్ము పల్లె – పౌష్యలక్ష్మి !

ఆచార్య శ్రీవత్స
తిరుపతి రూరల్, ఫోన్ : 9000324024

# మూసీ సాహిత్య ధార - 27

## కావ్యశాస్త్రం – మౌలికాంశాలు








మూసీ సాహిత్యధార నిరంతర పరిశోధన ప్రవంతిలో భాగంగా 27వ సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన వక్తగా ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య గారు విచ్చేశారు. వీరు 'కావ్యశాస్త్రం – మౌలిక అంశాలు' అనే అంశంమీద ప్రసంగించారు. ఇప్పుడు వెలువడుతున్న సృజన సాహిత్యంలో ఎటువంటి కావ్యశాస్త్ర విలువలను, సూత్రాలు ప్రాటిస్తున్నారు. ఎటువంటి వాటిని దృష్టిలో పెట్టుకుని కావ్యాన్ని రాయడం, అధ్యయనం చేయాలి అనే విషయాలను కూలంకషంగా సమయానుకూలంగా తెలియపరిచారు. ఈ ముఖ్య ప్రసంగానంతరం మేడిపల్లి రవికుమార్, లక్ష్మణచక్రవర్తి వంటి సాహితీ వేత్తలు చర్చలతో మరింత కొనసాగించారు.

ఎప్పటిలాగే ఈ వేదిక మీద స్వీయ పరిశోధనలో భాగంగా వి.వింధ్యవాసినీ దేవి 'కందిమళ్ళ ప్రతాపరెడ్డి రచనలు – పరిశీలన' అనే వారి పరిశోధనను గురించి మాట్లాడారు. కె.సురేష్, దార్కు కవితలు వారి కవితలు చదివి ప్రశంసలు పొందారు. ఈ సమావేశాన్నంతటిని సమీక్షిస్తూ డా. ఎస్.రఘుగారు పరిశోధక విద్యార్థులు మార్గనిరేద్దశం చేసారు. ప్రత్యేకంగా ఈ సమావేశంలో ఎందరో సాహితీ మూర్తులు పాల్గొని విజయవంతం చేసారు.

# తుకారాం అభంగం

దేహమే దేవుని మందిరము
అంతరాత్మయే పరమేశ్వరుడు

సాధుజనుల కెటుట సాకారుడు
అటుల దేహమందుండు ఈశ్వరుడు

పాలలో వెన్న దాగు నెటులో
దేహమందు దాగేనటులే చక్రపాణి

దేవుడు దేహములో నుండగ
ఏల వెలుదురోయి మందిరమునకు

తుకా చెప్పె విను మూఢ జనుడా
దేవుడిని దేహమందు జూడవేల




**అనువాదం : మంత్రి శ్రీనివాస్**
**పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, ఉ.వి.,**
**ఫోన్ : 83283 33720**

# మొదటి పరాంతకచోళుని శాసనం

ఆచార్య జి. నరసింహన్ ఫోన్ : 9000 127115

మొదటి పరాంతకచోళుని కాలంలో వేయించబడిన ఈ శాసనం దక్షిణ భారతీయ శాసనాల గ్రంథాలలో మూడో వాల్యూం మూడో భాగంలో ఉన్నది. ఇది తమిళం మరియు వట్టు ఎళుత్తు వర్ణాలతో వ్రాయబడింది. కోయంబత్తూరు దగ్గర ఉన్న ఆణైమలై (గజపర్వతం) సమీపంలో నరసింగ పెరుమాళ్ దేవాలయంలో ఉన్నది. మొదటి పరాంతక చోళుడు పరిపాలించిన 33వ సంవత్సరంలో రాజ మందిరంలో పనిచేస్తున్న మరుదూర్ ఉడైయన్ అరుణిధి కలియన్ అనే వ్యక్తి గజపర్వతంలో ఉన్న నరసింగ పెరుమాళ్ అడిగళ్ అనే దేవాలయానికి సంబంధించిన ఆ ఊరు సభకు ఒక ఒప్పందం చేయించాడు. ఇందులో దేవాలయానికి సంబంధించిన స్థిర ఆస్తులకు సంవత్సరానికి 18 బంగారు కాసులు పన్నుగా కట్టాలి. పైగా అయిదుమంది వేదబ్రాహ్మణులకి ఆరోగ్యకరమైన పుష్టికరమైన భోజన సౌకర్యం ఏర్పాటుచేయడం. నరసింగపెరుమాళ్ భగవంతునికి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పూటలకి నైవేద్య కార్యక్రమానికి 150 కలం వడ్లను లేదా 120 మూటల వడ్లను దానంగా ఇవ్వడం. స్వామికి కాని, బ్రాహ్మణునికి కాని, వంటపని చేస్తున్న వంటవానికి నిత్యం కావలసిన వడ్లను ఇస్తూ ఆరు నెలలకు ఒక్కసారి ఒక జత బట్టలను ఇవ్వాలన్న విషయాన్ని వరుస క్రమంలో ఈ శాసనం తెలియజేస్తుంది.

**1.** స్వస్తిశ్రీ మదిరైకొండ[1] కొప్పరకెసరి[2] పన్మఱ్కు యాండు ముప్పత్తు మూన్దావదు ఇవ్వాండు (తె) వ (తా)నం కిళిరణియ ముట్(టత్) తు[3] ప్పడుం (పి)

**2.** రమ్మతెయ (మ్)[4] (న) రసింగ మంగలత్తు సవైయెుం చోళప్పెరుమానడిగళ్ [6] అదికారికళ్ చోళ నాట్టు పుఱం కారంబైనాట్ [5]

**3.** టు మరుదూర్ మరుదూరుడైయా నరుణిధి కలియనుక్కు ఒట్టికుడుత్త పరిసావదు[7] ఎంగళూర్ తిరువా(నై) మలై నరసింగప్పెరునడిగళ్ (త)

**4.** ముడైయ నిలత్తాల్ సవైయెుళుక్కు (అ)ండెత్తు[8] ఇడక్కడవ ఈళక్కాసు[9] పదినెట్టు (ఇ)క్కాసు పదినెట్టిలుం మున్దత్తొన్దు ఈ

**5.** ళక్కాసు ఆఱు ఇవ్వాఱు ఈళక్కాసుక్కుం పలిసైయాగచ్ [10] చవైయార్ కైయ్‌వళి కుడుత్త ఈళక్కాసు పదినైందు (ప)దినైంచినాలుం వంద బలి

**6.** సైయావదు ఈళక్కాసిన్ వా(యి)త్ తింగళ్ కాత్ పుత్త(క్క)[11] మాగ ఒరో తింగళాల్ వంద పుత్తక్క మున్దె మక్కాల్ మన్దెముక్కాలు ఓరాండు పన్నిరండు తి




**7.** ంగలాల్ వంద పత్తక్కం నాఌ(త్)తైంజు నాఌత్తంజినాలొరు ఈళక్కాసుక్కుప్ పుత్తక్కం ఏళరై ఆగ (ఈ)ళక్కాసు (ఆ)ఱు ఇవ్వాఱు (ఈ)ళ

**8.** క్ కాసుం ఇఱై నీక్కిత్ తెవర్ సవైయార్కు ఇడక్కకడవ కాసు పన్నిరండుం నీక్కి అదికారికళ్ మరుదూరుడైయాన్ అరుణిధి కలియన్ ఇఱై కావలా(గ) కాత్త[12]

**9.** కాసి(నా)ల్ వంద నిలన్ ఊరుడైయాన్ (కు)ళమాన[13] కలియ నె(రి)యుం ఇక్కుళంతాన్ (వే)ండుమాఱు కల్లిక్ కరై నీళం అట్టప్ పెఱువ దాగవుం (ఇ)

**10.** క్ కుళం గరై ఉచర అట్టప్ పెఱువదాగవుం ఇక్కుళత్తినీర్ (తా)న్ వెండు అళవుం కొక్కప్ పెఱువదాగవు మిక్కుళం ఇదిన్ కీళ్ నీర్ నిలనిరువే

**11.** లియు మరుదూరుడైయా నరుణిధి కలియన్ విలైక్కుక్ కొండు ఇక్కుళత్తిన్ కీళ్ నీర్ నిలనిరు వెలియి(నా)ల్ వంద పొగం[14] అఞ్ఞాళిక్ కాలాల్[15] నెల్ (లు) **300** కలం

**12.** ఇవైయిట్టిన్ పాది **150** నెల్లుం కొండు (డు ఇ) వర్కు మున్దు సందియుం తిరువమిర్దు సెవదాగవుం నిన్ద ళ **(150)** నెల్లుం కొండు తిరువమిర్దు ఉ

**13.** త్తమ అక్కిరమాగత్[16] తెవర్ అమిర్దు సెయ్యుం పొళుదు వెదప్ బిరామణర్ నిసదం అయ్‌వర్ అమిదు సెయ్వదాగవుం వచ్చ (ప)డి పత్తెట్టుక్ కుత్తల్[17] ఒరువను

**14.** క్కు అరిసి (ఇరు) నాళియుం కఱిము (న్దు)ం తయిర్ నా(ళి)[18] యుం నెయిరు సెవిడుం కాయి[19] ఇలై[20] ఇరండుం తాలమంజుం వడ్డిలైంజుం ఒట్టుట్టి ఒన్దు[21]

**15.** (ం) సట్టుం ఒన్దు అడువా(న్) నొరువ (ను) (క్) కు నిసది నెల్లు అఞ్ఞాళి అఱు తింగ (ళొ)రు పుడవై[22] వైచ్చు[23] ఇప్పరిసు[24] ఇక్కల ముట్టువదాగ ఇవ్

**16. వాట్టై[25] కళ్కుదగ నాయిఱ్ఱు[26] వెళ్ళిక్కిళమై పెట్టు ఆయిలె(య)త్ తినాన్టు[27] చూ(ఱ్) ఱియక్ కిరణ వెలైక్ (కురై) కిరాణం పట్టిన అన్టు ముదలాగ ఇక్కల(ం)**

**17. ఇ(ప్) పరి సెయ్ ఊట్టువదాగ నిన్టు సితికారియ[28] మారాయ్‌గిన్ట తిరువాయ్‌ప్పాడి నారాయణనుం ఇవ్వూర్ సవైయారుం ఇప్పరిసెయ్ అక్కిర ముట్టామెయ్[29] స(ం)దిరా**

**18. దిత్తవలుం[30] ఊట్టువిప్పొ మానొం తిరువానైమలై నరసింగప్ పెరుమానడిగళుక్కు సిరి కారియ మారాయ్ వానుం సవయోముం ఇతిట్టిరం పి(నో)మైచ్[31] సవైయ్**

**19. యారుం (సి)రి కారియమారాయ్ వానుం తిఱమినాన్ నిసది[32] ఇఱకాసు అన్టాళ్ కొవినుక్కుత్[33] ధండంపట్టు అక్కాసు కొండు దెవర్కుత్ తిరువిళక్కు ఎరివదాగవుం సవైయార్**

**20. (త్) తిఱంబిల్ (ఆ)ఱు కాసు దండప్పడువదాగవు(ం) ఒట్టిక్ కుడుత్తొం సవైయొముం సిరికారియ మారా య్‌వానుం మరుదూరుడైయా ళరుణిధి కలియనుక్కు ఇత్ ధండమిఱు**

**21. త్తు మిత్తన్ (మం) ముట్టామొ అయ్యిరై(యుం) సంది రాదిచ్చర్ ఉళ్ళళవుం ఊట్టువిప్పొ మానొం సవైయ్యుం సిరికారియం ఆరాయుం వయిష్ణవరుం. ఇదన్ (మం)[34] రక్షిత్తాన్.**

మధురై నగరాన్ని జయించిన కోప్పరకేసరి వర్మన్ పరిపాలనకు వచ్చిన 33వసంవత్సరం ఈ శాసనం వేయించడమైనది. కీళ్ ఇరణియ ముట్టం ప్రాంతానికి చెందిన బ్రహ్మదేశం లేదా దేవదానం అని పిలవ బడుచున్న నరసింగ మంగలం గ్రామానికి చెందిన మేము చోళప్పెరుమాన్ అడిగళ్ అనే బిరుదు కలిగిన మొదటి పరాంతక చోళుడు పాలించిన చోళదేశానికి సంబంధించిన పుఱంకరంబై ప్రాంతంలోని మరుదూర్ గ్రామ నివాసి మరుదూర్ ఉడైయాన్ అరుణిధి కలియన్‌కు రాసి ఇచ్చిన ఒప్పందం ఇది.

ఆనైమలై ప్రాంతంలో నరసింగ పెరుమాళ్ దేవాలయం ఉన్నది. దేవాలయానికి సంబంధించిన భూములకు ప్రతి సంవత్సరం 18 ఈళకాసులను (శ్రీలంక కాసులు = బంగార కాసులు) పన్నుగా ఆ ఊరి సభకు చెల్లించాలి. కావున సొంత భూములు ఉన్న సభ్యులు 15 ఈళకాసులను సేకరించి వడ్డీకోసం ఇవ్వడం జరిగింది.

నరసింగ మంగలం సభ్యులు పొదుపు చేసిన కాసులు = 15 ఈళ కాసులు

1 ఈళకాసుకి 1 నెలకు వడ్డీ =1 / 4 లేదా 0.25 పుత్తక్కం

(1 ఈళకాసుకి 7 1/2 లేదా 7.5 పుత్తక్కం)

1 నెలకు 15 ఈళకాసులకి వడ్డి = 3.75 పుత్తక్కం

లేదా 3 3/4 ఈళకాసు

1 సంవత్సరానికి 15 ఈళకాసులకి వడ్డి = 3 3/4 x12

= 45 పుత్తక్కం

సంవత్సరానికి 6 ఈళకాసులు వడ్డీగా చెల్లించిన తరువాత, ఇంకా 12 ఈళకాసులు కట్ట వలసిన అవసరం ఉంది. మరుదూర్ ఉడైయాన్ అరుణిధి కలియన్ మిగిలిన 12 ఈళకాసులు కట్టడానికి ఒప్పుకున్నాడు. పైగా దేవాలయానికి సొంతమైన కొలనను తాను స్వాదీనం చేసుకున్నాడు. తరువాత కొలనను లోతుగా తవ్వి గట్టును పెంచి నీటిని పొదుపు చేశాడు. తన వద్ద ఉన్న డబ్బుతో కొలను కింద 2 వేలి భూములను (1 వేలి = 6.43 ఎకరాల భూమి, అంటే ఇంచుమించు 13 ఎకరాల భూములను) కొన్నాడు. ఈ కొలను నీటి సదుపాయం వలన 2 వేలి భూములలో పండించిన 300 కలం వడ్లను ( 1 కలం అంటే 96 శేర్ల వడ్లు) ఇందులో 150 కలం వడ్లను నరసింగ పెరుమాళ్ దేవునికి మూడు పూటల నైవేద్యానికి ఖర్చు చేయమని మిగిలిన 150 కలం వడ్లను 5 మంది వేద బ్రాహ్మణులకు ఆరోగ్యకరమైన భోజనం ఏర్పాటుచేయమని మరిము వంటవానికి కూడా వినియోగించాలని ఆజ్ఞాపించాడు.

ఈ కార్యం ఈ సంవత్సరం ఆషాడం మాసం శుక్రవారం ఆశ్లేష నక్షత్రం కూడిన శుభదినమందు తలపెట్టాలని, పైగా దేవాలయ మేనేజర్ తిరువాయిప్పాడి నారాయణడు మరియు నరసింగ మంగలం సభ్యులు కలిసి కార్యక్రమాలని జరపాలని తీర్మానించడమైనది.

గజపర్వతంలోని నరసింగ పెరుమాళుకి సూర్యచంద్రులు ఉండేంతవరకు ఈ కార్యక్రమం క్రమం తప్పకుండా జరుపుతామని సభసభ్యులు హామి ఇచ్చారు. పైగా వారిలో ఒకరైన దేవాలయ సూపర్‌వైజర్ కాని సభసభ్యులుకాని ఈ కార్యక్రమాన్ని నెరవేర్చ లేకపోతే రెండు బంగారు కాసులను ఆ దేశరాజుకు అపరాధ రుసుంగా కట్టుతామని ఒప్పుకొన్నారు. ఆ రుసాన్ని దేవాలయ ధూప–దీప నైవేద్యానికి వాడాలని నిర్ణయం తీసుకున్నారు. పైగా సభ్యు లందరూ ఈ కార్యాన్ని నెరవేర్చకపోతే ప్రతిరోజుకు ఆరు బంగారు కాసులను అపరాధ రుసుంగా కట్టాలని కూడా నిర్ణయం తీసుకొన్నారు.

నరసింగ మంగల సభ్యులు మరియు దేవాలయ సూపర్‌వైజర్ అయిన మేము ఇరుపక్షాన కలిసి ఏకోపిత్తు మరుదూర్ ఉడైయాన్ అరుణిధికలయన్‌కు రాసి ఇచ్చిన ఒప్పందమిది. ఇలా అపరాధరుసం చెల్లించిన తరువాత మేము అయిన ఊరు సభ్యులు మరియు దేవాలయ వైష్ణవులు ఇద్దరూ కలిసి ఐదుమంది బ్రాహ్మణులకి ఆరోగ్యకరమైన ఆహారం ఏర్పాటు చేస్తామని ప్రమాణం చేస్తున్నాం.

**స్థలం :** మధురా నగరానికి ఈశాన్య భాగంలో ఆరు మైళ్ళ దూరంలో ఉన్న ఏనుగుకొండ ప్రాంతంలో నరసింగ పెరుమాళ్ దేవాలయ గర్భ గుడికి ఎడమవైపు ఉన్న బండమీద చెక్కబడిన శాసనం ఇది.

**ఏనుగుకొండ (గజపర్వతం) :** క్రీ.శ. 7వ శతాబ్దంలో ఈ కొండ మీద జైనులు నివసించారని తమిళ శైవకవి తిరుజ్ఞాన సంబందర్

రాసిన పదికం ద్వారా తెలుస్తోంది. సందుసేనన్, ఇందుసేనన్, ధర్మసేనన్, కందు సేనన్, కనకసేనన్ మొదలైన నామాలను జైనులు ధరించారు. కనకనంది, పుష్పనంది, భవనంది, వనకనంది అనే నామాలు కలిగిన శైవులు ఉండేవారు. ఈ గజ పర్వతంలో చాలా తమిళ శాసనాలు ఉన్నాయి. వీటినన్నింటిని పరిశీలిస్తే క్రీ.శ. 7వ శతాబ్దంలో గజపర్వతం లేదా ఏనుగు కొండ ప్రస్తావన ఉన్నట్లు తెలుస్తోంది.

**నరసింగ పెరుమాళ్ దేవాలయం :** పాండ్య రాజుకు మంత్రి అయిన 'మాఅన్ కారియాగియ మూవేందర్ మంగల పేరరైయన్' ఈ దేవాలయాన్ని కట్టించాడు. ఈ మంత్రి కళ్ళకుడికి చెందినవాడు. దీన్ని సంస్కృతంలో 'కరవంతపురం' అని అంటారు. ఇతడు ఈ దేవాలయాన్ని నిర్మించిన తరువాత మరణించాడు. తరువాత ఇతని తమ్ముడు 'మాఅన్ ఎయిననాగియ పాండి మంగల విజయరైయన్' పై చెప్పిన పాండ్య రాజుకు మంత్రి అయ్యాడు. ఇతడు ఈ నరసింగ పెరుమాళ్ విగ్రహాన్ని ప్రతిష్ఠ చేశాడు. ఇది కలియుగాది 3871లో కార్తిక మాసం జరిగింది. అందువల్ల విగ్రహ ప్రతిష్ఠకాలం క్రీ.శ 770 అని నిర్ణయించవచ్చు.

**పాండ్యన్ మాఱ వర్మన్ :** ఇతడు క్రీ.శ 765 నుండి 790 వరకు పాండ్యదేశాన్ని పాలించాడు. ఇతనికి పరాంతకుడు అనే మరో పేరు కూడా ఉన్నట్లు శాసనాలద్వారా తెలుస్తోంది. వేళ్విక్కుడి చేప్పేడు, శీవరమంగల చెప్పేడు – ఈ తామ్ర శాసనాల ద్వారా కూడా ఇతని పేరు పరాంతకుడని నిర్ణయించబడింది. ఇతడు పరమ వైష్ణవుడు. కోయముత్తూరు ప్రక్కన కంచి ప్రాంతంలో శ్రీమన్ మహావిష్ణువుకి దేవాలయం కట్టించాడు.

**శాసనం :** ఈ శాసనం 'తమిళం' మరియు 'వట్టు ఎళుత్తు' లిపిలో రాయబడింది.

**శాసనంలో సూచించబడిన రాజు :** మొదటి పరాంతకచోళుడు.

**రాజుకు సంబంధించిన చారిత్రక విషయాలు :** ఇతడు మొదటి ఆదిత్య చోళుని కుమారుడు. క్రీ.శ 907లో సింహాసనాన్ని అలంకరించారు. ఇంచుమించు 48 సంవత్సరాలు చోళదేశాన్ని పాలించాడు. ఇతనికి మధురాంతకుడు సంగిరామ రాఘవుడు, వీరచోళుడు, వీరనారాయణుడు, ఇరుముడిచోళుడు మొదలయిన నామాలు కూడా ఉన్నాయి. పైగా పాండ్యదేశాన్ని లంకాదేశాన్ని కూడా గెలుచుకుని విజయం సాధించాడు.

ఇతడు బాణులకు సొంతమైన బాణబాడి దేశాన్ని గెలుచుకుని, గంగారాజు అయిన రెండవ పృథ్వీపతికి విరాళంగా ఇచ్చారు.

నెల్లూరు జిల్లాలోని షేట్‌పులి దేశాన్ని గెలుచుకున్నారు. రేనాడును పాలించిన వైతుంబ రాజును ఓడించాడు.

ఇతని సామ్రాజ్యం దక్షిణంవైపు కన్యాకుమారి మొదలుకొని



ఉత్తర భాగంలో నెల్లూరు వరకు విస్తరించింది. అందువల్ల ఇతని చివరిదశలో ఇతని కుమారుడైన రాజాధిత్యునికి రాష్ట్రకూటరాజైన (3వ కృష్ణుడు) తక్కోలం అనే ప్రాంతంలో యుద్ధం జరిగి తిరుముణై పాడి దేశం, తొండైదేశం అనే రెండు ప్రదేశాలను మూడవ కృష్ణుడికి ఇవ్వడం జరిగింది.

ఇతనికి రాజాదిత్యుడు, కంఠాదిత్యుడు, హరింజయుడు, ఉత్తమ శీలి అనే నల్గురు కుమారులు వీరమహాదేవి, అనుపమ అనే ఇద్దరు కుమార్తెలు ఉండేవారు.

ఇతడు చిదంబరదేవాలయానికి బంగారు రంగుతో రేకు కట్టించాడు. అంతేకాకుండా తంజావూరు జిల్లాలోని తిరుపుళ్ళమంగై బ్రహ్మపురీశ్వరుడు దేవాలయానికి తిరువిడైమరుదూర్ మహా లింగస్వామి, తిరువాడుదురై బ్రహ్మపురీశ్వరుడు దేవాలయాలను కట్టించాడు.

ఇతని కాలంలో వ్యవసాయం బాగా అభివృద్ధి చెందింది. దక్షిణ ఆర్కాడు జిల్లా, చిదంబరం తాలుకాలో 'వీరాణాత్తేరీ' అని పిలవ బడుచున్న వీరనారాయణచెరువు ఇతని కాలంలోనే త్రవ్వబడింది. ఉత్తర ఆర్కాట్‌జిల్లా ఘటికాచలంలో 'చోళమారుతి' అనే పేరిట ఒక కొలను తవ్వించాడు. మధురను, శ్రీలంకను అపహరించినవాడు కోపరకేశరివర్మడు అని శాసనాలలో చెప్పబడి ఉంది.

ఈ శాసనం 940 ప్రాంతంలో వేయించడమైంది.

**శాసనాలలో చెప్పబడిన విషయాలు :** మొదటి పరాంతక చోళు డు తాను సింహాసనం అలంకరించిన క్రీ.శ. 907 నుండి 33 సం॥ల తరువాత ఈ శాసనం వేయించడం జరిగింది (క్రీ.శ 907+ 33=940.). ఇతడు సింహాసనం అలంకరించిన కాలం క్రీ.శ 907.

గజపర్వతం నరసింగపెరుమాళ్ దేవాలయం వారు తమ భూములకొరకు నరసింగ మంగల సభ్యులకు ప్రతి సంవత్సరం 18 బంగారు కాసులు పన్నుగా చెల్లించాలి.

మరుదూర్ ఉడైయాన్ అరుళ్‌నిధికలియన్ పదైదు శ్రీలంక బంగారు కాసులను మూలధనంగా సభ్యులకు సమర్పించారు.

ఒక శ్రీలంకా కాసుకు నెలకు వడ్డీ కాల్బాగపుత్తక్కం, పదైదు శ్రీలంకా కాసుకి మూడు ముక్కాల భాగం పుత్తక్కం వస్తుంది.

ఒక సంవత్సరం 45 పుత్తక్కం వడ్డీగా వస్తుంది.

ఈ చోళరాజు కాలంలో ఏడున్నర పుత్తక్కాలు కలిసి ఒక బంగారు కాసు అవుతుంది.

పద్దెదు శ్రీలంకా కాసులకు సంవత్సరానికి వడ్డీ ఆరు కాసులు అవుతుంది.

సంవత్సరానికి ఆరు కాసులు పన్నుగా చెల్లించగా మిగిలిన 12 కాసులను అరుళ్‌నిధికలియన్ తాను స్వయంగా ఆ ఊరు సభ్యులకు చెల్లిస్తానని ఒప్పుకున్నాడు.

అందువల్ల దేవాలయానికి సొంతమయిన ఊర్ ఉడైయాన్ కొలన్ని స్వాధీనం చేసుకున్నారు. కొలనుక్రింద రెండు వేలి భూములను (6.43×2=12.86=13 ఎకరాల భూమి) కొన్నాడు. తరువాత దేవాలయ కొలనును తవ్వి బలమయిన గట్టుకట్టి అందులో నీటిని సేకరించుకున్నాడు. తద్వారా 13 ఎకరాల భూమిలో పంటను పండించాడు.

ఇందులో వచ్చిన ఆదాయంలో 300 కలం వడ్లను రెండు భాగాలుగా విభజించాడు. మొదటి 150 కలం వడ్లని (120 మూటల వడ్లతో) నరసింగ పెరుమాళ్‌కి మూడు పూటలకి నైవేద్యం చేయడానికి అయ్యే ఖర్చులకి వాడలని నిర్ణయించాడు. (5శేర్లు = 1 మరక, 19.2 మరకాలు = 1కలం, 120 శేర్లు = 1 మూట).

మిగిలిన 150 కలం (120 మూటల) వడ్లని ప్రతి రోజు వేద పారాయణం చేసిన ఐదు మంది బ్రాహ్మణులకు భోజన వసతి చేయడం కోసం కేటాయించడం జరిగింది. అంటే ఐదు మంది బ్రాహ్మణులకు అయ్యే ఖర్చులకోసం వాడుకోవాలి.

**బ్రాహ్మణులకి అయ్యే ఖర్చుల వివరాలు :**

| క్ర.సం | వస్తువు పేరు | కొలత |
|---|---|---|
| 1 | బియ్యం | 2నాలి (రెండు శేర్లు) |
| 2 | కరి | 3 |
| 3 | పెరుగు | 1 శేరు (1 నాలి) |
| 4 | నెయ్యి | 2 సెవిడు (ఒక పిటికె) |
| 5 | తమలపాకు | వక్కలు 2, తమలపాకులు 2 |

ఇవి అన్నింటిని 5 మంది బ్రాహ్మణులకు వంట చేసి పెట్టాలి.

ఈ బ్రాహ్మణులకు వంటచేసే వంటమనిషికి నిత్యం ఐదుసేర్లు వడ్లు, ఆరు నెలలకు ఒకసారి ఒక జత బట్టలు కూడా ఇవ్వాలి.

**1. మధురానగర విజయం :** మొదటి పరాంతకచోళుని కాలంలో మదురానగరంలో రాజసింహపాండ్యుడు పాలించాడు. అతనిపై పరాంతకుడు దండెత్తి, యుద్ధంచేసి విజయం సాధించాడు. ఓడిపోయిన రాజసింహుడు శ్రీలంకదేశ రాజు అయిన ఐదవ కాశిపున్ని సహాయం కోరాడు. అతడు కూడా జక్కసేనాధిపతి నాయకత్వంలో ఒక పెద్ద సైన్యాన్ని పంపాడు. వెళ్ళూర్ అనే ప్రాంతంలో రాజసింహునికి పరాంతకచోళునికి మధ్య యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో కూడా పరాంతకుడే విజయం సాధించాడు. పాండ్యరాజు సైన్యం లంకానగర సైన్యం రెండు ఓడిపోయాయి. శ్రీలంక నాయకుడైన జక్కసేనాధిపతి మరొకసారి చోళరాజులతో యుద్ధం చేయడానికి ప్రయత్నించినపుడు విషజ్వరం వచ్చి మరణించాడు. మిగిలిన శేష సైన్యాన్ని లంకారాజు వెనక్కుతీసుకుని వెళ్ళాడు.

**2. రాజకేసరి, పరకేసరి :** ఇవి చోళరాజులు ధరించిన బిరుదులు. రాజకేసరి అంటే రాజులలో సింహం లాంటి వాడు అని. పరకేసరి అంటే పరదేశీయులకు సింహం లాంటి వాడు. ఈ బిరుదు వలన ఒకరి తరువాత మరొకరు రాజ్యపాలనకు ఎప్పుడు వచ్చారు అన్న విషయం తెలుస్తుంది. పాండ్యరాజులు కూడా మాఱవర్మన్ జడయ వర్మన్ అనే పేర్లు కలిగి ఉన్నారన్న విషయం గుర్తించాలి. అలాగే మొదటి పరాంతకుడు పరకేసరి అనే బిరుదు కలిగి ఉన్నారు.

**3. ఇరణియ ముట్టం :** ఇది పాండ్యదేశంలో ఉన్న మధురా నగరానికి ఈశాన్యభాగంలో ఆనైమలై, నరసింగ మంగలం, పెరుంకునూర్ మొదలైన ఊర్లను తన రాజ్యంలో కలుపుకున్న ఒక ప్రదేశాన్ని 'రణియ ముట్టం' అని అంటారు. సంగ వాఙ్మయంలో 'మలైపడుకడాం' అనే పొడవైన పాటను రచించిన వెరుంకొసికనార్ (పెద్ద కొసికుడు) ఈ ఇరణియ ముట్టానికి చెందిన వాడు. మొదటి పరాందకుని చోళుని శాసనంలో కింద రణియ ముట్టం, పైరణియ ముట్టం అనే రెండు భాగాలుగా ఉన్నాయని వివరిస్తుంది.

**4. బ్రమదేయం :** బ్రాహ్మణులకు దానంగా ఇచ్చిన ప్రదేశాన్ని బ్రమదేయం అంటారు. ఇక్కడ బ్రహ్మదేశం అనే పదం బ్రమదేయంగా మారింది. పై పదంలో నున్న 'శ'కారం 'య'కారంగా మారింది.

**5. పులంగరంబై నాడు :** ఇది చోళదేశంలోని ఉండే ఒక ప్రాంతం అరుమొళి దేవ చతుర్వేది మంగలం, కళప్పాళ్ కరువతూర్ కోయిలార్ పురుక్కుడి, కోదండ రామ చతుర్వేది మంగలం, పల్లవన్ మాదేవి చతుర్వేది మంగలం, పనైయూర్ పెరుంపల మరుదూర్ చెంబియన్ మాదేవి మంగలం, పనైయూర్ పెరుంపల మరుదూర్ చెంబియన్ మాదేవి చతుర్వేది మంగలం, శింగళాంతక చతుర్వేది మంగలం, వంగనగర్ వణ్ కొట్టవన్ కుడి, పాశిపురం, తిరుక్కళర్ మొదలైన ఊర్లు ఈ పులంగరంబై నాడులో కలిసి ఉన్నాయి.

**6.చోళపెరుమాన్ అడికళ్ :** మొదటి పరాంతక చోళుడు.

**7**. ఒప్పించి రాసి ఇచ్చినది

**8**. ప్రతి సంవత్సరం

**9**. **బంగారు కాసు :** దీనికి 'శ్రీలంక కాసు' అనే పేరు కూడా ఉన్నది.

**10**. వడ్డీ

**11**. ఒక లంక కాసు = 7 1/2 భాగాలు తరువాత వచ్చిన శాసనాలలో 12 భాగాలు ఉన్నాయి అని చెప్పబడింది.

**12.** తలారికి చెల్లించే పన్ను An ancient rate paid towards the cost of watch and ward (Tamil Lexicon)

13. ఇది గజపర్వత నరసింగ పెరుమాళ్ అడిగల్‌కి సొంతమైన కొలను. నరసింగ పెరుమాళ్ అడిగళ్ (దేవాలయం) నరసింగ మంగల సభ్యులకు ప్రతి సంవత్సరం 12 శ్రీలంక కాసులను పన్నుగా చెల్లించాలి. అందుకోసం గ్రామ అధికారి మరుదూర్ ఉడైయన్ అరుళ్‌నిధి కలియన్ తాను ఆ పన్ను కడతానని ఒప్పుకొని దేవాలయానికి సొంతమైన కొలనును తన సొంతంగా చేసుకున్నాడు. తరువాత కొలనుకు తన పేరును కూడా కలిపి కలియన్ ఏరి (కలియనేటి).

**14**. వచ్చిన రాబడి. **15.** 5 శేర్లు కలిగిన ఒక పెద్దశేరు (తవ్వ) (చక్కతో తయారు చేయపడింది). **16.** మొదటిస్థానంలో **17.** పది లేదా ఎనిమిది సార్లు దంచిన దంపుడు బియ్యం **18.** ఒక శేరు **19.** వక్క **20.** తమలపాకు **21.** తాళం – ఇవి పాత్ర వగైయారాలు **22.** వస్త్రం **23.** పెట్టు అను చెప్పడానికి వాడిన పదం **24.** ఇలాగ **25.** సంవత్సరం **26.** కర్కాటక మాసం – ఆషాఢ మాసం – ఆడి మాసం **27.** ఆశ్లేషనక్షత్రం **28.** దేవాలయ కార్యం **29.** విఘ్నం లేకుండా **30.** చంద్రుడు, సూర్యుడు ఉన్నంత కాలం వరకు **31.** ఇందులో మార్పువస్తే **32.** ప్రతిరోజు **33.** అప్పుడు పాలించే రాజులకు **34.** ఈ ధర్మం "ధర్మం" అనే పదం శాసనంలో దమ్మం అనే పదంగా మారింది.

## ముగింపు

1. ఈ శాసనం దక్షిణభారతీయ శాసనాలు వాల్యూమ్ 3, విభాగం 3లో సంఖ్య 106లో ఉన్నది.

2. ఈ శాసన కాలం క్రీ.శ 940 జూలై 19న వేయించడమైనది. అంటే మొదటి పరాంతకచోళుడు సింహాసనం ఎక్కిన కాలం క్రీ.శ 907. ఆయన పరిపాలన కాలంలోని 33వ సంవత్సరంలో ఇది వేయించడమైనది కాబట్టి, (క్రీ.శ 907+33=940) ఇంచుమించు క్రీశ 940 ప్రాంతంలో ఈ శాసనం వేయించడమైనదని స్వామి కణ్ణుపళ్ళై నిర్ణయించారు.

3. ఇతడు తన తండ్రికి తరువాత చోళదేశాన్ని 48 సంవత్సరాలు పాలించాడు.




4. నరసింగ పెరుమాళ్ దేవాలయం ఆ ఊరి సభకు 18 శ్రీలంక కాసులకు పన్నుగా చెల్లించాలి.

5. నరసింగ మంగలం గ్రామ సభ్యులు 15 శ్రీలంక కాసులను ముందుగానే భద్రపరచి వాటిని వడ్డీకి ఇచ్చి, వచ్చిన ఆదాయాన్ని దేవాలయ భూములు పన్నుగా కట్టారని తెలుస్తొన్నది. 15 శ్రీలంక కాసులకు వచ్చే వడ్డీ సంవత్సరానికి 6 కాసులు అవుతాయి. ఈ కాసులు పోను మిగిలిన 12 కాసులను తాను స్వయంగా చెల్లిస్తాను అని 'మరుదూర్ ఉడైయాన్ అరుణిధి కలియన్' మాట ఇచ్చాడు. పైగా దేవాలయానికి చెందిన కొలనును తాను సొంతం చేసుకున్నాడు. తన దగ్గర ఉన్న డబ్బుతో రెండు వేలి (13 ఎకరాలు) భూమిని కొన్నాడు. కొలనును తవ్వి నీటిని సేకరించి తద్వారా ఆ భూమిని పండించాడు. వచ్చిన ఆదాయంలో 120 మూటల వరిని స్వామికి, 3 పూటల నైవేద్యం కోసం విరాళంగా ఇచ్చాడు. మరొక 120 మూటల వరిని 5 మంది వేద బ్రాహ్మణులకు భోజనం సౌకర్యం కోసం వారికి సేవ చేసిన వంట మనిషికి రోజుకు 5 శేర్లు వరిని 6 నెలలకు ఒకసారి ఒక జత బట్టలకు ఖర్చు చేయమని చెప్పాడు.

6. దేవాలయానికి సొంతమైన భూములైనప్పటికీ వాటికి కూడా పన్ను విధించడమన్నది ఆ కాల సాంప్రదాయం. పన్ను చెల్లించడం కోసం దేవాలయానికి సొంతమైన ఏదైన ఒక వస్తువును లేదా భూమిని ఇతరులకి ఇచ్చి వాటిద్వారా డబ్బు స్వీకరించి, పన్ను కట్టడన్నమన్నది జరిగింది.

7. 'శ్రీలంక కాసు' అనే ఒక కొత్త పద ప్రయోగం ఈ శాసనంలో కనిపిస్తుంది. దీనికి వ్యాఖ్యానం రాసిన వాళ్ళు 'బంగారు కాసు' అని అర్థం చెప్పారు.

# మూసీ పదవినోదం - 25

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 శు | | 3 శు | | X | 10 తే | | 13 ము |
| 2 | గ | | ర | 8 | ట | X | |
| 4 భా | | X | 7 | ర | | నె | |
| 5 | ము | 6 | X | 11 చు | | కు | X |
| క | X | 9 | 16 క్లా | | కు | | 15 ను |
| X | 12 కా | | మ్మ | X | 14 | క | |
| 17 నా | | క | X | 19 | కు | X | |
| 18 నా | | X | 20 ఆ | | X | 21 తో | |

**ఆధారాలు (అడ్డం)**

1. కొత్త సంవత్సరంలో శుభాలు కోరుకుంటూ చంద్రుడిని ఇలా స్మరిద్దాం (4)
2. ప్రమాణం, వాగ్దానం మొద. నిలబెట్టుకొనకపోవటం (6)
4. హిందీ భాషని ఇలా కూడా అనవచ్చు. కాకపోతే దీర్ఘం పోయింది (2)
5. ఊక, పొట్టు (3)
7. చాలా తియ్యటి తేనెలు (5)
9. నా కొరకు నువ్వు కాదు. వ్యతిరేకం (6)
10. త్యాగ పదాన్ని వైకృతంలో చెబితే ఇలా ఉంటుంది (3)
11. వేగము (3)
12. అలాగే కానీ (3)
14. కుటుంబీకులమధ్య చెడిన సామరస్యాన్ని సూచించే ధ్వనికి సంబంధించిన పదంలో చివరి అక్షరం పెదిరిపోయి పారిపోయింది (3)
17. మంచిని, తగాదాను రెండింటిని తెస్తుంది (3)
18. ఓడ (2)
19. ఈ పదానికి కత్తి అని అర్థం అయినప్పటికి అందంగా ఉన్న వారిని ఈ పదంలా ఉన్నారని లోకంలో చెబుతుంటారు (2)
20. ఆజ్ఞ మాత్రమే క్రీస్తుశక సూచన కూడా (2)
21. అనంతపురం, నెల్లూరు ప్రాంతములలో స్నానమునకు నీళ్ల సిద్ధము చేయి అని అర్థం కాగా తెలంగాణా ప్రాంతంలో ఒట్టు అని ఈ పదానికి అర్థం

**ఆధారాలు (నిలువు)**

1. శుభాలను ఇచ్చే రావిచెట్టుకి ఇంకొక పేరు (5)
3. చినిగిపోయిన వస్త్రము (4)
6. కంటిగుడ్డు, చిటికెన వ్రేలు – ఈ రెండింటికి ఈ పదమే (4)
7. ఇంటి వెనక చోటు తిరగబడింది (3)
8. మండడంలో ధ్వని (4)
10. ప్రసన్నమయిన శృంగారపు కులుకు (7)
12. నీళ్లు పారుటకు తవ్విన మార్గము. తెలంగాణా రచయితలలో ఒక ప్రముఖుని ఇంటిపేరు (3)
13. స్నానములు (2)
15. మెలిపెట్టటమే కాదు, పెల్లగించటం (4)
16. అల్లం మొదలగువాటి ముక్కను తెలంగాణా మాండలిక భాషలో ఇలా అంటారు (2)
17. అనేక విధాలు (2)
19. స్త్రీ (2)

**(సమాధానాలు ఈ సంచికలోనే మరో పేజీలో....)**

నిర్వహణ

**డా. తాడేపల్లి పతంజలి**

ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సదాశివపేట.

ఫోన్ : 98666 91587

## సత్సంగం

### సాక్షాత్కారం



మంట నుంచి నిప్పుకణం లేచినట్లు ఆత్మనుండి అహంకారం లేస్తుంది. లేవగానే దేనితోనో తాదాత్మ్యం చెందుతుంది. అజ్ఞానిలో అట్లా దేనితోనైనా ఐక్యత చెందకుండా అది మనలేదు. ఈ ఐక్యతే అజ్ఞానం. దానిని నాశనం చేయటమే మన లక్ష్యం. అట్లా దేనితోనైనా ఐక్యత చెందే దాని ప్రవృత్తిని నాశనం చేస్తే, అది శుద్ధంగా ఉండడమే కాక, తన మూలంలో నిమగ్నమయి పోతుంది కూడా.

శరీరంతో తప్పుగా ఐక్యతని చెందటాన్ని దేహాత్మబుద్ధి అంటారు. ('నేను దేహాన్ని' అనే భావం). ఇది పోతేనే గాని సత్ఫలితాలు రావు. ఎప్పుడూ రెండు ఆలోచనలకి నడుమ గల వ్యవధిలో "నేను" అనేది శుద్ధ రూపంలో అనుభవ సిద్ధమవుతుంది. గొంగళిపురుగు ఒక దాని పట్టు విడవాలంటే, రెండోది దొరకాలి. అహంకారం కూడా అంతే. ఏ ఇతర వస్తువులూ, ఆలోచనలూ దాని పట్టుకి చిక్కినప్పుడే దాని స్వరూపం తెలుస్తుంది.

ఏ రూపమూ లేని అహంకారమనే ఈ భూతం ఏదో ఒక రూపాన్ని పట్టుకుంటుంది. అలాగే ఒకదానిని విడిచి మరొకదానిని పట్టుకుంటుంది. విడవకుండా అట్లాగే ఉంటుంది. పెద్దవుతూంటుంది. తీరా దానిని చేజిక్కించుకోబోతే, అది పారిపోతుంది.

# ఒక తురక సర్దార్ విశిష్ట శాసనం

**డా. సంగనభట్ల నరసయ్య** విశ్రాంత ప్రాచార్యులు, ఫోన్ : 9440073124

శాసనాలు మనకు భారతదేశంలో క్రీ.పూ. 3వ శతాబ్ది నుండి ప్రారంభం ఐనాయి. భారతదేశాన తొలి శాసనాలు వేయించిన అశోకుడే మొదటివాడు. బ్రాహ్మీ లిపిలో బౌద్ధ ధర్మాన్ని రాయించడం చేత ఈ శాసనాలు ధర్మ శాసనాలనవచ్చు. తరువాతి కాలంలో వచ్చిన శాసనాల్లో జైన, బౌద్ధ ధర్మ శాసనాలు ఉన్నాయి. వీటితోబాటు హిందూ ధర్మానికి సంబంధించిన శాసనాలు మిగతా ధర్మాల కంటే అత్యధికంగా ఉన్నాయి. దానబుద్ధి గల రాజులు, బ్రాహ్మణులకిచ్చిన దానాలు, దేవాలయాలకిచ్చిన దానాలు, సూర్య చంద్ర గ్రహణాలు, ఉత్తరాయణ పుణ్యకాలాల్లో తల్లిదండ్రుల స్మరణంలో ఇచ్చిన దానాల శాసనాలు కోకొల్లలు.

భారతదేశంలోకి తరువాతి కాలంలో వచ్చిన తొలి ధర్మం ఇస్లాం. వీరు పరదేశీయులై భారతదేశాన్ని కొల్లగొట్టడానికి వచ్చినవారు. తమ స్వస్థానాలలో చిరునామా లేని చిన్న సామంతులు మాత్రం ఇక్కడకు వచ్చి భారతదేశంలో స్థిరపడి ఇస్లాంను ఆచరిస్తూ వ్యాప్తి చేస్తూ ఏలికలైనా స్థానికతకు భిన్నంగానే ఉండిపొయ్యారు. టర్కీ దేశీయులైన వీరిని తురకలని స్థానికులు సంబోధించగా, వీరు మాత్రం రాజులైనా, వారి మతానికి భిన్నంగా తటాక, దేవాలయాది నిర్మాణాలు, చేసిన దానాలు మనకు శాసన రూపంలో లభించవు. ఆలయ నిర్మాణాలు (మసీదులు) ఎక్కువగా హిందువుల ఆలయాలే మార్చబడ్డాయి. స్వతంత్ర నిర్మాణాల సంఖ్య తక్కువే.

తెలుగు నేలపై నిర్మాణాల సంబంధంగా ఇలాంటి శాసనాలే తక్కువ కాగా, తెలంగాణలో మాత్రం ఒక అరుదైన శాసనం నా దృష్టికి వచ్చింది. తెలంగాణ చరిత్ర నిర్మాణంలో భాగంగా పరిశీలిస్తున్నప్పుడు ఇది జరిగింది. ఆ శాసన వివరాలు ఇస్తున్నాను.

ఘనపూర్‌లో ఒక దేవాలయం పాడు చేసినపుడు శిథిలమైన మంటపంలోని ఒక స్థంభాన్ని తీసికొని దానిమీద చెక్కించిన దీ శాసనం. ఐతే ఈ శాసనం ఒక బావి నిర్మాణానికి సంబంధించినది.

సప్త సంతానాల్లో జలవనరుల సంరక్షణం ఒకటి. అది చెరువుల నిర్మాణం రూపంలో ఉంది. కాకతీయుల కాలంలో చెరువుల నిర్మాణం, శాసనాలు వేయడం మనం చేస్తున్నాం. ఈ ధర్మకార్యానికి ఆద్యులు కాకతీయులు కాదు. వీరికి ముందే పశ్చిమ చాళుక్యుల కాలంలో చెరువులు, సాగర, సముద్రాల పేరిట నిర్మాణం ఐనాయి. అయితే కాకతీయులు సామంతులుగా పశ్చిమ (కళ్యాణీ) చాళుక్యుల నుండి ఈ ధర్మకార్యం స్వీకరించి, తెలంగాణలో దీన్ని చాలా విస్తృతపరిచారు. వీరి తరువాత తెలంగాణ నేలిన చిన్న రాజ్యాలలో ఇది ఇలాగే నడిచింది. దేవరకొండ నేలిన మాధవరాయని భార్య ఒక పెద్ద చెరువు



తవ్వించి శాసనం వేయించింది కదా! తరువాత ఏలిన తురకలు ఇలాంటి పనులు చేయించలేదు. విచిత్రంగా ప్రస్తుతాంశం ఐన శాసనంలో బావిని ఒక తురక సర్దార్ నిర్మించి శాసనం వేయించాడు.

శాసనకర్త పేరులో 'అలీ' అని మాత్రం దొరుకుతున్నది. మిగతాభాగం శిథిలం. బావి తవ్వించిన ఈ అలీ ఒక సైన్యాధిపతి 'మలక'గా పేర్కొనబడ్డాడు. ఈతని తండ్రి పేరు 'యార్ అలీ'. ఎందుకు తవ్వించాడంటే తమ పుత్ర పౌత్రాదులకు సుకృతం రావాలని ఉంది. ఈ శాసనం తొలత సంస్కృతంతో ప్రారంభం అవుతుంది. "శ్రీ శుభమస్తు"తో మొదలైంది. సూర్య చంద్రాదులున్నంత వరకు రామరాజ్యం ఉంటుదన్న రామాయణ కథా శ్లోకంతో ఈ శాసనం ప్రారంభమైంది.

శ.సం. 1451, ఖర నామ సం॥ ఫాల్గుణ బహుళ విదియ, గురువారం నాడు బావి త్రవ్వించినట్లు పేర్కొనబడింది. క్రీ.శ. 1532, ఫిబ్రవరి 22కి సరిపోయే ఇది శా.శ. 1453 కావాలి. ఈ శాసన పద్ధతి, రామాయణ శ్లోకం, శక సం. వివరణ, ఆఖరున రాసిన 'మంగళ మహాశ్రీ వాక్యం' ఈ సైన్యాధిపతి (అలీ)ని హిందూమతం పట్ల విశ్వాసం ఉన్నవాడుగా గానీ, అతనికీ దానబుద్ధిని సూచించిన అమాత్యుణ్ణి హిందుగా గానీ భావించడంలో తప్పులేదు. లేదా

హిందువై, తన శౌర్యం చేత తురక రాజుల సర్దారుగా, మతం మార్చుకున్నవానిగా భావించినా తప్పు లేదు. ఆనాడివి మామూలే. ఓరుగల్లు నేలిన షితాబ్‌ఖాన్ అలాంటివాడే. ఈ బావిని తవ్వించిన ".... అలీ" ఒక సుల్తాన్‌గా భావించవచ్చు. శాసనంలో 'సులతాన్'గా (ఒక్క అక్షరం లోపించింది) పేర్కొబడ్డాడు.

ఈ శాసనంలో 'తురకలు', 'హిందువుల'ని రెండు పదాలు పేర్కొబడటం మరో విశేషం. ఉభయులూ ఈ బావినీళ్లు వాడుకో వచ్చని, ఎవరిని ఎవరు నిషేధించరాదని శాసనంలో ఉంది. మరో విశేషం ఏమంటే ఎవరూ నీటిని వాడకుండా అడ్డుకొన్నా గోవును చంపినంత పాపమని పేర్కొనడం మరో విశేషం. ఈ సూత్రం ఇద్దరికి (రెండు మతాలకు) వర్తిస్తుంది. ఇది సర్వంమయిన వారున్ను చాందకుండాను మానిపిరా గోబ్రానికి జంప్పిన దోషానం బోయినవారు అని శాపం ఉంది. దీని అర్థం సర్వమయినవారున్ను = అన్నిమతాల వారికి, చాందకుండాను = చెందకుండాను, మానిపిరా = అడ్డుకున్నారా?, గో బ్రానికి = గోవు ప్రానానికి, జంప్పిన దోషాన = చంపద దోసానికి అని తురకలకు, హిందువులకు పాపభయాన్ని చెప్పడం ఈ శాసనంలో విశేషం. గోప్రాణి హితాన్ని అటు తురకలకు కూడా పెట్టి నాటి సమాజంలో ఒక రివాజును తెల్పినట్లయింది. ఇది ఈనాడు మనం అందరం ఆలోచించాలి. ఒక ధర్మంవారు పూజిస్తారని, ఒక ధర్మంవారు చంపి తింటారని భావన కాకుండా, అందరూ నాడు గోవధను వ్యతిరేకించిన వారే అనుకోవాలి. లేకుంటే ఈ ఒట్టు ఉండదు.

'తురకలు' 'హిందువులు' అనే పదాలు వాడిన ఈ శాసనంలో 'అలీ' బావిని తవ్వించి, శాసనం వేయించాడు. కనుక దీన్ని వివేషంగా 'తురక శాసనం' అన్నాను. లేదా ఘనపూర్ అలీ శాసనం అని ఐనా పేర్కొవచ్చు. ఈ వాసనం వేయించింది తురకే ఐనా, శాసన ప్రారంభంలో రామునిపై శ్లోకం ఉండడం మరో విశేషం.

ప్రజల కోసం ఓ సత్కార్యం, ఓ దానం, తన సంతానానికి సుకృతం కొరకు ఓ తురక సర్దార్ (మలక) వేయించడం రామాయణ శ్లోకం రాయడం, అందరూ వాడుకోవాలని ఉదాత్తంగా కోరుకోవడం, ఎవరైనా అడ్డుకుంటే 'గోవధ పాపం' ... ఇలా శాసనం నిండా విశేషాలే. ఇది నేటికి 485 సంవత్సరాల క్రితం శాసనం. దీని ప్రకారం ఈ తురక సర్దార్ తొలి కుతుబ్‌షాహీల సామంతుడో, బహ్మనీల సామంతుడో అయ్యుండాలి. ఆనాడు మత సహనం ఉండేది. కుతుబ్‌షాహీల తరువాత ఈ సామరస్యం పలచబడింది.

---

## సాధన పంచకమ్

**వేదో నిత్య మధీయతాం తదుదితం కర్మ స్వనుష్ఠీయతాం**
**తేనే శస్య విధీయతా మపచితిః కామ్యే మతిస్త్యజ్యతామ్**
**పాపౌఘః పరిధూయతాం భవసుఖే దోషోఽను సంధీయతాం**
**ఆత్మేచ్ఛా వ్యవసీయతాం నిజగృహాత్తూర్ణం వినిర్గమ్యతామ్**

**2. తదుదితం కర్మ స్వనుష్ఠీయతామ్ -**

వేదముల ద్వారా ప్రతిపాదింపబడిన కర్మలను చక్కగా ఆచరింపవలెను. అందులో కూడదని నిషేధింపబడిన కర్మలను విడిచిపెట్టవలెను.

**"తస్మాత్ శాస్త్రం ప్రమాణం తే కార్యాకార్య వ్యవస్థితౌ"** కార్యాకార్యాలను శాస్త్రము నిర్ణయించి నిర్దేశిస్తుంది. చేయవలసిన కార్యాలను, చేయకూడని కార్యాలను గురించి శాస్త్రం సుస్పష్టమైన అవగాహనను కలిగిస్తుంది. ఇందుకు శాస్త్రమే ప్రమాణమైనదని మనందరి కొరకు గీత ద్వారా భగవానుడు ఉపదేశించియున్నాడు.

నిప్పును ముట్టుకుంటే కాలుతుంది. కాలుట నిప్పు యొక్క ధర్మం. పామును పట్టుకొంటే కాటు వేస్తుంది. కాటు వేయడం పాము యొక్క ధర్మం. ఈ విధంగా లభించే ప్రతి ఫలితానికి వెనుక దాని ధర్మం ఉంటుంది. కనుక ధర్మాన్ని విస్మరిస్తే మనిషి మనుగడ దెబ్బతింటుంది. కావున ఇష్టాయిష్టాలను ప్రక్కన పెట్టేసి ధర్మాధర్మాలను మదిలో పదిలపరచుకొని జాగ్రత్తగా మనుగడను కొనసాగించాలి. ధర్మంగా జీవించలేకపోతే సత్ఫలితాలు రాకపోవచ్చును కాని, అధర్మంగా జీవిస్తే మాత్రం దుష్ఫలితాలు తప్పకుండా వచ్చి పడతాయి అని మరువవద్దు సుమా!

కర్తవ్యమేవ కర్తవ్యం ప్రాణైః కంఠగతైరపి
అకర్తవ్యం న కర్తవ్యం ప్రాణైః కంఠగతైరపి

ప్రాణాలు గొంతును వీడిపోతున్నా సరే చేయవలసిన కర్తవ్యమును చేసి తీరాలి. అట్లే ప్రాణాలు తనువును వదిలి పోయినా సరే చేయకూడని కర్తవ్యమును చేయకూడదు గాక, చేయకూడదు.

కావున ఏది చేయాలి? ఏది చేయకూడదు? అనే విషయంలో శాస్త్రమే మనకు ప్రమాణం. ఇది తెలిసికొని కర్మలను ఆచరించాలి. అందుకే శాస్త్రోపదిష్టమైన కర్మాచరణమును కలిగి యుండుమని, తద్వారా మేలు కలుగుతుందని సాధనపంచకం లోని రెండవమాట ఉపదేశిస్తుంది.

# ఆచార్య పేటశ్రీ రచనలు – ఇతివృత్త పరిశీలన

**డా. కుమ్మెత లక్ష్మీనారాయణరెడ్డి,** తెలుగుశాఖ, విక్రమసింహపురి విశ్వవిద్యాలయం, ఫోన్ : 9959710078



ప్రముఖ జానపద పరిశోధకులు, కథారచయిత శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ తెలుగు ఆచార్యులు, ఆచార్య పేట శ్రీనివాసులురెడ్డి గారు సాహిత్య, పరిశోధనారంగంలో విశేషకృషి చేశారు. వీరు థాయ్‌లాండ్, చైనా, శ్రీలంక, ఆస్ట్రేలియా, భూటాన్ దేశాల ఆహ్వానం మేరకు అంతర్జాతీయ సదస్సులకు వెళ్ళి అక్కడ భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలకు సంబంధించిన అంశాలపై ప్రసంగించారు. ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు 127 కథలను, 227 పరిశోధనాత్మక వ్యాసాలను వివిధ దిన, వార పత్రికల్లో ప్రచురించారు. 200 వరకు ముఖచిత్రాలను డిజైన్ చేశారు. 15 రేడియో ప్రసంగాలతో పాటు అనేక టీ.వి.చర్చల్లో పాల్గొన్నారు. అలాగే 10 జాతీయ సదస్సులను, 1 అంతర్జాతీయసదస్సును, 1 వర్క్‌షాపును నిర్వహించడంతో పాటు 112 జాతీయ సదస్సుల్లోను, 17 అంతర్జాతీయ సదస్సుల్లోను పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఆచార్యపేట శ్రీనివాసులు రెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ **తెలుగు అకాడమి** ప్రథమసంచాలకులుగా పదవిని నిర్వర్తించారు.

ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు ఇప్పటికి 25 గ్రంథాలను వెలువరించారు. అవి జానపద శృంగార గేయాలు (1989), జానపద గేయాల్లో శ్రీ వేంకటేశ్వరుడు (1991), చిత్తూరు జిల్లా కోలాటం పాటలు (1991), చిత్తూరు జిల్లా పల్లెపదాలు (1992), తిరుపతి గంగ జాతర (1995), తిరుమలతిరుపతి గ్రామదేవతలు (2000), బూతు ఆచారాలు (2000), కొండకతలు (2003), రాయలసీమ జానపద కళలు (2003), వ్యాసతోరణం (2004), "GANGAMMA JATARA (2007)", తిరువీధులు (2009), అంతా జానపదం (2012), చిత్తూరుజిల్లా జానపద విజ్ఞానం (2012), తిరుపతి పెద్దాయన యం. బలమరామిరెడ్డి (2015), తెలుగు ఐతిహ్యాలు (2015), వెన్నెల (2016), సాహితీనందనం (2017), జానపద గేయాల్లో శ్రీకృష్ణుడు (2019), గొబ్బి పాటలు (2019) తిరుపతికథలు (2019), తిరుమల కథలు (2109), తిరుపతి తిరుమల కథలు (2019), జానపద విజ్ఞానం – భావితరాలకు ప్రయోజనం (2020) అలాగే 19 "పేటశ్రీ కథలు" (ప్రచురణలో ఉంది) కథా సంపుటిగా వెలువరిస్తున్నారు.

ఆచార్య పేట శ్రీనివాసులురెడ్డి గారి రచనలను పరిశోధనా గ్రంథములు, గేయ సంకలనాలు, కథాసంపుటులు, వ్యాస సంపుటులు, సంపాదక సంకలనాలు, జీవిత చరిత్ర అనే ఆరు రకాలుగా విభజించవచ్చు.

**1.0. పరిశోధనా గ్రంథాలు :** ఈ విభాగంలో 'చిత్తూరుజిల్లా జానపద విజ్ఞానం', 'జానపద గేయాల్లో శ్రీవేంకటేశ్వరుడు', 'జానపద శృంగార గేయాలు', 'తిరుమల తిరుపతి గ్రామ దేవతలు', 'తిరుపతి గంగజాతర', 'GANGAMMA JATARA', 'బూతు ఆచారాలు', 'తిరువీధులు', 'తెలుగు ఐతిహ్యాలు', 'కొండకతలు' అనే గ్రంథాలున్నాయి.

**1.1. చిత్తూరు జిల్లా జానపద విజ్ఞానం :** నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తెలుగు అకాడమి ప్రచురించిన లఘుగ్రంథం 'చిత్తూరు జిల్లా జానపద విజ్ఞానం'. ఈ గ్రంథాన్ని ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు రచించారు. ఈ గ్రంథంలో చిత్తూరు జిల్లా జానపద సాహిత్యం, చిత్తూరు జిల్లా సాంఘిక జానపద ఆచారాలు, చిత్తూరు జిల్లా జానపదుల వస్తు సంస్కృతి, చిత్తూరు జిల్లా జానపదకళలు, చిత్తూరు జిల్లా జానపదుల భాష వంటి అంశాల ప్రస్తావన ఉంది.

చిత్తూరు జిల్లా జానపద విజ్ఞానంలో తమిళ, కన్నడ విజ్ఞానాంశాలు ప్రతిఫలిస్తాయి. చిత్తూరు జిల్లా జానపద సాహిత్యంలో జానపద గేయాలు, కథాగేయాలతోపాటు గద్యకథనాలు, సామెతలు, పొడుపు కథలున్నాయి. అలాగే చిత్తూరు జిల్లా సాంఘిక జానపద ఆచారాలలో పుట్టుక నుండి చనిపోయేవరకు జానపదుల నమ్మకాలు – మూఢ విశ్వాసాలు, పండుగలు, జాతరలు, ఉత్సవాలు, వంటివి ఎన్నో చోటు చేసుకున్నాయి. అలాగే చిత్తూరు జిల్లా జానపదుల వస్తు సంస్కృతిలో వ్యవసాయోపకరణాలు, గృహోపకరణాలు, జానపదుల దుస్తులు, వేషం, ఆభరణాలు, గృహ నిర్మాణం, ఆహారపానీయాలు, తినుబండారాలు మొదలైనవి చోటుచేసుకున్నాయి. అలాగే చిత్తూరు జిల్లా జానపదకళలలో సంగీత, నృత్య, రూపక ప్రధానమైన కళలతోపాటు హస్తకళలు కూడా చోటుచేసుకున్నాయి. అలాగే చిత్తూరు జిల్లా జానపదుల భాష అనే అంశంలో ధ్వనిమార్పులు, మాండలికాలు, తిట్లు, ఒట్లు, శాపనార్థాలు, ప్రమాణాలు, దీవెనలు వంటి అంశాలు చోటుచేసుకున్నాయి. ఇలా ఆచార్య

పేట శ్రీనివాసులు రెడ్డి గారు జానపద విజ్ఞానాంశాల్ని ఈ గ్రంథంలో విపులంగా వివరించారు.

**1.2. జానపదగేయాల్లో శ్రీ వేంకటేశ్వరుడు :** ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు 'జానపద గేయాల్లో శ్రీవేంకటేశ్వరుడు' అనే గ్రంథంలో మానవుడు - భక్తి, జానపదగేయాల్లో దైవప్రస్తావన, జానపద గేయాల్లో శ్రీవేంకటేశ్వరుడు, జానపదగేయాల్లో శ్రీ వేంకటేశ్వరుని పెళ్ళి-శృంగారం అనే అంశాలు ప్రధానంగా ఈ గ్రంథంలో చోటు చేసుకున్నాయి. ఈ గ్రంథానికి ఆధారం చిత్తూరు జిల్లాలో లభించే జానపద గేయాలే. అంటే మూల సామగ్రి చిత్తూరు జిల్లాలో తప్ప మిగతా చోట్ల లభించదు. ఈ గ్రంథంలో శ్రీ వేంకటేశ్వరుడు శిష్టకావ్యాల్లో కంటే భిన్నంగా కనపడతాడు. వేంకటేశ్వరుని తల్లి పేరూరమ్మ తండ్రి శేషాచలం. వారికి ఏడుగురు కుమారులు. పెద ఓబులన్న, చిన ఓబులన్న, మద్దిలేటన్న, పెంచల నరసింహుడు, కదిరినరసింహుడు, గోవిందరాజు అందరికంటే కడుగొట్టువాడు వేంకటేశ్వరుడు. ఇలా చుట్టు ప్రక్కల క్షేత్రాల దైవాలు శ్రీవేంకటేశ్వరునికి అన్నదమ్ములయ్యారు. తిరుపతికి దగ్గరలో పేరూరు ఉంది. ఆ గ్రామ దేవతల పేరు పేరూరమ్మ. ఇలా పురాణాలకు భిన్నంగా జానపద సాహిత్యంలో జానపదులు శ్రీవేంకటేశ్వరుని వర్ణించారు. శిష్ట సాహిత్యంలో స్వామితల్లి, అన్నదమ్ముల ప్రస్తావన లేదు.

జానపదులు వెంకన్నకు ఏడుమందితో పెండ్లిచేశారు. వారు అలివేలుమంగ, అలిసెమ్మ, తులసెమ్మ, ఆదిలచ్చుమ్మ, కొరవాగొల్లది, అడవిచెంచీత, బీబీనాంచారి, వీళ్ళలో మంగమ్మ, బీబీనాంచారి పెళ్ళిని జానపదులు వర్ణించారు. ఇలా ఈ గ్రంథంలో జానపదుల గేయాల్లో అద్భుతకల్పనలు చోటుచేసుకున్నాయి.

**1.3. జానపద శృంగార గేయాలు :** ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డిగారు చిత్తూరుజిల్లాలో పర్యటించి సేకరించిన గేయాల్లో శృంగార గేయాలపై పరిశోధన చేసి "జానపదశృంగార గేయాలు" అనే పరిశోధనాత్మక గ్రంథాన్ని రచించారు. ఈ పరిశోధనా గ్రంథంలో ఏడు ప్రకరణాలున్నాయి. మొదటి ప్రకరణంలో చిత్తూరు జిల్లా నైసర్గిక స్వరూపం, జనాభ, భాషలు, కుల మతాలు వంటి అంశాలతో పాటు జానపదుల ఆహారపు అలవాట్లు, వస్త్రధారణ, అలంకరణలు, నివాసం, పనిబాటలు, ప్రయాణాలు, విరామ సమయాలు - వినోదాలు, పండుగలు -ఉత్సవాలు, తిరునాళ్ళు - జాతరలు, సంతలు, కష్ట నష్టాలు, కట్టుబాట్లు వంటి అంశాలున్నాయి. అలాగే రెండవ ప్రకటనంలో మానవజీవితంలో శృంగారం అనే అంశాలతోపాటు ప్రాచీన ఆధునిక సాహిత్యంలో చోటుచేసుకున్న శృంగారాన్ని వివరించడమైంది. అలాగే మూడవ ప్రకరణంలో చిత్తూరు జిల్లా జానపద శృంగారగేయాలు వర్గీకరణ ఉంది. నాలుగో ప్రకరణంలో చిత్తూరు జిల్లా జానపద శృంగార గేయాల్లో వైవిధ్యం అనే అంశంలో సూచ్య శృంగారం, వాచ్య శృంగారం, బూతు శృంగారం అనే అంశాల వివరణ ఉంది. ఐదవ ప్రకరణంలో చిత్తూరు జిల్లా శృంగార గేయాల్లో సాంఘిక సాంస్కృతిక అంశాలు ఉన్నాయి. ఆరవ ప్రకరణంలో జానపద శృంగారగేయాల్లో భాషావిశేషాలు, ఛందోవిశేషాలు, అలంకారాలు ఉన్నాయి. ఏడవ ప్రకరణంలో జానపద శృంగార గేయాల్లో ప్రతిబింబించే జానపదుల మనస్తత్వ విశ్లేషణ ఉంది. ఇలా ఈ గ్రంథంలో జానపదుల తాత్త్విక, లౌకిక శృంగార జీవన విధానం వివరించబడింది.

**1.4. తిరుమల తిరుపతి గ్రామ దేవతలు :** ప్రతి గ్రామంలో శిష్ట దేవతలతో పాటు గ్రామదేవతలు కూడా వెలసి ఉంటారు. శిష్ట దేవతలకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తే గ్రామ దేవతలకు జాతరలు నిర్వహిస్తూ ఉంటారు. చిత్తూరు జిల్లా తిరుమల తిరుపతుల్లో కూడా శ్రీ వేంకటేశ్వర స్వామితో పాటు అనేకమంది స్త్రీ మూర్తులు గ్రామ దేవతలుగా వెలసి ఉన్నారు. ఈ గ్రామదేవతలందరి చరిత్రను రాసి "తిరుమల తిరుపతి గ్రామ దేవతలు" అను పేరుతో ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు ఈ గ్రంథాన్ని వెలువరించారు. ముందుగా తిరుమల తిరుపతి గ్రామదేవతలు అనే శీర్షికలో తిరుమలలో వెలసిన అక్కగార్లు, పాచికాలువ గంగమ్మ, హెచ్.టి.గంగమ్మ, బాటగంగమ్మ, గిరిజనకాలనీగంగమ్మ, బాలగంగమ్మ మొదలగు గ్రామదేవతలకు సంబంధించిన ఆరాధనాపద్ధతులు, జాతరవిశేషాలు, స్థానిక చరిత్రలను వివరించారు. తరువాత తిరుపతిలో వెలసిన తాళ్లపాక గంగమ్మ, తాతయ్యగుంట గంగమ్మ, వేషాలమ్మ, అంకాలమ్మ, నేరేళ్ళమ్మ, మాతమ్మ, కరకమాని గంగమ్మ, దొనకొండ గంగమ్మ, నడివీధి గంగమ్మ, ముత్యాలమ్మ, మారెమ్మ, పెరెంటాలమ్మ, కాళెమ్మ, అలమేలుమంగ మొదలగు గ్రామదేవతలకు సంబంధించిన విషయాలు, ఆరాధనా పద్ధతులు, విశేషాలు వివరించారు.

**1.5. తిరుపతి గంగజాతర :** ప్రపంచ ప్రసిద్ధమైన తిరుపతి పుణ్యక్షేత్రంలో వెలసిన గంగమ్మ తల్లి జాతరను ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డిగారు 'తిరుపతి గంగజాతర' అనే పేరుతో పరిశోధనాత్మక గ్రంథాన్ని రచించారు. ఇతర జాతరల కంటే తిరుపతి గంగజాతర వైవిధ్యం గలదిగా కన్పిస్తుంది. ఈ గ్రంథంలో సంస్కృతీ సంప్రదాయాలు, నాగరికతలకు సంబంధించిన అంశాలు కన్పిస్తాయి. "తిరుపతి గంగజాతర" అనే గ్రంథంలో ఐదు అధ్యాయాలు, రెండు అనుబంధాలున్నాయి. మొదటిఅధ్యాయం గ్రామదేవతలు అనే శీర్షికలో గ్రామదేవతల ఆవిర్భావ వికాసాలు, వివిధ రకాల గ్రామదేవతల వివరాలున్నాయి. రెండవ అధ్యాయం "తిరుపతి గంగమ్మ" అనే శీర్షికలో చిత్తూరు జిల్లాలో ఉన్న గంగమ్మ ఊర్లు, పేర్లు అనే అంశాలతోపాటు తిరుపతి గంగమ్మ కథలు అనే అంశాలున్నాయి. మూడవ అధ్యాయంలో 'తిరుపతి గంగజాతర' అనే

మూసీ మాసపత్రిక సంపుటి -24 : సంచిక - 3 (17) ISSN 2457-0796 హైదరాబాద్ జనవరి : 2021

శీర్షికలో జాతర చాటింపు విధానం, తిరుపతి గంగజాతరలో ప్రదర్శించే వేషాల వివరాలున్నాయి. నాల్గవ అధ్యాయంలో తిరుపతి గంగ జాతర – ప్రజల మనస్తత్వం అనే అంశంపై వివరణ ఉంది. అలాగే ఐదవ అధ్యాయంలో చిత్తూరు జిల్లాలో ప్రముఖ గంగజాతరలు అనే శీర్షికలో ఆయా ప్రాంతాల్లో గంగజాతరలలో జరిగే సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఉన్నాయి. చివరగా అనుబంధం–1లో ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు సేకరించిన గంగమ్మకథ పాట రూపంలో ఉంది. అనుబంధం–2లో ఆచార్య పేట శ్రీనివాసులురెడ్డి గారు సేకరించిన తిరుపతి గంగజాతరలోని ఏలపాటలు చేర్చడం జరిగింది.




**1.6. GANGAMMA JATARA:-** ఆచార్య పేటశ్రీ గారు తిరుపతిగంగజాతర ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి తెలియజేయ దానికి ఇంగ్లీషులో 'GANGAMMA JATARA' అనే పరిశోధనా గ్రంథాన్ని రచించారు. ఈ గ్రంథంలో ఆరుశీర్షికలున్నాయి. 'GENESIS OF GANGAMMAAS VILLAGE DEITY ' అను శీర్షికలో గంగమ్మను గ్రామదేవతగా పేర్కొనడం వంటి అంశాలు వివరించారు. తరువాత 'GANGAMMA JATARA IN DIFFERENT PLACES' అను శీర్షికలో చిత్తూరు, కుప్పం, శ్రీకాళహస్తి, పానగల్లు, పుంగనూరు, సత్యవేడు, పేరూరు వంటి ప్రాంతాల్లో గంగజాతర జరుపుకునే విధానాన్ని వివరించారు. అలాగే 'THE STORIES ABOUT GANGAMMA' అను శీర్షికలో గంగమ్మను గురించిన చారిత్రక వాస్తవాలు, గణాంకాలు, శతాబ్దాల నుండి తిరుపతి ప్రజల ఆరాధనను స్వీకరిస్తున్న తాతయ్యగుంట (చిన) గంగమ్మ, గంగమ్మ ఆలయ ఆసక్తికర విషయాలు, తాళ్ళపాక (పెద) గంగమ్మ మరియు గంగమ్మ ఆలయవిశేషాలను వివరించారు. అలాగే 'GANGAMMA JATARA OF TIRUPATHI' అనే శీర్షికలో తిరుపతి గంగజాతర జరుపుకునే విధానం అందులోని వేషాలను వివరించారు. చివరగా 'GANGAMMA JATARA AND PSYCHOLOGY OF THE PEOPLE ON OBSER VATION OF THE GANGAMMA' అనే శీర్షికతో గంగ జాతరలో ప్రజల మనస్తత్వం పరిశీలన అనే అంశాలను వివరించారు. ఇలా ఆచార్య పేటశ్రీగారు ఇంగ్లీషులో గంగజాతర రచించి విదేశీయులకు సైతం మన సంస్కృతీ సంప్రదాయాలను ఆచార వ్యవహారాలను తెలియజేశారు.







**1.7. బూతు ఆచారాలు :** సృష్టిలో తమను పోలిన జీవుల్ని సృష్టించడానికి స్త్రీ పురుష జీవులు సాగించే పవిత్రయజ్ఞం సంభోగం. మానవ సంభోగానికి సంబంధించిన పూర్వాపరకార్యకలాపాల్ని జానపదులు 'బూతు' అని వ్యవహరిస్తారు. బూతు మాటలు, బూతు పనులు అని సర్వసాధారణ వ్యవహరిస్తూ ఉంటారు. ప్రాచీనకాలంలో సంభోగం ఒక దైవ సంబంధమైన కార్యం కాబట్టి గుడిగోపురాలపై బూతుబొమ్మల్ని చిత్రిస్తూ వచ్చారు. ఇలా పవిత్రమైన బూతు ఆచారాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి ఆచార్య పేటశ్రీ గారు 'బూతు ఆచారాలు' అను పేరుతో చిన్న పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకం రాశిలో చిన్నదైనా వాసిలో చాలా గొప్పది. ఈ పుస్తకంలో ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు విదేశాలలో, మనదేశంలో, మనరాష్ట్రంలో జరిగే బూతు ఆచారాలు, బూతు ఆచారాలకు గల కారణాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో బూతు ఆచారాలు తిరుపతి గంగజాతరలో, కోటప్పకొండ తిరునాళ్లలో, శ్రీకాకుళాంధ్ర మహావిష్ణువు తిరునాళ్ళు వంటి వేడుకల్లోను, క్రీడాభిరామం వంటి ప్రాచీన గ్రంథాల్లో చోటుచేసుకున్న విశేషాలు ఈ పుస్తకంలో వివరించారు. అలాగే మనదేశంలో బొండాస్త్రీలు, మధ్యప్రదేశ్‌లోని భిల్లులు, భిలాల్ మొదలగు గిరిజన తెగల ఉత్సవాల్లోని బూతు ఆచారాలను వివరించారు. అలాగే ఆస్ట్రేలియా, ఆసియా, ఆఫ్రికా, అమెరికా, యూరఫ్ ఖండాల్లో కొన్ని తెగల ప్రజల్లో చోటుచేసుకున్న బూతు ఆచారాలతోపాటు బూతు ఆచారాలకు గల కారణాలను ఈ పుస్తకంలో వివరించారు.







**1.8. తిరువీధులు :** తిరుపతిలో పుట్టి, పెరిగి తిరుపతిని, తిరుమల వెంకన్నను అణువణువునా ప్రేమిస్తూ తిరుపతి తిరుమల లోని అన్ని వీధుల్ని క్షుణ్ణంగా ఎరిగిన ఆచార్య పేటశ్రీగారు 'తిరువీధులు' అనే గ్రంథాన్ని రచించారు. తిరుమల, తిరుపతి పురవీధుల్ని పరిశీలిస్తే వాటిలో భౌగోళిక, నైసర్గిక పరిస్థితులు, సామాజికాంశాలు, ప్రజల మానసిక ప్రవృత్తులు, సాంఘిక, రాజకీయ చరిత్రలు, సంస్కృతి, మతం వంటి ఎన్నో అంశాలు ప్రతిబింబిస్తూ ఉన్నాయి. తిరుమల – తిరుపతికి సంబంధించిన ఈ గ్రంథానికి 'తిరువీధులు' అని ఆచార్య

పేట శ్రీనివాసులు రెడ్డి పేరు పెట్టడం జరిగింది. ఈ గ్రంథంలో తిరుమల తిరుపతి చరిత్ర అనే అంశంలో శ్రీ వేంకటేశ్వరుని సంక్షిప్త చరిత్రతోపాటు తిరుమల – తిరుపతి చరిత్ర వివరింపబడింది. 'తిరువీధులు' అనే శీర్షికలో తిరుమల ప్రారంభవీధులు, తిరుమలలో విస్తరించిన వీధులు, తిరుమలలో సంధులు, తిరుమలలో రోడ్లు, తిరుమలలో ప్రదేశాలు వాటి వివరాలు ఉన్నాయి. అలాగే తిరువీధులు అనే శీర్షికలో తిరుపతిలో ప్రారంభవీధులు, తిరుపతిలో విస్తరించిన వీధులు, తిరుపతిలో ప్రముఖ సంధులు, తిరుపతి రోడ్లు వాటి వివరాలు ఉన్నాయి. తిరుపతిలో ప్రదేశాలు అనే ఉపశీర్షికలో తిరుపతిలోని కాలనీలు, నగర్లు, లేఅవుట్‌లు, చెరువులు, గుంటల పేర్లతో ఏర్పడిన ప్రదేశాలు, ఇతరాలు వంటి అంశాల వివరాలు ఉన్నాయి. అలాగే తిరుపతిలో గుర్తింపు పొందిన క్వార్టర్లు, తిరుపతిలో ప్రధాన కూడళ్ళు, తిరుపతిలో కలిసిన గ్రామాలు, తిరుపతిలో కలుస్తున్న గ్రామాలు, వాటి వివరాలు ఉన్నాయి. మొత్తంగా చూస్తే ఈ గ్రంథం ఎంతో పరిశోధనాత్మకంగా రచింపబడి తిరుమల – తిరుపతి సందర్శకులకు ఒక కరదీపికగా ఉపయోగపడుతుంది.

**1.9. తెలుగు ఐతిహ్యాలు :** మన గ్రామాల్లోని ప్రతి ప్రదేశానికి, కొండలకు, బండలకు, తీర్థాలకు, జలపాతాలకు కథలున్నాయి. ఈ కథలనే ఐతిహ్యాలంటారు. ఐతిహ్యాలు గద్యాఖ్యానాలు, పురాగాథల్ని పోలి ఉంటాయి. ఇలాంటి ఐతిహ్యాలను ఆచార్య పేటశ్రీగారు క్షేత్ర పర్యటనలు చేసి సేకరించిన వాటిని "తెలుగు ఐతిహ్యాలు" అను పేరుతో గ్రంథాన్ని వెలువరించారు. ఈ గ్రంథంలో ఆచార్య శ్రీనివాసులు రెడ్డి తెలుగు ఐతిహ్యాలను స్థానికఐతిహ్యాలు, సంచారీఐతిహ్యాలు అని రెండు రకాలుగా విభజించారు. స్థానిక ఐతిహ్యాలు అనే అంశంలో ఊర్లకు, దేవాలయాలకు, దేవుళ్ళకు, దేవతలకు, విగ్రహాలకు, మండపాలకు, మొక్కుబడులకు, భక్తులకు, కొండ కోనలకు, సొరంగాలకు, శిలలు, బండలకు, నదులు, తీర్థాలు, కోనేర్లకు, గుంటలు, చెరువులు, బావులకు, మహిమలకు, మహిమగల రాళ్ళకు, మహిమగల వ్యక్తులకు, కోటలకు, మహలులకు, గోడలకు, నమ్మకాలకు, గుప్తనిధులకు, దానధర్మాలకు, జంతువులకు, వీరులకు, సాహసవంతులకు, రాజులకు, యుద్ధాలకు, దండయాత్రలకు, ఆచారాలకు, కులాలకు సంబంధించిన ఐతిహ్యాలున్నాయి. సంచారీ ఐతిహ్యాలు అనే శీర్షికలో ఆత్మార్పణలకు, వీరభూమికి, శీలవంతులకు, పౌరాణిక విషయాలకు, జనప్రియ నమ్మకాలకు, సంబంధించిన అంశాలున్నాయి. తరువాత శీర్షికలో తెలుగు ఐతిహ్యాల సంక్షిప్త విశ్లేషణ ఉంది. ఇలా తెలుగు ప్రాంతాల్లోని ఎన్నో ఐతిహ్యాలను ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు పుస్తకరూపంలో తీసుకొచ్చారు.

**1.10. కొండకతలు :** ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు తిరుపతి, తిరుమల, ఇతర ప్రాంతాలకు చెందిన ఐతిహ్యాలను సేకరించి 'కొండకతలు' అను పేరుతో ఈ గ్రంథాన్ని రచించారు. ఈ గ్రంథంలోని కతలను బట్టి చూస్తే తిరుపతి ఎంతో పవిత్రమైన ప్రదేశమని, ఇక్కడి దేవుడు మహిమాన్వితుడని అలాగే ఇక్కడి స్థలాలు, జలపాతాలు, తీర్థాలు, కోనలు, లోయలు ఎంతో పవిత్రమైనవని మనకు అర్థమవుతుంది. ఈ కతల్లో మన సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, నిక్షిప్తమై ఉన్నాయి. ఈ కథల్లో ఎక్కువ పురాణ అంశాలకే ప్రాధాన్యం ఇవ్వబడింది. ఆ తర్వాత సాంస్కృతిక, చారిత్రక, సాంఘిక అంశాలకు ప్రాధాన్యత ఇవ్వబడి ఉంది. ఈ గ్రంథంలో ఒక్క తిరుపతికి సంబంధించి మూడువందల ముప్పై మూడు ఐతిహ్యాలున్నాయి. ఈ కొండకతల్లో వేంకటేశ్వరుని పుట్టుక, పద్మావతీ పుట్టుక, వెంకన్న ప్రేమ, పెళ్ళి, శృంగారానికి సంబంధించిన కథలతోపాటు ఊర్లకు, స్థలాలకు, దారులకు, కొండకోనలకు, గుహలకు, సొరంగాలకు, నదులు, తీర్థాలకు, కోనేరులకు, బావులకు, చెరువులకు, దేవుళ్ళకు, దేవతలకు, మహిమలకు, రాజులకు, యుద్ధాలకు, అన్నపానాదులకు, నమ్మకాలకు, మొక్కుబడులకు, సంబంధించిన కథలతోపాటు ఇతర ప్రాంతాల్లో వేంకటేశ్వరుని అవతరణ మొదలగువాటికి సంబంధించిన కథలను ఆచార్యపేట శ్రీనివాసులు రెడ్డిగారు ఈ గ్రంథంలో పొందు పరచారు.

**2.0. గేయసంకలనాలు :** ఈ విభాగంలో 'చిత్తూరు జిల్లా పల్లెపదాలు', 'చిత్తూరు జిల్లా కోలాటం పాటలు', 'జానపద గేయాల్లో శ్రీకృష్ణుడు', 'గొబ్బిపాటలు' అనే సంకలన గ్రంథాలున్నాయి.

**2.1. చిత్తూరు జిల్లా పల్లెపదాలు :** ఆచార్యపేట శ్రీనివాసులు రెడ్డి గారు చిత్తూరు జిల్లాలో గ్రామ పర్యటనలు చేసి సేకరించిన జానపద గేయాలను "చిత్తూరు జిల్లా పల్లె పదాలు" అనే పేరుతో గేయ సంకలనాన్ని ప్రచురించారు. ఈ సంకలనంలోని గేయాలను ఇతివృత్తపరంగా పౌరాణిక గేయాలు, సాంఘిక గేయాలు అని విభజించారు. పౌరాణిక గేయాల శీర్షికలో రామాయణ సంబంధ గేయాలు, భాగవత సంబంధ గేయాలు, వేంకటేశ్వర సంబంధ గేయాలు, శైవ సంబంధ గేయాలను పొందుపరచారు. చారిత్రక గేయాల శీర్షికలో వివిధ రాజులు వారి కాలాలకు సంబంధించిన గేయాలను పొందుపరచారు. సాంఘిక గేయాల శీర్షికలో శృంగార, కరుణ, హాస్య, తాత్త్విక, నీతి గేయాలతో పాటు గొబ్బి పాటలు, కోలాటం పాటలు, లాలి పాటలు, మంగళహారతులు వంటి గేయాలను పొందుపరచారు. ఇప్పటికే అధికభాగం జానపద గేయాలు కాలగర్భంలో కలిసిపోయాయి. రాబోయేతరాల వారికి ఈ గేయాల మాధుర్యం అనుభవించాలంటే కనీసం ఇప్పుడున్న జానపదగేయాల్ని సేకరించి వెలువరించాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఆ సదుద్దేశ్యంతో ఆచార్య పేటశ్రీగారు ఈ గేయాల్ని పుస్తకరూపంలో ప్రచురించారు.

**2.2. చిత్తూరుజిల్లా కోలాటంపాటలు :** చిత్తూరుజిల్లాలో ఆచార్య




పేటశ్రీ గారు ఊరురా తిరిగి కోలాటం పాటలను సేకరించి “చిత్తూరు జిల్లా కోలాటంపాటలు” అనే సంకలనాన్ని వెలువరించారు. ఈ సంకలనంలో కోలాటం పాటలపై 40 పేజీల వివరణ ఉంది. సంగీత, సాహిత్య, నృత్య, ప్రధాన కోలాటం ప్రదర్శించే తీరు, అందులోని భేదాల్ని చక్కగా విశ్లేషించారు. ఈ సంకలనంలో 84 పాటలు, 31 రకాల కోపులు ఉన్నాయి. ఈ పాటలన్నీ భక్తిని, శృంగారాన్ని, హాస్యాన్ని కలిగి ఉంటూ జానపదుల జీవన విధానాన్ని తెలియజేస్తాయి. కోలాటం ఆడేవారికి ఈ పుస్తకం ఎంతో ఉపయోగ కరంగా ఉంటుంది.

**2.3. జానపద గేయాల్లో శ్రీ కృష్ణుడు :** ఆచార్య పేటశ్రీ గారు చిత్తూరు జిల్లాలో పల్లెపల్లెకు తిరిగి జానపదులు పాడే శ్రీకృష్ణ సంబంధమైన జానపదగేయాల్ని సేకరించి “జానపదగేయాల్లో శ్రీకృష్ణుడు” అనే సంకలన గ్రంథాన్ని ప్రచురించారు. ఈ సంకలనంలో 176 పాటలున్నాయి. ఈ సంకలన ప్రస్తావనలో శ్రీకృష్ణుడి జీవితవిశేషాలకు సంబంధించిన భారత, భాగవత కథలను చక్కగా వివరించారు. ఈ సంకలనంలోని పాటలను ఏడురకాలుగా వర్గీకరించారు. మొదటి అధ్యాయంలో ‘లాలిపాటల్లో శ్రీకృష్ణుడు’ అనే అంశంలో స్త్రీలు తమ పిల్లల్ని శ్రీ కృష్ణుడిగా ఊహించుకొని పాడుకొనే లాలిపాటల్ని, జోలపాటల్ని పొందుపరచారు. రెండవ అధ్యాయం ‘జానపదగేయాల్లో శ్రీకృష్ణ లీలలు’ అనే అంశంలో జానపదులు కృష్ణుని కొంటె చేష్టలను కాళీయమర్దనం, పూతన, కంససంహారం, తల్లికి విశ్వరూపాన్ని చూపడం, గోవర్ధనగిరినెత్తడం, వెన్న దొంగిలించడం, గోపికల చీరలు దొంగిలించడం వంటి శ్రీకృష్ణలీలలకు సంబంధించిన పాటలను పొందుపరచారు. అలాగే మూడవ అధ్యాయం ‘భక్తిపాటల్లో శ్రీకృష్ణుడు’ అనే అంశంలో భక్తిలోని భాగాలైన భజనలు, పూజలు చేయడం వంటి అంశాలతోపాటు నవవిధ భక్తి మార్గాలకు సంబంధించిన పాటలను పొందుపరచారు. అలాగే నాల్గో అధ్యాయంలో “శ్రీకృష్ణుని బాంధవ్య గీతాలు” అనే అంశంలో శ్రీకృష్ణుని తమ బంధువుగా భావించుకొని పాడే పాటల్ని పొందుపరచారు. అలాగే ఐదవ అధ్యాయం ‘నలుగుపాటల్లో శ్రీకృష్ణుడు’ అనే అంశంలో శ్రీకృష్ణ సంబంధమైన నలుగుపాటల్ని పొందుపరచారు. అలాగే ఆరవ అధ్యాయం ‘శృంగార గేయాల్లో శ్రీకృష్ణుడు’ అనే అంశంలో శ్రీకృష్ణుని రాసలీలకు సంబంధించిన పాటల్ని పొందుపరచారు. అలాగే ఏడవ అధ్యాయం ‘మంగళహారతి పాటల్లో శ్రీకృష్ణుడు’ అనే అంశంలో పెళ్ళిళ్ళలో పాడే శ్రీకృష్ణ సంబంధమైన మంగళహారతి పాటలను పొందుపరచారు. ఇలా ఈ సంకలనంలో బాల్యం నుండి వివాహతంతు వరకు మానవ జీవితంలో జరిగే కార్యాలకు సంబంధించిన పాటలను ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు ఒక క్రమపద్ధతిలో విభజించి ఈ సంకలనంలో పాటల్ని పొందుపరచారు.







**2.4. గొబ్బిపాటలు :** ఆచార్య పేటశ్రీగారు చిత్తూరు జిల్లా అంతటా తిరిగి గొబ్బిపాటలను సేకరించి వెలువరించిన సంకలన గ్రంథం “గొబ్బిపాటలు”. ధనుర్మాసంలో ముఖ్యంగా సంక్రాంతి పండుగ మూడు రోజుల్లో ప్రతి ఇంటి ముందు స్త్రీలు గొబ్బిపాటలు పాడుతూ ఉంటారు. మరికొంతమంది పల్లె పడచులు గుంపులు గుంపులుగా ఇళ్ళ ముందరికొచ్చి చప్పట్లుచరుస్తూ గొబ్బిపాటలు పాడి కానుకలను స్వీకరిస్తారు. ఇలాంటి గొబ్బిపాటలను ఒకచోట చేర్చి ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు ఈ పుస్తకం వెలువరించి తెలుగుజాతికి మహోపకారం చేశారు. ఇప్పటికే చాలా గొబ్బిపాటలు కాలగర్భంలో కలిసిపోయాయి. కొనఊపిరితో ఉన్న పాటల్ని సేకరించి భావితరాలకు అందించాల్సిన బాధ్యతను గుర్తెరిగి మిగిలిన పాటల్ని మన ముందుంచారు. ఈ సంకలనంలో ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు గొబ్బెమ్మల చరిత్ర, పూజా విధానం, గొబ్బిపాటల చరిత్రను వివరించారు. చిత్తూరు జిల్లాలో సేకరించిన ఈ గొబ్బి పాటల్ని ఆచార్య పేటశ్రీగారు 12 రకాలుగా వర్గీకరించారు. మొదట పౌరాణిక గొబ్బి పాటల్ని రామాయణ సంబంధ గొబ్బిపాటలు, భాగవత సంబంధ గొబ్బి పాటలుగా విభజించారు. అలాగే మత సంబంధ గొబ్బి పాటల్ని శైవసంబంధ గొబ్బి పాటలు, వైష్ణవ సంబంధ గొబ్బిపాటలు విభజించారు. అంతేకాక పారమార్థిక గొబ్బిపాటల్ని భక్తికి, తాత్వికతకు సంబంధించిన భక్తి పాటలుగా విభజించారు. అలాగే పిల్లకు సంబంధించిన గొబ్బిపాటలను పిల్లలకోసం పాడే గొబ్బిపాటలు, పిల్లలుపాడే గొబ్బిపాటలు అని రెండు రకాలుగా విభజించారు. అలాగే శృంగార సంబంధ గొబ్బిపాటల్ని సూచ్య శృంగార గొబ్బిపాటలు, వాచ్యశృంగార గొబ్బిపాటలుగా విభజించారు. అలాగే కరుణ హాస్య, నీతి, వ్యవసాయ, పశు పక్ష్యాదులకు సంబంధించిన గొబ్బిపాటలు ఇతర అంశాలకు సంబంధించి గొబ్బిపాటల్ని ఆయా శీర్షికల్లో చేర్చి ఈ సంకలనంలో పొందుపరచి భావితరాలకు గొబ్బిపాటలను అందించారు.






**3.0. కథాసంపుటాలు :** ఈ విభాగంలో 'తిరుపతి కథలు', 'తిరుమల కథలు', 'తిరుమలతిరుపతి కథలు' అనే కథా సంపుటాలతో పాటు 'పేటశ్రీ కథలు' (ప్రచురణలో ఉన్నాయి) కథాసంపుటి ఉంది. ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు తాను పుట్టి పెరిగిన చిత్తూరు జిల్లా నేపథ్యాన్ని ఇతివృత్తంగా తీసుకొని 108 చారిత్రక, ఆధ్యాత్మిక, వారసత్వ సంబంధ కథలను రాశారు. ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు తాను ఎన్నుకొన్న ఇతివృత్తాలలో తన పరిచయస్తుల్ని పాత్రలుగా ఎన్నుకొని ఒక చారిత్రక ఘట్టాన్ని అందరి చేతా పలికిస్తూ కథలు రాశారు. ముఖ్యంగా తిరుపతి, తిరుమల తోపాటు వాటి చుట్టూ ఉన్న అంశాలను, సంఘటనలను, చారిత్రక కట్టడాలను శాసనాలను, చారిత్రకవ్యక్తులను, జాతర్లను, ఉత్సవాలను ఆధారం చేసుకొని చారిత్రకత, ఆధ్యాత్మికత ఉట్టిపడేటట్లు రాసిన ఈ కథల్ని 'తిరుపతికథలు', 'తిరుమలకథలు', 'తిరుమల తిరుపతి కథలు' అనే మూడు సంపుటాలుగా విభజించి ఒక్కో సంపుటంలో 36 కథలను పొందుపరచారు. ఈ కథలో స్థానిక అంశాలు, సాహిత్యం, జానపద విజ్ఞానం, పురాణాలు వంటి వాటిని కలగలిపి కథలుగా మలచారు.

**3.1. తిరుపతి కథలు :** తిరుపతికి గుండెకాయలాంటి నాలుగ్గాళ్ళ మంటపం ఉండే బండ్లవీధిలో జన్మించిన ఆచార్య పేటశ్రీ గారు ప్రాదేశికతతో చరిత్ర, సంస్కృతి వంటి అంశాల ప్రాధాన్యతతో 'తిరుపతి కథలు' అనే కథాసంపుటిని రచించారు. ఈ కథల్లో ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు తరచూ దర్శించే గోవిందరాజ స్వామి గుడి, గంగమ్మగుడి, కోదండరామాలయం, అలిపిరి, కపిలతీర్థం, కోనేర్లు, చెరువులు గుంటలు, దిగుడుబావులతోపాటు నాలుగ్గాళ్ళ మంటపం, కృష్ణాపురం ఠాణా, తిరుపతికి కొద్దిదూరంలో ఉన్న తిరుచానూరు, తిమ్మప్ప దేవాలయం, యోగీ మల్లవరం, తొండమనాడు, నారాయణ వరం, నాగలాపురం, కార్వేటినగరం, అప్పలాయగుంట, శ్రీకాళహస్తి వంటి చారిత్రక ప్రదేశాలతోపాటు మన సంస్కృతిలో అంతర్భాగాలై చిత్తానూరు పంచమి, ధనుర్మాసం వంటి పర్వదినాల చరిత్ర సంస్కృతిని వివరించారు. అలాగే తిరుపతి ప్రాంత హస్తకళలను వాటి వైశిష్ట్యాన్ని ఈ కథల్లో వివరించారు.

**3.2. తిరుమల కథలు :** ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు శ్రీవారి ఆలయాన్ని, ఆలయంలోని వివిధ కట్టడాలు, వాటి చారిత్రక, పౌరాణిక ప్రాధాన్యతను, పూజా విధానాలను, ఆచార వ్యవహారాలను, భక్తులను, చరిత్రకారులను తిరుమల అనుబంధ దేవాలయాలను వాటి ప్రాశస్త్యాన్ని వర్ణిస్తూ 'తిరుమలకథలు' అనే కథాసంపుటిని రచించారు. ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు తిరుమల ఆలయం ఆ ఆలయంలో ఉండే వెంకన్న అవతరణ, వివిధ దైవాలుగా వెలసిన వెంకన్న అనే కథలతో పాటు శ్రీవారి ఆలయంలో వివిధ దేవతలు, శ్రీవారి ప్రసాదాలు ముఖ్యంగా శ్రీవారిలడ్డు, శ్రీవారిహుండీ, శ్రీవారి పూజలు, ఉత్సవాలు, బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కథలున్నాయి. అలాగే వెంకన్న శ్రేయోభిలాషి వరాహస్వామితో పాటు తిరుమలనంబి, అనంతాళ్వారు, పల్లవరాణిసామవై, హాథీరాంబావాజీ, అన్నమయ్య, తరిగొండవెంగమాంబ వంటి భక్తులకథలు. చరిత్రకారుడు గాస్పర్‌కొరీయ వంటి వారి ఇతివృత్తాలుగా గల కథల్ని రచించారు. ఈ కథల్లో తిరుమల ఆలయం గురించి మరియు మిగిలిన ఆలయాల గురించి జానపదుల గాథల్లో పేరూరమ్మ ఏడుగురు పుత్రులలో చిన్నవాడిగా శ్రీవేంకటేశ్వరుని వర్ణించిన ఇతి వృత్తాల్ని చేర్చారు. అలాగే గిరిజనులకు, యానాదులకు స్వామి వారికి ఉన్న అవినాభావ సంబంధాన్ని వివిధ హైందవపురాణాల్లో స్వామి వారికి సంబంధించిన కథలను సవివరంగా విశదీకరించారు.

**3.3. తిరుమల తిరుపతికథలు :** ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు తిరుమల – తిరుపతికి సంబంధించిన కథలను 'తిరుమల తిరుపతి కథలు' అనే కథాసంపుటిని రచించారు. ఈ కథల్లో తిరుమల తిరుపతి చుట్టూ వున్న చారిత్రక, ఆధ్యాత్మిక అంశాలతో పాటు ఆచారాలు, నమ్మకాలకు సంబంధించిన అంశాలున్నాయి. ఈ కథల్లో అలిపిరి, కొండమెట్లు వంటి అంశాలే కాకుండా మనకు తెలియని నడకదార్లు, శ్రీవారి గొడుగులు, కృష్ణరాయలు తిరుమల దర్శనం, అచ్యుతరాయల పట్టాభిషేకం, థామస్ మన్రో, తీర్థాలు, తిరువీధులు, మఠాలు, సత్రాలు, మంటపాలు, ఆళ్వార్లు, తిరుమల అడవుల్లో తాపసులు, తిరుమల అడవుల్లో జీవజాలం, దేవుడావులు, ఎర్రచందనం, దేవదారాకు వంటి అంశాలున్నాయి. ఈ కథల్లో రాజులు, భక్తులు, దేవదాసీలు, మహంతులు, ఆంగ్లేయులు శ్రీవారికి చేసిన సేవ వంటి అంశాలు నిత్యనూతనంగా కన్పిస్తాయి. ఇలా ఈ కథల్లో ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు తిరుమల తిరుపతికథల్లో మనకు తెలియని చరిత్ర గాథల్ని ఈతరానికి అందించారు.

**3.4. పేటశ్రీ కథలు :** అలాగే ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు రాయలసీమ ప్రాదేశికతతో ఎన్నో సాంఘిక అంశాలకు చెందిన ఇతివృత్తాలతో "పేటశ్రీ కథలు" 19 వివిధ పత్రికల్లో ప్రచురించారు. వీరి కథల్లో ప్రేమ, పెళ్లికి సంబంధించి 'వాలెంటైన్స్ డే', 'ఇంటర్నెట్ పెళ్ళి', కుటుంబ సంబంధమైన 'సూరన్న బాడీబ్రీజర్', 'నాన్నకోసం', 'వజ్రమ్మ', 'దేవుడువరమందిస్తే', స్నేహితులకు సంబంధించి 'మావాయిష్టలు', 'చీకటిమజిలి', విద్యార్థులకు సంబంధించి 'కక్షశాల', త్యాగమూర్తులకు సంబంధించి 'కరుణపుత్ర రాజదేవ', 'సొగసు చిత్రం' వ్యాపారులకు సంబంధించి 'మబ్బులుమూసిన జాబిలి', పేదలకు సంబంధించి 'అద్దెబిడ్డ' , కరువుకు సంబంధించి 'చినుకులు', 'బోరుబావి', అవినీతికి సంబంధించి 'జూపార్క్', మూఢ నమ్మకాలకు సంబంధించి 'దెయ్యం', పర్యావరణానికి సంబంధించి 'పిచ్చుకపై బ్రహ్మాస్త్రం', 'కలుషితం' వంటి కథలు చోటుచేసుకున్నాయి. ఇలా పేటశ్రీగారు సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలు ఈ కథల్లో చొప్పించారు.




**4.0. వ్యాస సంపుటలు :** ఈ విభాగంలో 'వ్యాసతోరణం', 'అంతా జానపదం', 'రాయలసీమ జానపద ప్రదర్శన కళలు' అనే గ్రంథా లున్నాయి.

**4.1. వ్యాసతోరణం :** ఆచార్య పేటశ్రీగారు రాసి వివిధ పత్రికల్లో ప్రచురించిన వ్యాసాలను 'వ్యాసతోరణం' అనే పేరుతో సంపుటిగా వెలువరించారు. ఈ సంపుటిలో 19 వ్యాసాలున్నాయి. తెలుగు సాహిత్య వీధిలో ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు ఈ వ్యాసాలు తోరణంగా ప్రకాశించాలనే ఉద్దేశ్యంతో ఈ సంపుటికి 'వ్యాసతోరణం' అను నామకరణం చేశారు. ఈ వ్యాస సంపుటిలో 'జానపద విజ్ఞానం అధ్యయన ఆవశ్యకత' , 'జానపద విజ్ఞానం – సిద్ధాంతం రాద్ధాంతం', 'తెలుగు జానపద విజ్ఞానంలోస్త్రీ', 'జానపద విజ్ఞానంలో జర్నలిజం' 'చిత్తూరుజిల్లా ఐతిహ్యాలు' అనే విషయాలున్నాయి. అలాగే జానపద గేయాలకు సంబంధించిన 'జానపదగేయాల్లో శ్రీకృష్ణుడు', 'గొబ్బిపదాల్లో గోవిందుడు', 'పల్లెపాటల్లో పరంధాముడు', 'జానపద గేయాల్లో సామాజికాంశాలు' అనే అంశాలున్నాయి. అలాగే 'క్రీడాభిరామం–సాంఘిక సాంస్కృతికాంశాలు' , 'రాయలసీమ ఆహార ప్రత్యేకతలు', 'మాతృత్వం కోసం జానపద స్త్రీలు' అనే అంశాలతో పాటు 'అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో తిరుపతి క్షేత్ర దైవప్రశస్తి', 'అన్నమయ్య శృంగార భావ చిత్రాలు' ఉన్నాయి. అంతేకాక చరిత్రకు సంబంధించిన 'చరిత్ర సాహిత్య కళలకు కాణాచి చంద్రగిరి', 'తీర్థాలలో తలమానికము – తుంబురుతీర్థం' , 'ముక్కోటి' , 'తలకోన' వంటి తీర్థాలకు సంబంధించిన అంశాలున్నాయి. ఇలా ఈ జానపద 'వ్యాసతోరణం'లో పరిశోధనా పటిమతో రాసిన వ్యాసాలు తెలుగు వారి హృదయాలలో నిలిచిపోయే విధంగా ఉన్నాయి.




**4.2. అంతా జానపదం :** ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారు జానపద విజ్ఞానానికి సంబంధించిన అంశాలున్న 15 వ్యాసాలను "అంతా జానపదం" అను పేరుతో వ్యాససంపుటిని వెలువరించారు. ఈ సంపుటిలో 'జానపద కవిత్వం సామాజిక ప్రయోజనం', అనే అంశంలో దుర్వ్యసనాలు, దురలవాట్లు వల్ల కలిగే నష్టాలు, వివరించారు. 'రాయలసీమ జానపద సాహిత్య సౌరభం' అనే అంశంలో జానపద కవిత్వం, గద్యాఖ్యానాలు, సామెతలు, పొడుపుకథలు వంటి అంశాలున్నాయి. అలాగే 'ఐతిహ్యాలు – సామాజిక ప్రయోజనం' అనే అంశంలో సమాజానికి ఉపయోగపడే ఐతిహ్యాలున్నాయి. అలాగే 'జానపద సాహిత్యంలో వెంకన్న వైభవం' అనే అంశంలో జానపద విజ్ఞానంలో వెంకన్న గురించిన అంశా లున్నాయి. అలాగే 'జానపద గేయాలు–మానవీయ విలువలు' అనే అంశంలో సమాజంలో ఎలా జీవించాలో, ఎలా జీవించకూడదో అనే విషయాలున్నాయి.




తరువాత జానపద కళలకు సంబంధించిన అంశాలలో 'జానపదకళలు – నాటిస్థితిగతులు', 'జాతికి జవజీవాలు జానపదకళా రూపాలు', జానపదకళల్లో రామాయణం, బొమ్మలాటలు – కొయ్య బొమ్మలాట, తోలుబొమ్మలాట, జానపదకళలలో రామాయణం వంటి వాటిని వివరణాత్మకంగా విశ్లేషించారు.




అలాగే ప్రపంచీకరణ నేపథ్యంలో సంక్రాంతి పండుగ జరుపుకునే విధానాన్ని కనుమరుగైన గొబ్బెమ్మల సంప్రదాయాన్ని గురించి వివరించారు. అలాగే 'రాయలసీమలో ఉగాది' జరుపుకునే విధానాన్ని వివరించారు. తరువాత 'జానపదంలో ఆనలుగురు' అనే అంశంలో ఆచార్య బిరుదురాజు రామరాజు, నేదునూరి గంగాధరం, ఆచార్య తంగిరాల వెంకటసుబ్బారావు, నాయని కృష్ణకుమారి గార్ల జానపద సాహిత్య కృషిని వివరించారు. చివరగా 'జానపద సాహిత్యం – అనువాదం' అనే అంశంలో వివిధ భాషల్లోకి జానపద సాహిత్యాన్ని అనువాదం చేస్తే వచ్చే సమస్యల్ని, ఆ సమస్యల్ని పరిష్కరించే విధానాన్ని వివరించారు. ఇలా ఈ సంపుటిలో అన్నీ జానపద సంబంధ అంశాల్ని చేర్చి 'అంతా జానపదం' అనే పేరు సార్థకం చేసుకున్నారు.




**4.3. రాయలసీమ జానపద కళలు :** ఆచార్య పేటశ్రీగారు రాయలసీమ జానపద కళలకు సంబంధించిన 15 వ్యాసాలు రాసి "రాయలసీమలో జానపద ప్రదర్శనకళలు" అను పేరుతో వ్యాస సంకలనాన్ని ప్రచురించారు. ఒకప్పుడు భోగభాగ్యాలతో వెల్లివిరిసిన రాయలసీమలో ఎన్నో జానపద ప్రదర్శన కళలు కనువిందు చేశాయి. అలాంటి కళలపై ఈ సంకలనంలో 'రాయలసీమ జానపద ప్రదర్శన కళలు', సంతవేలూరు కొయ్య బొమ్మలాట, ఊచ బొమ్మలాట, 'పగటి వేషాల ప్రదర్శనారీతులు', 'గొబ్బిళ్ళు', 'గొబ్బిపదాల్లో గోవిందుడు', 'వేమయ్య స్వామి', 'రంగవల్లులు' , 'తిరుమలలో భజనలు', 'తిరుపతి కోలాటం' , 'తిరుపతి హస్తకళలు', 'తిరుపతి గంగజాతరలో

జానపద కళారూపాలు', చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం పాలసముద్రం గ్రామస్తులు ఊచబొమ్మలాట మొదలగు అంశాలున్నాయి. అంతేకాక పగటిపూట పౌరాణిక వేషాలు ధరించి సంగీత వాద్యాలతో పద్యాలు పాడుతూ ఉండే పగటివేషగాళ్ళు కూడా రాయలసీమలో కన్పిస్తారు. అలాగే స్త్రీలు సంక్రాంతిపండుగ రోజుల్లో అందమైన ముగ్గులను ఇంటి ముంగిళ్లల్లో వేసి మురిపిస్తూ ఉంటారు. ఎక్కడా లేని వేమయ్య స్వామి ప్రదర్శనాకళ రాయలసీమలో ఉంది. ఇతడు గుర్రంపై తిరుగుతూ ప్రదర్శనలిస్తూ ఉంటారు. అలాగే 'తిరుమలలో భజనలు', 'తిరుపతిలో కోలాటాలు', 'తిరుపతి హస్తకళలు' కనువిందు చేస్తూ ఉంటాయి. ఇలా రాయలసీమ జానపద ప్రదర్శన కళలు తెలుగు జాతికి సౌభాగ్య చిహ్నాలుగా కన్పిస్తాయి.

**5.0. సంపాదక సంకలనం :** ఈ విభాగంలో 'వెన్నెల', 'సాహితీ నందనం', 'జానపద విజ్ఞానం – భావితరాలకు ప్రయోజనం', అనే సంపాదక సంకలనాలు ఉన్నాయి.

**5.1. వెన్నెల :** ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గారి గౌరవ సంపాదకత్వంలో వెలువరించిన ఆధునిక వ్యాసాల సంకలన గ్రంథం వెన్నెల. ఈ గ్రంథంలో పదకొండు విశ్వవిద్యాలయాలకు సంబంధించిన ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు రాసిన 54 పరిశోధనాత్మక వ్యాసాలున్నాయి. ఈ వ్యాసాల్లో భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం, స్త్రీవాద కవిత్వం, దళితవాదకవిత్వం, కథా, నవలా విమర్శ ప్రక్రియలకు సంబంధించిన వ్యాసాలున్నాయి. ఈ సంకలనంలో, గురజాడ, శ్రీశ్రీ, అనిశెట్టి, దువ్వూరి, జాషువ, తిలక్ వంటి కవుల రచనలపై వ్యాసాలు ఉన్నాయి. ఈ వ్యాసాల కూర్పు పేట శ్రీనివాసులు రెడ్డి గారి పరిశోధనా నైపుణ్యాల్ని వెల్లడిస్తున్నాయి. విభిన్న రచయితలు, విభిన్న కోణాలలో ఆయా అంశాలను విశ్లేషించి రాసిన వ్యాసాలను చదవడం వల్ల ఆధునిక సాహిత్య పరిణామ వికాసాలను తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ వ్యాసాలు సంకలనం చేయబడ్డాయి. ఇలాంటి గ్రంథాన్ని సాహిత్యలోకానికి అందించిన గౌరవ సంపాదకులు ఆచార్య పేటశ్రీగారు అభివందనీయులు.

**5.2. సాహితీనందనం :** ఇది ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి సంపాదకత్వంలో వచ్చిన వ్యాస సంకలనం. ఆచార్య ఎన్.ముని రత్నమ్మ పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో భాగంగా ఆచార్య పేటశ్రీ పరిశోధక వ్యాసాలను వివిధ రచయితల చేత రాయించి "సాహితీనందనం" అని నామకరణం చేశారు. నందనం అంటే ఒక వనం. వనంలో అనేక పూల మొక్కలున్నట్లే ఈ సాహితీ నందనంలో కూడా అనేకమంది సాహితీవేత్తల వ్యాసాలను పొందు పరచారు. పరిశోధక విద్యార్థుల వ్యాసాలు మొదలుకొని మహా పండితుల వ్యాసాల వరకు ఇందులో ఉన్నాయి. పరిశోధక విద్యార్థులను కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో వారి వ్యాసాలను పొందుపరచారు.

ఈ వ్యాస సంకలనంలో జానపద సాహిత్యం, కావ్య సాహిత్యం, పద సాహిత్యం, కవిత్వం, కథలు, నవలలు, నాటకం, పత్రికలు, శతకం వంటి అంశాలకు సంబంధించిన వ్యాసాలున్నాయి.

**5.3. జానపద విజ్ఞానం – భావితరాలకు ప్రయోజనం :** ఇది వ్యాస సంకలనం. ఆచార్యపేట శ్రీనివాసులు రెడ్డి 'జానపద విజ్ఞానం – భావితరాలకు ప్రయోజనం' అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో భాగంగా వెలువరించిన వ్యాస సంకలనం. ఈ సంకలనంలో జానపద విజ్ఞాన సంబంధ వ్యాసాలున్నాయి. ఈ వ్యాసాల్లో జాతరలు, శకునాలు, కళలు, సామెతలు, పండుగలు, పొడుపు కథలు, జానపద వైద్యం, బాలగేయాలు, వస్తు సంస్కృతి, సంస్కృతీ పరిరక్షణ, జానపదుల్లో వేంకటేశ్వరుని వైభవం వంటి అంశాలు ఈ గ్రంథంలో చోటు చేసుకున్నాయి.

**6.0. జీవిత చరిత్ర :** ఈ విభాగంలో 'తిరుపతి పెద్దాయన యమ్. బలరామరెడ్డి' జీవిత చరిత్ర అనే గ్రంథం ఉంది.

**6.1. తిరుపతి పెద్దాయన యమ్.బలరామరెడ్డి :** తిరుపతిలో జీవించి తిరుపతి అభివృద్ధికి కృషిచేసిన వాళ్ళలో మొక్కల బలరామరెడ్డి ఒకరు. ఇలా తిరుపతి ప్రాంతానికి అనేక సేవలు చేసిన మొక్కల బలరామరెడ్డిగారి జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను ఆచార్య పేటశ్రీ గారు ఈ చిన్న గ్రంథంలో పొందుపరచారు. బలరామరెడ్డిగారు తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సిండికేట్ మెంబర్‌గా, సెనెట్ మెంబర్‌గా పనిచేసి విశ్వవిద్యాలయ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. తిరుపతి ఫుట్‌బాల్‌అసోసియేషన్, హాకీ అసోసియేషన్ సెక్రటరీగా పనిచేసి క్రీడాకారుల్ని ప్రోత్సహించారు. 'బాలాజీ సత్సంగం' సంస్థాపక అధ్యక్షులుగా ఉండి సత్సంగ సభలలో పాల్గొని ఆధ్యాత్మిక, ధార్మిక చింతనను పదిమందికి పంచారు. తిరుమల తిరుపతి దేవస్థాన కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా సేవ చేశారు. స్విమ్స్ పాలక మండలిలో పనిచేశారు. మాజీ ముఖ్యమంత్రి నేదురుమిల్లి జనార్ధనరెడ్డితో అత్యంత సన్నిహిత సంబంధం కలిగి ఉండేవారు. రాజీవ్‌గాంధీ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ యమ్.ఆర్.రెడ్డి, అగరాల ఈశ్వరరెడ్డి మొదలగువారు ఆయనకు మిత్రులుగా ఉండేవారు. ఇలా నిస్వార్థ సేవాతత్పరుడైన బలరామరెడ్డి జీవితం అందరికీ ఆదర్శం కావాలనే ఆశతో ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డిగారు ఈ చిన్న గ్రంథాన్ని రచించారు. ఈ గ్రంథంలో యం.ఆర్.రెడ్డి, కె.వి. రఘునాథన్, కె.వెంకటరెడ్డి, కె.రామిరెడ్డి, ఏ.వి.అరుణాచలం, ఎ.సుందర రామిరెడ్డి వంటి ప్రముఖుల అభిప్రాయాలున్నాయి. ఇలా ఆచార్యపేటశ్రీ గారు జానపద పరిశోధకులుగా, కథారచయితగా, జీవితచరిత్రకారుడిగా తెలుగు సాహిత్యచరిత్రలో తనకంటూ ఒక స్థానం సంపాదించు కున్నారు.

**(మూసీ పత్రికపై శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి. చేయించిన ఆప్త మిత్రులు ఆచార్య పేటశ్రీ పదవీ విరమణ సందర్భంగా...)**

మూసీ సాహిత్యధార
స్వీయ పరిశోధన

# కందిమళ్ళ ప్రతాపరెడ్డి రచనలు - పరిశీలన

**వి. వింధ్యవాసినీదేవి,** తెలుగు పరిశోధక విద్యార్థి,
ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఫోన్ : 9705 383 422



శ్రీ కందిమళ్ల ప్రతాపరెడ్డి

తెలంగాణా సాయుధపోరాటంలో పాల్గొన్న బాల ఉద్యమ కార్యకర్తగా, ప్రముఖ కమ్యూనిస్టు నాయకులుగా, రాష్ట్ర యువజన సమాఖ్యలో కీలకవ్యక్తిగా కందిమళ్ల ప్రతాపరెడ్డిగారు సుపరిచితులు. నిరంతరచైతన్యంతో రచనలు చేస్తూ, యువతరాన్ని ఉత్తేజపరిచే విధంగా, సామాజిక ప్రయోజనాన్ని సాధించే రచనలు వెలువరిస్తూ, ముందుకు సాగుతున్న నిరాడంబర రచయిత ప్రతాపరెడ్డిగారు. అభ్యుదయ దృక్పథం, ప్రగతిశీల భావజాలం, సామాజిక చైతన్యం ప్రధానంగా సాగుతుంది ప్రతాపరెడ్డిగారి సాహిత్యం. సాహిత్యవికాసానికి ఇతోధికంగా దోహదపడుతూ, సామాజిక ప్రయోజనాన్ని సాధించే గమ్యం దిశగా కృషి చేస్తున్న విస్మృత రచయిత. ఇటువంటి విస్మరణీయ రచయితను వెలుగులోకి తీసుకొచ్చి వారి రచనల్లో వస్తు, రూపాలను వారి సాహిత్య గమ్య గమనాలను సమగ్రంగా పరిశీలించి, సమకాలీన రచయితలలో వారిస్థానాన్ని వివేచించాల్సిన అవసరం దృష్ట్యా ప్రస్తుత అంశాన్ని పరిశోధనాంశంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ పరిశోధన తెలంగాణా ప్రాంత విస్మృతరచయితను గుర్తించడానికి దోహదపడు తుందని భావిస్తున్నాను.

కందిమళ్ళ ప్రతాపరెడ్డిగారు వెలువరించిన సాహిత్యం అనేక చారిత్రక అంశాలను వెలుగులోకి తీసుకొస్తూ ఆయా సంఘటనల పూర్వపరాలను విశదీకరిస్తుంది. గతం పునాదిగానే వర్తమానం, భవిష్యత్తు నిర్మించబడతాయనేది చారిత్రకసత్యం. గతచరిత్ర వైభవాలను స్మృతిపథంలో నిలుపుకుంటూ, నిన్నటి వైఫల్యాల నుంచి పాఠాలను నేర్చుకొని, భావిస్వప్నాలకు బీజాలునాటుతూ పయనించడమే జీవిత పరమార్థం. ఈ దిశగా అడుగులువేసే సమాజానికి కందిమళ్ళవారి సాహిత్యం దారిదీపమై మార్గం చూపుతుంది. గతచరిత్రలో అనివార్యంగా తలెత్తిన తెలంగాణా సాయుధపోరాట జ్ఞాపకాలను ప్రత్యక్ష సాక్షిగా ఆకళింపు చేసుకొని,తనకు అవగతమైన అనేకాంశాలను సాహిత్య మాధ్యమంగా రికార్డుచేయడం వారి చారిత్రక పరిశోధనా దృక్పథానికి నిదర్శనం. వారి సాహిత్యంలో సింహభాగం చారిత్రక రచనలే చోటుచేసుకున్నాయి. సమాజమెల్లప్పుడూ చారిత్రక వాస్తవికతను గుర్తెరిగి నడుచుకోవాల్సిన బాధ్యతను సూచించే రచనలను వెలువరించడమన్నది వారి ప్రాపంచిక దృక్పథాన్ని తెలుపుతుంది.

**'కందిమళ్ళ ప్రతాపరెడ్డి రచనలు-పరిశీలన'** సిద్ధాంత గ్రంథాన్ని ఆరు అధ్యాయాలుగా విభజించి పరిశీలించాను. కందిమళ్ళ ప్రతాపరెడ్డి జీవనరేఖలు, నవలానుశీలన, జీవితచరిత్రలు, వ్యాసానుశీలన, ఇతర రచనలు మరియు ప్రతాపరెడ్డి రచనలు-ఉద్యమ చిత్రణ. 'కందిమళ్ళ ప్రతాపరెడ్డి జీవనరేఖలు'లో భాగంగా వారి కుటుంబ నేపథ్యం, బాల్యం, విద్యాభ్యాసం, ఉద్యమానుభవం, యువజనసమాఖ్య - ప్రతాప రెడ్డి పాత్ర, సాహిత్యవ్యాసంగం, రచనా దృక్పథం, రాజకీయ జీవితం, సంస్థలు-సంఘాలలో సభ్యత్వాలు, కుటుంబజీవనం. విదేశీ పర్యటనలు, చలన చిత్ర రచన , సంపాదకత్వ బాధ్యతలు, విశాలాంధ్ర పత్రికతో అనుబంధం, ఉద్యోగపర్వం, అవార్డులు, సత్కారాలు, రచనలు తదితర అంశాల ఆధారంగా ప్రతాపరెడ్డిగారి జీవనదృక్పథాన్ని విశ్లేషించి చూస్తే ప్రజోద్యమాల నుంచి విడదీసి చూపడానికి వీలు లేనిది కందిమళ్ళ ప్రతాపరెడ్డి జీవితం అనే విషయం విదితమవుతుంది. జీవితమే ఒక ఉద్యమంగా జీవిస్తూ నిరంతరచైతన్యగీతంలా సాగుతున్న ప్రతాపరెడ్డి గారికి బాల్యంలోనే ఉద్యమాలతో ప్రత్యక్ష సంబంధం ఏర్పడింది. **"సాహిత్యం-సమాజ మార్పుకు తోడ్పడుతుంది. అయితే అందులో తిరోగమన, పురోగమనసాహిత్యం ఉంటుంది. ప్రగతి మార్గంలో సమాజాన్ని ముందుకు నడిపించే దృక్పథంతో వుండే రచనలు సామాజిక మార్పుకు దివిటీలుగా ఉపయోగపడతాయి- ఉద్యమాలకు వుత్తేజాన్నిస్తాయి"** అని చెప్పే ప్రతాపరెడ్డిగారి రచనలన్నీ కమ్యూనిస్టు పార్టీ ఆశయాలకనుగుణంగా, ప్రజోద్యమాల ప్రేరణతో రాయబడినవే అధికం. దేశభక్తి, శ్రామికవర్గ ఆసక్తి , తన చుట్టూ ఉన్న సంఘంపై అనురక్తి, యువతను మేల్కొలిపే చైతన్యం మొదలైన అంశాలతో వీరు రచనలు చేశారు. రచనా ప్రారంభదశలో చారిత్రకాంశాలను యథార్థ దృక్పథంతో రాసిన వీరు క్రమంగా సృజనాత్మక సాహిత్య ప్రక్రియలను ఆధారం చేసుకోవడాన్ని గమనించవచ్చు. నవల, గేయం, పాట, జానపద కళారూపాలు, వ్యాసం మొదలైన ప్రక్రియలలో సాహిత్య సృజన చేశారు. శిల్ప విన్యాసాల సొబగుల కంటే వస్తువుకే అధిక ప్రాధాన్యం ఇవ్వడాన్ని గమనించవచ్చు. మార్క్సిజం, మానవతా

వాదం, సామాజిక వాస్తవికతలే సాహిత్య దృక్పథంగా రచనలు చేసే ప్రతాపరెడ్డిగారు సామ్యవాదం, సమసమాజ నిర్మాణం ఆశయాలుగా కలం పట్టారు. పరిస్థితులే ఆయనలోని రచయితను వెలికితీశాయి.

రెండవ అధ్యాయం నవలానుశీలనలో భాగంగా ప్రతాపరెడ్డిగారు రచించిన నవలలను విశ్లేషించాను. వీరు రాసిన మొదటి నవల 'బందూక్' ప్రజాగ్రహమే మహోద్యమంగా పరిణమించిన తెలంగాణ సాయుధ పోరాటం ఆధారంగా రాయబడిన నవల ఇది. బ్రిటీష్ ప్రభుత్వ దాస్య శృంఖాలాల నుండి విముక్తి పొంది భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించుకున్నా హైదరాబాదు సంస్థాన ప్రజలు మాత్రం స్వాతంత్ర్యానికి నోచుకోలేదు. ఈ సంస్థాన ప్రజలు నిజాం నిరంకుశ పాలనలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు దూరమై నియంతృత్వపాలనలో మగ్గుతున్న దశ అది. దానికి తోడు గ్రామపెత్తందార్ల కబంధ హస్తాలలో చిక్కుకొని పీడనకు గురయ్యారు. నాటి సంస్థాన ప్రజలు ఒకవైపు నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా, మరోవైపు భూస్వామ్య వ్యవస్థకు ప్రతికూలంగా సామాన్య పీడిత ప్రజలు పోరాటం సాగించారు. ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీల అండదండలతో ప్రజాపోరాటం సాయుధపోరాటంగా పరిణమించింది. భూమికోసం, భుక్తికోసం, విముక్తికోసం సాగిన ఈ పోరాటంలో ఎందరో వీరులు అమరులయ్యారు. వారి ఆశయాలను సాధించుకున్నారు. ఈ మహోద్యమాన్ని చిత్రిస్తూ బందూక్ నవల రాయబడింది. తెలంగాణ ప్రాంతంలో స్వాతంత్ర్యానికి ముందు, సమీపకాలంలో జరిగిన సంఘటనల సమాహారమే ఈ నవల ఇతివృత్తం. నిజాంనవాబు పరిపాలన, రజాకార్ల దుశ్చర్యలు, పోలీసుల ఆగడాలు, అమాయక పీడితజన నిస్సహాయత మొదలైన అంశాలు యదార్థంగా వర్ణించబడ్డాయి. రాజకీయ సంస్థలైన ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీల ప్రేరణతో చైతన్యం పొందిన ప్రజలు నిజాం ప్రభుత్వాన్ని కూలదోసిన వైనం ఈ నవలలో వర్ణించబడింది. కథా వస్తువు చారిత్రకాంశాలతో ముడిపడింది. తెలంగాణ సాయుధసమరం నాటి కొన్ని యదార్థ సంఘటనలను ఆధారంగా చేసుకుని కల్పిత పాత్రలతో రాయబడింది. ఇది ఉద్యమ నవలగా పేర్కొనవచ్చు.

కందిమళ్ల ప్రతాపరెడ్డి రెండవ నవల 'ఖానూన్'. ఈ నవల 2014 నవంబర్ నెలలో ప్రచురింపబడింది. ఈ నవలలో ప్రతాపరెడ్డిగారు సమకాలీన సమాజ ప్రతిబింబాన్ని ఆవిష్కరించారు. అనేక ముసుగులలో మూలుగుతున్న సామాజిక జీవితాన్ని బహిర్గతం చేయడం ద్వారా సామాజిక లోపాలను ఎత్తిచూపారు. అనేక మోసాలు, కుట్రలు, దగా, దోపిడీలకు నిలయంగా మారిన వ్యవస్థ అసలురంగును బట్టబయలు చేసారు. ప్రతాపరెడ్డిగారు ఒక వ్యాపారదృష్టితోనో, లేక రెగ్యులర్ నవలా రచయితగానో ఈ నవల రాయలేదు. కేవలం సమాజంలోని నిష్ఠుర సత్యాలను వ్యక్తీకరించి, వాటికి బలైతున్న అమాయకుల జీవితాలకు న్యాయం జరగాలన్న ఆలోచనతో ఈ నవలను రాసినట్లు తెలుస్తుంది. ఇందులో పాత్రలన్నీ కల్పితాలే అయినప్పటికి, కల్పిత పాత్రలద్వారా వాస్తవసమాజ ప్రతిబింబాన్ని దర్శింపజేశారు. సమాజం ఎంత అభివృద్ధిపథంలో ముందుకు దూసుకుపోతున్న, అనేక సామాజిక రుగ్మతలు సమాజాభివృద్ధికి ముందరి కాళ్ళ బంధాలవుతున్నాయి. వ్యవస్థలో పాతుకుపోయిన అనేకానేక బహిరంగ మోసాలకు సామాన్యులజీవితాలు ఎలా మార్పులకు లోనవుతాయో ఈ నవలలో తెలియజెప్పే ప్రయత్నం చేశారు కందిమళ్ల ప్రతాపరెడ్డి గారు.

మూడవ అధ్యాయం జీవిత చరిత్రలకు చెందింది. సామాన్య ప్రజలహక్కులకోసం పోరాడిన అసామాన్య వ్యక్తుల జీవిత విశేషాలను రచయిత గ్రంథస్థం చేశారు. వ్యక్తుల జీవన విశేషాలను వివరించే క్రమంలో ఆయాకాలాల్లో తలెత్తిన ఉద్యమచరిత్రలను లిఖించడాన్ని ప్రముఖంగా చెప్పవచ్చు. ఉద్యమాలే ఊపిరిగా శ్వాసించిన,అలుపెరుగని శ్రామికులు, నిజమైన, నిఖార్సైన ప్రజానాయకుల చరిత్రలను గ్రంథస్థం చేయడం వెనుక కందిమళ్ల ప్రతాపరెడ్డి గారికి ఆయా ఉద్యమ నాయకులు నిర్దేశించిన మార్గం పట్ల అచంచలమైన విశ్వాసం, అనురక్తి గోచరమౌతుంది. గత చరిత్ర త్యాగాలను మరచి ప్రవర్తిస్తున్న వర్తమాన యువతకు గతచారిత్రక సత్యాలను తెలియజెప్పాలనే సత్సంకల్పం వ్యక్తమౌతుంది. స్వార్థపూరితమైన ఆలోచన విధానాలతో, వ్యక్తిగత ప్రయోజనాలే పరమావధిగా భావిస్తున్న నేటి సమాజానికి ఆనాటి నాయకుల చిత్తశుద్ధి, త్యాగనిరతి, నిస్వార్థనాయకత్వం, న్యాయదక్షత, ధర్మదీక్ష పోరాటతత్వం వంటి సుగుణాలను పరిచయం చేస్తూ, సమాజాన్ని వైయుక్తిక ఆశల నుంచి సామాజిక ఆశయాల వైపు పయనింప జేయాలన్న తపన వ్యక్తమవుతుంది. స్వార్థపరత్వం అన్న భూతాన్ని తరిమికొట్టి సమాజాన్ని రక్షించాలని కాంక్షించిన ఆలోచనా దృక్పథం కందిమళ్ల ప్రతాప రెడ్డిగారిది అని చెప్పొచ్చు. వారు రచించిన జీవితచరిత్రలన్నీ ఈ విషయాన్ని రుజువు పరుస్తున్నాయి. చేగువేరా– జీవితం ఉద్యమం, విప్లవసేనాని ఆరుట్ల రామచంద్ర రెడ్డి, తెలంగాణా పులిబిడ్డ – బద్దం ఎల్లారెడ్డి, తెలంగాణ జనరణగర్జన – రావి నారాయణ రెడ్డి రావి నారాయణరెడ్డి మోనోగ్రాఫ్, బొమ్మగాని ధర్మభిక్షం, భగత్ సింగ్ మొదలైన జీవిత చరిత్రలను ప్రతాపరెడ్డిగారు ఆద్యంతం ఆసక్తికరంగా రచించారు.

నాలుగవ అధ్యాయంలో భాగంగా ప్రతాపరెడ్డిగారు రాసిన వ్యాసాలను వస్తు రూపాల పరంగా వివేచించడం జరిగింది. వీరు రాసిన వ్యాసాలు పుస్తకరూపంలో ముద్రింపబడనప్పటికీ కమ్యూనిజం, సమరవాణి, విశాలాంధ్ర, ఆంధ్రభూమి, ప్రజాశక్తి మొదలైన పత్రికలలో ప్రచురించబడ్డాయి. వస్తువు ఆధారంగా మొత్తం వ్యాసాలను 7 విభాగాలుగా విభజించవచ్చు. అవి సాహిత్య వ్యాసాలు, సాంస్కృతిక వ్యాసాలు, చారిత్రక వ్యాసాలు, రాజకీయ వ్యాసాలు, జీవిత చరిత్ర వ్యాసాలు, ఇతర విషయ సంబంధ వ్యాసాలు, ఆంగ్ల వ్యాసాలు.

పై అధ్యాయాలలో చేర్చడానికి వీలుకాని రచనలను ఐదవ అధ్యాయంలో "ఇతర రచనలు" శీర్షికతో అనుశీలించడం జరిగింది. ఇందులో భాగంగా 'రాలిన రత్నాలు', 'గదర్ వీరగాథ', 'స్వాతంత్ర్య సమర వీరులు', 'వీరతెలంగాణ సాయుధ సమరం', 'హైదరాబాదు రాష్ట్రం–భారతదేశంలో విలీనం చారిత్రక నేపథ్యం', 'వీరతెలంగాణ జనపథం (గొల్ల సుద్దులు)', 'ధ్వని(సంకలన గ్రంథం)', 'ప్రతిధ్వని (సంకలన గ్రంథం)', 'నీ కవిని బతికించుకోవాలిరా' (సంకలన గ్రంథం)' మొదలైన రచనలను పరిశీంచాను.

ఆరవ ఆధ్యాయంలో భాగంగా ప్రతాపరెడ్డిగారి రచనల్లో ఉద్యమ చిత్రణను పరిశీలిస్తే తెలంగాణ సాయుధపోరాటం,నక్సలైట్ ఉద్యమం స్పష్టంగా కనిపిస్తాయి. తెలంగాణాచరిత్రలో మైలురాయిగా నిలిచిన తెలంగాణా సాయుధపోరాటాన్ని యదార్ధ దృష్టితో, నిష్పాక్షిక ధోరణిలో, నేటితరానికి తమరచనల ద్వారా అందించిన రచయితల్లో ప్రథమ గణ్యులు కందిమళ్ల ప్రతాపరెడ్డి గారు. దోపిడీవర్గ అణచివేతలకి వ్యతిరేకంగా సాగిన ఆ మహోద్యమాన్ని తమ రచనల్లో ప్రతిఫలింప జేయడంలో రచయిత కళతకఅత్యులయ్యారు."వీరతెలంగాణ సాయుధసమరం", పేరుతో రచించిన గ్రంథం సాయుధ పోరాటా విర్భావానికి ముందునెలకొన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులను విశ్లేషిస్తూ, సాయుధ పోరాట క్రమాన్ని వివరించింది. "వీర తెలంగాణాజనపదం" శీర్షికతో రచించిన 'గొల్లసుద్దులు' జానపద కళారూపంలో సైతం తెలంగాణా సాయుధ పోరాట గాథనే ఇతివృత్తంగా స్వీకరింపబడింది. ఇదే అంశాన్ని కథాంశంగా తీసుకొని సుమారు ఆరు దశాబ్దాల క్రితం నాటితెలంగాణా సామాజిక వ్యవస్థ సమగ్ర స్వరూపాన్ని కళ్ళకు కట్టించిన నవల– 'బందూక్'. ఈ నవలలో తెలంగాణా సాయుధ పోరాట అనివార్యతకు దారితీసిన పరిస్థితులు మొదలుకొని పోరాట విరమణానంతర పరిస్థితుల వరకు కూలంకషంగా చర్చింపబడ్డాయి. ఉద్యమానుభవాలు, పోరాట జ్ఞాపకాలు, ప్రజా సంక్షేమానికై సాగించిన నిరాటంక గమనమే పునాదిరాళ్ళుగా నిర్మింపబడిన సాహిత్యసౌధమే ప్రతాపరెడ్డిగారి రచనలు. తెలంగాణా సాయుధ పోరాటం ఎడల ప్రతాపరెడ్డి గారికి గల సానుకూల దృక్పథాన్ని ఈ రచనలు వెల్లడిస్తున్నాయి.

**"మార్క్సిజం హింసను ప్రోత్సహించదు. కొన్ని పరిస్థితులలో అది తప్పనిసరి అవుతుంది. చరిత్రకు విప్లవం శస్త్ర వైద్యుడు"** –అని పేర్కొన్న శ్రీశ్రీ మాటలు అక్షరసత్యాలుగా గ్రహించారు.కందిమళ్ల ప్రతాప రెడ్డి గారు. వ్యకిగతంగా వారు కమ్యూనిస్టుపార్టీకి చెందినవారు. సహజంగానే వామపక్ష భావజాల ప్రేరితులై వారి రచనల్లో విప్లవోద్యమ చిత్రణకు పెద్దపీట వేయడం గమనించవచ్చు. 'ఖానూన్' నవలేతి వృత్తంలో విప్లవపంథాను, విప్లవపోరాటాలను సమర్థిస్తూ రచించారు.

సాహిత్యం ప్రజాచైతన్య ఉద్దీపన మాధ్యమంగా భావించి రచనలు చేసే అతికొద్ది ఉద్యమ రచయితలలో కందిమళ్ళ ప్రతాపరెడ్డి గారు ముఖ్యులు. రాశి కన్నా వాసి ప్రధానం, వస్తు రూపాలలో వస్తువు ప్రధానం అని భావించి, ప్రతి రచనను సామాజిక కోణంలో దర్శించి ప్రకటించినవే వారిరచనలన్ని. వారు ఆవిష్కరించిన సాహిత్యమంతా గత చారిత్రక సత్యాలను తెలియజేస్తూ, చరిత్ర ప్రతిఫలనాలను దర్శింపచేస్తూ, ఒక నూత్నదృక్కోణం /దృక్పథం పరితలలో జనింపచేయ డానికి దోహద పడుతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు.ఉద్యమాను భవాలే వారి రచనలకు ప్రేరణ. తెలంగాణా గత చరిత్రలోని తెర మరుగై పోయిన తెలంగాణా సాయుధ పోరాట ఘట్టాలు, స్వాతంత్రోద్యమ నాయకులు, వామపక్ష ప్రజోద్యమ నాయకులు, దేశమాతకు తమ ప్రాణాలనే నైవేద్యం కావించిన త్యాగధనులు జీవితగమనాలనే సాహిత్య వస్తువులుగా గ్రహించి సాహిత్య సృజన చేయడం వారి సామాజిక దృక్పథాన్ని వెల్లడిస్తుంది. సాహిత్యం చరిత్రను రికార్డు చేస్తుందన్న మాటకు నిదర్శనంగా నిలుస్తాయి ప్రతాపరెడ్డి గారి రచనలు.









# పద్యమనోహరం - 16


## గన్నమరాజు గిరిజామనోహర్ బాబు,

వరంగల్, ఫోన్ : 994 901 3448


"మృదురీతి సూక్తులింపొదవింప మేలిల్లు
భావమ్ము నెలిమిఁ బ్రీత్యావహముగ
మెఱుఁగులఁ గన్నులు మిఱుమిట్లు వోవంగఁ
గాంతి సుధాసూతి కాంతిఁ జెనయ
వర్ణనలెల్లచో వర్ణన కెక్కంగ
రసములు దళుకొత్తిరాలువాఱ
దేశిమార్గంబులు దేశీయములుగా న
లంకారములఁ దా నలంకరింప
నాదరించి విని సదర్థాతిశయమున
బుదులు నెమ్మనమున నిధులు నిలుప
వలవదే సమస్త వస్తు కవీశ్వర
నూత్న రుచిర కావ్యరత్న వీథి"

సుప్రసిద్ధ ప్రాచీన కవి, జానుతెనుగు, వస్తుకవిత వంటి కొత్త భావాలతో కవిత్వాన్ని కొత్తపుంతలు తొక్కించి తదనంతర కవులకు కొత్త మార్గాలు చూపిన నన్నెచోడకవి తన కుమార సంభవ కావ్యంలో చెప్పిన ఈ పద్యం "వస్తు కవిత్వం" ఎట్లా ఉండాలో దాని స్వరూప స్వభావాలను నిర్దేశిస్తున్నది.

ఈ పద్య తాత్పర్యాన్ని బట్టి వస్తుకవులు రచించిన తమ కావ్యములు మృదువులై, ఆహ్లాదమును కలిగించు సూక్తులతోడను, ప్రీతిని కలిగించు మేలైన భావాలతోను, వెన్నెల వెలుగు వలె కన్నులు మిరుమిట్లు గొలిపే కాంత్యాది గుణములతోను, శృంగార రసాది పద్యచయముతోను, ప్రసిద్ధమైన వర్ణనలతోను, దేశి కవితారీతుల తోను, ఉపమాద్యలంకారములతోను, పండిత సమ్మితంగా ఉండాలని 'వస్తు కవిత' లక్షణాలు ప్రస్ఫుటమయ్యే పద్యాన్ని ఆ రాజకవి నన్నెచోడుడు తన కావ్యంలో నిబద్ధించాడు.

తెలుగులో 'వస్తు కవిత' అనే మాటతో కవిత్వరంగంలో కొత్త నిర్వచనాలను చెప్పిన నన్నెచోడుడు వాల్మీకి, వేదవ్యాసుడు, కాళిదాసు, భారవి, బాణుడు మొదలైన కొందరు కవులను వస్తుకవులుగా గౌరవించాడు. ఈ కవుల కావ్యాలలో కథా ప్రాధాన్యం కలిగి, సందర్భోచిత వర్ణనాత్మకములై, అలంకార శోభితములైన కావ్యాలే కనిపిస్తాయి. దీనిని బట్టే నన్నెచోడుని దృష్టిలో 'వస్తుకవిత' అంటే ఏమిటో స్పష్టమైంది.

ఈ పద్యంలో ఒక చిన్న విశేషం ఉంది. వస్తుకవి రచించిన కావ్యం ఒక అనర్ఘ రత్నం. కనుక అటువంటి మహాకావ్యాలు లభించే చోటును రత్నవీధిగా రూపించాడు. అందుకే దాన్ని 'కావ్య రత్నవీధి' అన్నాడు. ఆ రత్నవీధిలో ఉండే కావ్యాలు రత్నం వంటివి కావడానికి అవి మృదూక్తులతో కూడి, చక్కని వర్ణనలతో, అలంకారాలతో కళు ౖ మిరుమిట్లు కొలిపే రీతిలో పాఠకునికి చదవాలన్న జిజ్ఞాస కలగాలి. ఆ జిజ్ఞాసను అక్కడి స్థానిక అర్చకుడు పెంపొందింపజేయాలి. రత్నవీధిలోని వర్తకులు మంచి మాటలతో, చమత్కార సంభాషణలు జోడించి వస్తువులను విక్రించగలగాలి. అంటే అతడమ్మే వస్తువులు శ్రేష్ఠమై ఉండాలి. అదేవిధంగా కావ్యరత్న వీధిలో పెట్టిన కావ్యం కూడా సుందర పద్యమై పాఠకుల కళ్ళను జిగేల్‌మనిపించాలి. అంటే కవి ప్రయోగించే శబ్ద సముచ్చయం అర్థవంతములై ఉండాలి. ముఖ్యంగా రత్నాల వీధిలోని వ్యాపారవేత్త పలుకులు మృదువై కొనేవారిని ఆకర్షించినట్లు కావ్య నిర్మాత మాటలు, భావాలు జనరంజకమై ఉండాలన్న సత్యం నన్నెచోడకవి సాహితీ యాత్రికులకు అందించాడు.





# శిలాక్షరం

## (బి.ఎన్.శాస్త్రి సాహిత్యం - సమాలోచన)




ప్రముఖ శాసన, చారిత్రక పరిశోధకులు, మూసీ పత్రిక వ్యవస్థాపకులు కీ.శే. బి.ఎన్.శాస్త్రిగారి రచనలన్నింటిపైనా సాధికారికమైన విశ్లేషణా వ్యాసాల సమాహారం 'శిలాక్షరం'.

సంపాదకులు : డా. భిన్నూరి మనోహరి

సహ సంపాదకులు : అట్టెం దత్తయ్య

వెల : 300/-

సంప్రదించండి.
మూసీ మాసపత్రిక
ఫోన్ : 934 7971177

# పీ.వీ హృదయ ఆర్తి – తరతరాలకు ఉద్యమ స్ఫూర్తి

**డా. వొజ్జల శరత్ బాబు**, ప్రభుత్వ ఉపాధ్యాయులు, హైదరాబాదు. ఫోన్ : 9494183937



"నేనొక చైతన్య స్ఫూర్తిని
నిస్తుల ప్రగతి శకలమును
ఇది నా సంతత కర్మ
మరే హక్కులు లేవు నాకు
ఈ నిద్రాణ నిశీధి
మహిత జాగృతి పుంజముగా
వెలుగుటయే నా తపస్సు
వెలిగించుట నా ప్రతిజ్ఞ.

ఆ నిద్రాణ నిశీధిని మానిసి మేల్కాంచినాడు
ఒళ్ళు విరిచి కళ్ళు తెరచి ఓహో అని లేచినాడు
కటిక చీకటుల చిమ్మెదు కారడవిని పయనించు
నిజ జఠరాగ్ని జ్వాలల నింగినంత లేపినాడు".

ఆయననే చెప్పిన ఈ కవితా పంక్తులు ఆయన అంటే పీ.వీ. మనస్తత్వాన్ని అంచనా వేయడానికి సరిపడిన వాక్యాలని భావన.

ఎంత ఎదిగినా అంత ఒదిగి ఉండాలనే సిద్ధాంతానికి కట్టుబడిన మనసు పీ.వీ.ది. నిరాడంబరత్వం, నిర్భయం, సత్య భాషణం మొదలైనవి ఆయన సొంతమైనవిగా చెప్పవచ్చు. తాను చేసే పనులలో ఆడంబరం ఉండదు. నిశ్శబ్దంగా తన పని తాను చేసుకుంటూ పోతూనే ఉంటారు. ఎందుకంటే తాను కొన్ని సిద్ధాంతాలకు, విలువలకు కట్టుబడిన వ్యక్తి.

జీవిత ఆచార వ్యవహారాలలో ఆయన సంప్రదాయ ఆలోచనల తోనే ముందుకు వెళ్ళేవాడు. భారతీయ ఇతిహాస పురాణాల గురించి ఆయనకు కరతలామలకం. అందలి ధర్మ, సత్య విచారణ గురించి ఆలోచించే మనస్తత్వం కలిగినవాడు. మరో కోణంలో చూస్తే జనవ్యవహారంలో ఉన్న మూస విధానాలను కరుడుగట్టిన అప్రయోజన కరమైన విపరీత ధోరణులను కూకటి వేళ్ళతో పెకిలించి వేసే ఆలోచన తత్త్వం ఆయన సొంతం. దీనికొరకు కొత్త పుంతలు తొక్కుతూంటారు. కోరుకున్న విధానాన్ని అమలుపరుస్తారు. వీటికి ఉదాహరణగా ఆయన తీసుకువచ్చిన సంస్కరణలను చెప్పవచ్చు.

పి.వి. గారు ఎంత సంప్రదాయబద్ధుడో అంత తిరుగుబాటు స్వభావం కలవాడు. కరుణా స్వభావమూ కలవాడు. చేయాలనుకున్న పని గూర్చి పరిపూర్ణ ఆలోచన, చక్కని అవగాహన మనసు కలవాడు. ఎవరినీ విమర్శించని తత్వం. తనను విమర్శించినా పట్టించుకోని తత్త్వం. తన గురించి ఈషణ్మాత్రమైనా తెలుపుకోని మనస్తత్వం. స్థితప్రజ్ఞత అనేది ఆయన మానసిక అద్భుత తత్వం. సృజనాత్మకతకు పెద్ద పీట వేసిన ఆలోచనల పీ.వీ.మనకు ఆలోచనల నిధి.

మనుషులను ఆసాంతం చదివే మనసున్న వాడు. ఎదుటివారిలోని సుగుణాలను మేధస్సును గుర్తించే తత్వం ఉన్న విశేషజ్ఞుడు. జాతి ప్రయోజనాలకు ఎవరిని ఎక్కడ ఎలా ఎప్పుడు వాడుకోవాలో కచ్చితంగా అవగాహన ఉన్న మనో శ్రీమంతుడు.

మాటల కోతలు ఉండే మనస్తత్వం కాదు. క్రియాశీలత ఎక్కువగా ఉండే కార్య మనస్తత్వం. ఎవరి ఊహకు కూడా రాని విధంగా ఆలోచించడం అనేది ఆయన విలక్షణ మనస్తత్వానికి ప్రతీక.

దీనికి ఉదాహరణగా నవోదయ పాఠశాలల నిర్మాణ చాతుర్యం, తెలుగు భాషను బోధనా మాధ్యమంగా మార్చడంలో చేసిన కృషి మొదలైన వాటిని చెప్పుకోవచ్చు.

తనకు అధికారం కావాలని పీ.వీ. ఏనాడు అర్రులుచాచలేదు. కానీ అధికారమే ఆయన్ని వెతుక్కుంటూ వచ్చేలా చేసుకోగలిగిన మానసుడు. అద్భుత ప్రతిభ సంపన్నత కలిగి ఆలోచనలతో ముందుకు వెళ్ళడమే ఆయన విశిష్ట మానసిక తత్వం.

ఏ శాఖ మంత్రిగా పని చేస్తే ఆ శాఖ అభివృద్ధి గురించి పూర్తిగా తన మనసును లగ్నం చేయడం ఆయనకే చెల్లింది.

ఉదా : జైలు శాఖ లో ఓపెన్ జైల్ అనే ఆలోచన ఖైదీల పట్ల ఆయనకున్న కారుణ్య మనసును గురించి తెలుపుతుంది.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా గ్రామీణ పేద గర్భవతులకు వైద్య సహాయం సహకారం అందించడం అనేది గ్రామీణ స్త్రీల పై ఆయనకున్న అపార ప్రేమతత్వానికి గౌరవ మానసిక దృక్పథానికి అద్దం పడుతుంది.

విద్యాశాఖ మంత్రిగా ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు – భావిభారత నిర్మాణం పట్ల ఆయనకున్న విశిష్ట ఆలోచన సరళి ఆయన మనస్తత్వాన్ని తెలుపుతుంది.

ఎవరు అవునన్నా కాదన్నా భూ సంస్కరణలు ప్రవేశపెట్టడం అనేది ఆయన మానసిక నిర్భీతిని దృఢదీక్షతో అద్భుతం తెలుపుతాయి. ఆయన మానసిక తత్వాన్ని తెలుసుకోవడానికి ఇలాంటి ఉ దాహరణలు ఎన్నయినా తెలుపుకుంటూ వెళ్ళవచ్చు.

పి.వి గారిది ఉత్తమ భాష మనస్తత్వం. అంటే ఆయన తెలుగు మాతృభాషీయుడు అయినప్పటికీ అన్ని భాషల పట్ల సమాదరం కలిగినవాడు. వివిధ భాషలను నేర్చుకోవడం, ఆయా భాషల్లో రచనలు చేయడం అనేది ఒక ఎత్తు. ఆకాశవాణిలో సంస్కృతం, ఉ ర్దూ వార్తా పఠనాన్ని ప్రసారం చేయించడం, రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం నెలకొల్పడం, హైదరాబాదులో ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి కృషి చేయడం, మొదలైనవన్నీ మరో ఎత్తు. ఇవన్నీ ఆయన సార్వత్రిక భాషాతత్వం మానసిక లక్షణాలని చెప్పక తప్పదు.

నిజాం రాజుకు వ్యతిరేకంగా వందేమాతరం పాడడం అయినా, అజ్ఞాత సమరంలో ఒక కొరియర్గా పనిచేయడం అయినా, పల్లీలు అమ్ముకోవడం అయిన ఆయన తిరుగుబాటు మనస్తత్వానికి అద్దం పట్టేవే. ఆయనను ఎవరైనా మెచ్చుకుంటే పొంగిపోలేదు. తిడ్తే అవమానంగా భావించ లేదు. అర్హులు అనుకున్న వారిని దగ్గరకు తీసి చేదోడు వాదోడుగా ఉన్న సహృదయుడు. ఇక అనర్హులైన వారిని గట్టుకు ఆవలి వైపున ఉన్న వారిని అక్కడే ఉంచడం అనేవి ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. ఆయనకున్న ఈ ప్రత్యేక మానసిక విచారం అందరిని ఆకట్టుకునేలా చేసింది.

**'వేషధారణా ఆలోచనలయినా, ఆధ్యాత్మిక చింతన అయినా ఆయన అద్భుతమైన భారతీయ సంప్రదాయక త్వతత్వజ్ఞుడు'** అనే విషయాన్ని తెలిపే అక్షర సత్యం నూరు శాతం నిజం.

ఎవరిని ఇబ్బంది పెట్టని శాకాహార మనస్తత్వం వీరిది. వీలైతే పది మందిని నవ్వించాలనే తత్వం కలిగిన మానసిక మూర్తిమత్వం కలిగినవాడు.

ఎవరితో మాట్లాడిన కలివిడిగా ముందుకు పోయే స్వభావం కలవాడు. దీనికి ఉదాహరణగా పి.వి. – బండారు రాం ప్రసాద్ గారి ఇంటర్వ్యూను చెప్పుకోవచ్చు.

ఆయన అందర్నీ అర్థం చేసుకుంటాడు. కానీ ఆయనను అర్థం చేసుకోవడం అందరికీ కష్టమే. ఇంతకుముందు చెప్పుకున్నట్లుగా ఆయనలో నిండుగా నిండి ఉన్న ఆలోచనలు, లక్షణాలు అన్నీ కూడా కేవలం ఆయన చేతల ద్వారా మాత్రమే మనం గ్రహించగలగాలి. వాటినుండి ఆయన ఆలోచనా సరళిని అర్థం చేసుకోవాలి. ఎందుకంటే బలం లేని ప్రభుత్వానికి బలమైన నాయకుడుగా అవతరించాడు. దశ –దిశలను మార్చాడు. ఆలోచనల మార్గాలను పరుగులు పెట్టించాడు. అలాంటి నిశ్శబ్ద ఆలోచనా శిలి. నిత్య చైతన్య స్ఫూర్తి గల మాలి. అద్భుత మనోభావ మౌన మాంత్రికుడు. భరతమాత కిరీట మణి భాసుర మానస సంపన్ను చక్రవర్తి. మాతృదేశ భక్తి వరేణ్య మూర్తి.







# కీ.శే.శ్రీ.బి.ఎన్.శాస్త్రిగారి స్మారకోపన్యాసం

మూసీసాహిత్య ధార వేదిక ద్వారా ప్రముఖ శాసన పరిశోధకులు కీ.శే.శ్రీ.బి.ఎన్.శాస్త్రిగారి జయంతిని పురస్కరించుని డిసెంబర్ 10వ తేదీ సాయంత్రం స్మారకోపన్యాసాన్ని అంతర్జాలంలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతిసంవత్సరం శాస్త్రిగారి పేరుమీద ప్రముఖ సాహిత్య, చారిత్రక పరిశోధకులకు అవార్డు ఇవ్వడం కూడా జరుగుతుండేది. కాని ఈ సంవత్సరం కోవిడ్ కారణంగా అవార్డు ప్రదాన సమావేశాన్ని ఏర్పాటుచేయకుండా స్మారకోపన్యాసాన్ని ఏర్పాటు చేసారు. గత సంవత్సరం శాస్త్రిగారి రచనలపై రెండురోజుల సదస్సును కూడా తెలంగాణ సాహిత్య అకాడమీ సహకారంతో నిర్వహించింది మూసీ సాహిత్య ధార.

ఈ సమావేశానికి ప్రధాన వక్తలుగా డా. ఈమని శివనాగిరెడ్డిగారు, డా.జి.బాలశ్రీనివాసమూర్తి గారు విచ్చేసినారు. వీరిలో ఒకరు శాస్త్రిగారికి ప్రత్యక్ష శిష్యులు కాగా, మరొక శాస్త్రిగారిని గురించి చక్కని మోనోగ్రాఫ్ రాసినవారు. వీరు శాస్త్రిగారి బహుముఖీన ప్రజ్ఞను కొత్తకోణాలలో ప్రసంగించి అందరిని ఆనందింపచేసారు. ఈ సమావేశానికంతటికి అధ్యక్షులుగా డా. శ్రీరంగచార్యగారు వ్యవహరించారు. వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, ప్రముఖ సాహితీ వేత్తలు, చరిత్రకారులు పరిశోధక విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ విజయవంతం చేసారు.

# తోడు (కథ)

**శీలం భద్రయ్య**, నల్లగొండ. ఫోన్ : 9885838288

**రాత్రి రెండు దాటింది. బయట వర్షం పడుతుంది.**

ఆటో సర్కారు దవాఖాన ముందాగింది. డెబ్బైయేళ్ళ రామలింగం రిక్షాలోంచి దిగిండు. రామలింగం చేతికి నల్లదారం కట్టి వుంది. బస్త సంచి కింద బెట్టిండు. కిందబెట్టిన బస్తసంచిలో ఒక సెద్దరు, చిన్న పళ్ళెం, సెంబు వుంది. ముఖంల నిద్రకాసిన గుర్తు కనబడుతుంది. రామలింగం తెల్లగా మాసిన గడ్డం, బట్టతల కాయతో ఉండు. పైన గుండీలూడి పోయినంగి, కింద దోతిని లుంగీలా వూశిపోకుండ, మొల్దారంతో జారకుండా కట్టుకుండు. మురికిగున్నయి బట్టలు. పెండ్లం విజయమ్మ మూసిన కండ్లు తెరుస్తల్లేదు. ఆటోదిగి పెండ్లాన్ని రెక్కపట్టి లేపి, చిన్నగా నడిపించుకుంట లోపలికి నడిసిండు.

దవాఖానలో షరిక చేసుకునే బల్లకాడకు బోయిండు. తెల్లదిర్సుల్ల వున్న నరసమ్మను షరిక జేసుకొమ్మని రెండుజేతుల మొక్కుతూ బతిమిలాడుతుండు. వాళ్ళు రామలింగం గోడు పట్టించుకుంటల్లేరు. పెండ్లాం విజయమ్మ మొఖంలో ఆకలి కంటే, ఎక్కువ సావుకలే కన్పడుతుంది. విజయమ్మకు నాలుక పిడ్స కట్టుకబోతున్నట్టుంది. దూపయితందని సైగ జేసింది. వెంటనే విజయమ్మను గోడకానించి నేలమీద కూసోబెట్టిండు. కనిపెట్టుకొని చూడని ఆల్లకు సెప్పి వయసు పైబడిన బారంతో ఆయాసంగా బయటకురికిండు. వాళ్ళు విజయమ్మను చూస్తుంద్రు. కాని వాళ్ళ సూపుల్ల జాలి లేదు. మానంత్వం లేని ఈసడింపు వుంది. ఆ పెద్దయనకు తెల్వని సమాజమా, కానీ చిన్న ఆశ. ముసలోడు ఈయేళ్ళప్పుడు యాడ పాలు పుట్టిచ్చుకొచ్చిండు' అంటుంది నర్సమ్మ. పాలు తాపితే విజయమ్మ తాగలేకపోతుంది. కాపిశ్కెడు తాగినట్టుంది. కండ్లు తేలేసింది, విజయమ్మను మాట్లాడించాలని చేయని ప్రయత్నం లేదు. అరికాలు, అరచెయి పట్టి రుద్దుతుండు. తలకొట్టుకుండు, బోరున ఏడుస్తుండు. **'ముసల్ది ప్రాణం ఇడిసింది పెద్దాయన'** అన్నానరెవరో. ఆ మాట బాయిలపడ్డట్టు ఇన్పడింది.

రామలింగంది నల్గొండ జిల్లా వల్లాల పక్కన జాలవారిగూడెం. అమ్మకు సొమ్ములు లేకున్నా అయ్యకు సొమ్మ వుంది. అది రామలింగం చిన్నగున్నప్పుడే అయ్యను కాటికి తోలుకబోతుంది. అమ్మ కూలి నాలికి పోయి సదివిస్తే తొమ్మిదాంక సదివిండు. ఆ తరువాత అమ్మ కూలి చేయలేకపోయింది. ఉంటనో సస్తనో బిడ్డా! మనుండంగ నీ పెండ్లి చూసి పోతనుకుంట, మేనమామ బిడ్డ విజయమ్మతో లగ్గం చేసింది. అమ్మ అన్న మాట నిలబెట్టుకుంది. పెండ్లయిన రెండేండ్లకు పచ్చవాతమొచ్చి మంచానపట్టి పోయింది. వూల్లె గుంట జాగ లేదు. తాదూర సందు లేదంటే మెడకో డోలన్నట్టయింది రామలింగం పరిస్థితి. దాంతో చదువు అటకెక్కింది.

ఊర్లె పనిలోనోళ్ళు చాలామంది తనకంటే ముందే పుట్టింద్రు. ఇగ లాభం లేదని, ఊరొదలితే బాగు పడతవని ఎవలో జెప్తే, పట్నం బాట పట్టిండు. పట్నమొచ్చి ఇరవయ్యేల్లయింది. వచ్చిన రాకడే గని మల్ల ఇంటిమొకం తిరిగి చూడలేదు.

మొదట తోలు చెప్పులు తయారుచేసే కార్ఖానాల పనికి కుదిరిండు. విజయమ్మ ఇగురం గల్లది. పట్నం సోకులను వంట బట్టించుకోలే. సంసారాన్ని గానిగెద్దులా మోస్తున్న పెనిమిటికి సన్నీళ్లకు ఏడి నీళ్ళన్నట్టు సంపాదనల తోడయ్యింది. ఇంటికాడ చేతి పనులతో నాలుగు రాళ్ళు సంపాయించి, ఆసరయింది. కాలం




కలిసొచ్చింది. వాళ్ళకు పట్టిందల్లా బంగారమయింది. పదేండ్లల్ల రాత మారి, పన్జేసిన కార్ఖానాను పైసలు బెట్టి కొన్నడు. ఇద్దరు బోయి ఇంట్లే నలుగురయ్యింద్రు. ఒక్క గదిలున్న సంసారం మూడు గదిలకు మారింది. కొతకాలానికి సంసారం బాడుగ ఇంటినుంచి సొంతిల్లుకి మారింది. తాను చదువుకోలేకపోయినని బిడ్డలకు గొప్ప చదువులే చెప్పించిండు.

ఆ కంపెన్ల రోజుకు మూడొందల జోళ్లు తయారయ్యేవి. కన్నతల్లి లెక్క ఏ ఆపదొచ్చినా కాపాడింది. కార్ఖానా నడిసినన్ని రోజులు సంసారం సాఫీగ సాగింది. ఇంట్ల అవసరాలు, పిల్లల సదువులు, చిన్న చిన్న సరదాలన్నీ తీరినయి. పిల్లలకని వందగజాల జాగ కొనేసింద్రు. దాని ధర పిల్లలతో బాటే పెరిగింది. కాని ఏం లాభం. దానితోబాటే ఖర్చులు పెరిగినయి. కాలం మారింది. కంపిన్ల లాభాలు తగ్గి నష్టాలు రాబట్టినయి. పన్జేసేటోల్లకు జీతాలు మిగుల్తలేవు. కొత్త రుసులు కోరేటోల్లకు తోలుచెప్పులు పాత చింతకాయ పచ్చడయింది. జనం తోలు చెప్పులకు మొగ్గు జూపుతల్లేరు. వాళ్ళ గాలి ప్లాస్టిక్ చెప్పుల మీదకి మళ్లింది. దాంతో వరుస నష్టాలతో కార్ఖానా మూసేయాల్సిన పరిస్థితి వచ్చింది. దానిమీద బతికే ఇరవయి కుటుంబాలు దిక్కు లేనియి అయినయి.

ఇల్లు కట్టి చూడు పెళ్లి చేసి సూడన్నట్టు, ఆడపిల్లల పెండ్లిళ్ళు, పేరంటాలయ్యేసరికి రామలింగానికి తాటిపరమైంది. ఉన్న ఆస్తులు, పైసలన్నీ కరిగిపోయినై. అమ్మేటప్పుడు ఆస్తులు మంచి ధర పలికినయి అల్లుండ్లలాగే.

చీకట్లో చిరుదివ్వెలాగ ఉన్న ఇంటికిప్పుడు ముహూర్తమొచ్చింది. బిడ్డలిద్దరు పిల్లలతో బతుకమ్మ పండుగకొచ్చింద్రు. పెద్దల్లుడు దసరారోజొచ్చిండు. చిన్నల్లుడు రాలె. వంట్లే బాగా లేకున్నా విజయమ్మ పొయ్యి వదల్లే. బిడ్డలిద్దరు చూసుకుంట ముచ్చట్లల్ల ఉంటరు కని, తల్లి మీద నెనరు చూపియ్యరు. విజయమ్మది తల్లి మనసు. ఆమెకు ఆ సంగతే పట్టదు. సాయంత్రం పొయ్యికాడ వున్న విజయమ్మ తానకు బిడ్డలిద్దరు చేరింద్రు. పనిచేయటానికి కాదు వాళ్ళ కోరిక జెప్పటాన్కి. చిన్నల్లుడు దుబాయికి, పెద్దల్లుడు వ్యాపారం జేయటాన్కి పైసలు కావాలని అమ్మను కాకా పడుతుంద్రు. విజయమ్మ బువ్వ తినేటపుడు ఆ ముచ్చట రామలింగంను అడిగింది. దానికి రామలింగం 'యాడతేను పైసలు'. ఇల్లు అమ్మమంది విజయమ్మ. ఆమె అంతే. నిస్వార్థం. బిడ్డలమీద ప్రేమ రెండూ ఎక్కువే. మనం ఇల్లమ్మి యాడుందామంటే, ఊల్లెకు బోదామంది. **"ఈ వయసులో వూల్లెకు బోయి ఏం జేస్తాం"** అంటే **"ఈ వయసులోనే మన కన్నతల్లిలాంటి వూరుకు బోయి బతుకుదామని"** ఒప్పించింది. ఈ యిల్లు రామలింగం పేరుమీదున్నా, ఇల్లులో సగం కష్టం విజయమ్మదే కాబట్టి ఇల్లు అమ్మి చెరింత యిచ్చి ఊరు జేరింద్రు.

ఊల్లె వున్న గూనపెంక మొత్తం ఇంటితో బాటు కూలింది. దాంట్లే సర్కారుచెట్లు మొలిసినయి. చేతిల మిగిల్న పైసలు పెట్టి దాన్ని సాపు చేయించి నాల్గురేకులు వేయిన్చుకుంద్రు. వయసు మీద పడ్డంక కాలం కలిసిరాలేదు పట్నానికి దూరమయినా కష్టాలు వదిలి బెట్టలే. పండుగ పండుగకు బిడ్డలు ఊరుకు వస్తుంద్రు. ఆరు నెలలుగా విజయమ్మకు సుస్తుగా ఉంది. ఊల్లె ఉన్న ఆరెంపి డాక్టరుకు చూపిస్తే పట్నంల చూపియ్యమని చెప్పిండు.

విజయమ్మను పట్నం దవాఖానకు తీసుకుబోతే గుండె గుబేల్మనే సంగతి జెప్పిండు. కేన్సరొచ్చింది. పైసలు బెడితే బాగయితదని చెప్పిండు. పైసలు లేవు. అడ్నుంచి సర్కారు దవాఖానకు బోయి మందులు తీసుకొని పొద్దూక ఇల్లు జేరింద్రు. విజయమ్మ దిగుట్ల దీపం ఎలిగిచ్చింది. కొద్దిసేపు ఎలిగి ఆరిపోయింది. నూనె అయిపోయినట్టుంది. ఇద్దరి మధ్య చీకటి మిగిలింది.

సర్కారు మందులు దొరికినప్పుడు వాడింద్రు. లేనప్పుడు ఊకుంద్రు. రోగానికేం తెల్సు పేదరికం. కొన్ని దినాలుగా విజయమ్మ ఆరోగ్యం బాలేదని వైద్యం కోసం పట్నంలున్న పెద్దబిడ్డ తానకు పోయింద్రు. బోరబండల పెద్దదానిల్లు. కష్టాలన్నీ ఒకేసారి చుట్టంలా వచ్చినట్టు, అల్లునికి యాపారంల వరుస నష్టాలు వచ్చినాయని బిడ్డ జెప్పింది. నడిజాము కాడొచ్చి నల్లుడు తాగొచ్చిండు. బిడ్డను తన కండ్లముందే గొడ్డును బాదినట్టు బాది, నానా మాటలంటుంటే ఇక ఆడ ఉండబుద్ధి కాక, ఆ మధ్యరాత్రే ఇంటినుంచి బయటి కొచ్చేసింద్రు. చానాసేపు రోడ్డుమీద పడిగాపుల గాసి ఒక రిక్షా పట్టుకొని సర్కారు దవాఖానకు బయల్దేరింద్రు.

రిక్షాలో కూర్చున్న రామలింగానికి గోటిచుట్టుపై రోకటి పోటులాగ మనసున బాదెక్కువయింది. భార్య అనారోగ్యంకు తోడు బిడ్డ బతుకిట్టయిందని యాజ్జన మొదలయింది. పెద్దబిడ్డ బాగా చదువుకునేది. వుజ్జోగం చేస్తనని అంటే వద్దని, బరువు తీర్తదని పెండ్లి జేసిన. అవసరంగా ఈ ఆశగొట్టు సన్నాసికిచ్చి దాని జీవితం ఆగం చేస్తినని కుమిలిపోతుండు అడిగినంత కట్నం యిచ్చి, అది సాలక ఇల్లు అమ్మి నా అల్లుడి ఆవకు బిడ్డ బలయిపోవడం తట్టుకోలేకపోతుండు. భార్య అదృష్టవంతురాలు. అల్లుడు బిడ్డను కొట్టింది చూడలె. మూసిన కన్ను తెరవలే. అప్పటికీ నాల్గురోజుల నుండి పచ్చి మంచి నీళ్ళు ముట్టుతలేదు. మనిషి దక్కుడు కష్టమేనని తెలిసినా, ఏదో అదృష్టం తనను కాపాడుతదని ఆశ కలిగింది రామలింగానికి. అయ్యలు సంపాదించిన ఆస్తులు లేకపాయె. అదుగు సరిగా లేకున్నా నోరు కట్టుకొని సంపాదించిన రొక్కం బిడ్డలకు సరిపోకపాయే' అని మనసులోనే దుఖిస్తుండు. ఎట్లనన్నా భార్యను కాపాడుకోవాలని తపన పడుతుండు. ఎందుకంటే కష్టమైన, సుఖమైన ఇన్నాళ్లు తనకు తోడున్న ప్రాణాన్ని వదలిపెట్టాలను కోవట్లేదు. తెల్లారింది. ఆసుపత్రిలో పీనిగల దగ్గర జనం గుమికూడింద్రు. లగ్గంల పట్టిన విజయమ్మ చేతిని రామలింగం వదలలేదు. విజయమ్మతో బాటే ఊపిరిడిసిండు.

# ఆంధ్రభాషా భూషణం - సమీక్ష

**డా. బాణాల భుజంగరెడ్డి,** హైదరాబాద్. ఫోన్ : **9493976813**







తెలుగు భాషకు తెలుగులో రాయబడిన తొలి వ్యాకరణం "ఆంధ్రభాషా భూషణం". కేతన దీన్ని పద్యాల్లో రాశాడు. ఈ గ్రంథం మొత్తం ఏకాశ్వాసమే. ఇందులో మొత్తం 191 పద్యాలున్నాయి. కేతన దీనిలో తాను చెప్పిన విషయాన్ని ఐదు భాగాలుగా విభజించాడు. అవి 1. సంజ్ఞ 2. సంధి 3. విభక్తి 4. సమాసం 5. క్రియ. అయితే ఈ విభాగాలను పరిచ్ఛేదాలని అనలేదు. ఒకే ఆశ్వాసంలో ఒక విషయం తరువాత మరొక విషయాన్ని రాస్తూ మొత్తం ఐదు విభాగాలుగా రాశాడు. ఈ "ఆంధ్రభాషాభూషణం" పైన కన్నడ వ్యాకరణాల ప్రభావం ఉన్నట్లు తెలుస్తుంది. కన్నడ భాషలోని నాగవర్మ "కర్ణాటక భాషాభూషణం" ప్రభావం ఉన్నట్లు కేతన తన వ్యాకరణ గ్రంథానికి "ఆంధ్రభాషాభూషణం" అనే పేరు పెట్టడాన్ని బట్టే స్పష్టమవుతున్నది. అయితే నాగవర్మ కర్ణాటక భాషాభూషణాన్ని సంస్కృత వ్యాకరణాల పద్ధతిలో సూత్రవృత్తుల్లో రాస్తే, కేతన తెలుగు పద్యాల్లో రాశాడు ధారణకు అనుకూలంగా ఉంటుందని. వీలైనంతవరకు సంస్కృత వ్యాకరణ పరిభాషను తక్కువగా వాడాడు. అచ్చులు, హల్లులు, సంధి, సమాసం, విభక్తి, వికల్పం లాంటి కొన్ని సంస్కృత వ్యాకరణ పారిభాషిక పదాలనే వాడాడు. కుఱుచ (హ్రస్వం), నిడుద (దీర్ఘం), జడ్డ (ద్విత్వం), అరబిందు (అరసున్న), నెఱబిందు (పూర్ణానుస్వారం), అడగు (లోపించు), ఉడుగు (లోపించు), తోసిపుచ్చు (ఆదేశం) వంటి అచ్చతెలుగు పదాలనే వాడాడు. కేతన వ్యాకరణంలో ఉన్న లాభదాయకమైన అంశాల్లో ఇది ఒకటి. పాణిని రచించిన "అష్టాధ్యాయి"ని గానీ, నన్నయ రచించాడని చెప్పబడుతున్న "ఆంధ్ర శబ్ద చింతామణి" ని గానీ విద్యార్థులు అర్థం చేసుకోవాలంటే వ్యాకరణ పారిభాషిక పదకోశంలోని వందలకొద్ది పదాలకు అర్థాలు తెలిసుండాలి. వీటిని అర్థం చేసుకోవడానికే చాలా శ్రమపడాలి. ఇక భాషావిశేషాలు తెలుసుకోవడం తరువాత సంగతి. కేతన వ్యాకరణంలో క్లిష్టత లేదు. సరళత దీని ముఖ్యలక్షణం. కేతన చేప్పిన వ్యాకరణాంశాలు విద్యార్థులకు సులభంగా అర్థమవుతాయి.

**కం. ఇల నొరుడు నీవు నేనును**
**నలిఁ జేసిన పనులు క్రియలు నానావచనం**
**బులు కాలత్రితయంబున**
**నలవడి యీ క్రియలు చెల్లు నభినవదండీ.**

ఇతరుడు (మూడోవ్యక్తి లేదా ఎక్కడోవున్న వ్యక్తి), నువ్వు, నేను చేసిన పనులు క్రియలు అని నిర్వచించాడు కేతన క్రియలను. రెండు వచనాల్లోనూ (ఏక,బహు), మూడు కాలాల్లోనూ (భూత, వర్తమాన, భవిష్యత్) ఈ క్రియలు ప్రవర్తిల్లుతాయని పై పద్యానికి అర్థం. ఇదే విషయాన్ని సంస్కృత వ్యాకరణ పద్ధతిలోనైతే ఉత్తమ పురుష (నేను, మేం), మధ్యమ పురుష (నువ్వు, మీరు), ప్రథమ పురుష (అతను, ఆమె, అది, వాళ్ళు, అవి) అని పురుష భేదాన్ని గురించి చెప్పాల్సి ఉంటుంది. ఈ మూడు పేర్ల మధ్య సాదృశ్యంగానీ, ఏకరూపత లేదు. ఇంగ్లీషులో లాగా 1st person, 2nd person, 3rd person అన్నట్లు కాకుండా మూడోవ్యక్తి "ప్రథమ పురుష" ఎట్లా అయ్యిందో ఎంతకీ అర్థం కాదు. ఇంకా నయం మూడోవ్యక్తిని "అధమ పురుష" అనలేదు.

**అనంతరంబ విభక్తులు జెప్పెద బ్రథమయు, ద్వితీయయుఁ, దృతీయయుఁ జతుర్థియుఁ బంచమియు, షష్ఠియు సప్తమియు సంబోధనంబన నెనిమిది తెఱంగుల విభజింపబడుటంజేసి విభక్తులనబరిగె. చేయువాడు బ్రథమయుఁ జేయంబడినది ద్వితీయయుఁ నుపకరణంబు తృతీయయుఁ జేయించుకొనువాడు చతుర్థియుఁ బాయుటకు నృట్టయినది పంచమియు, నొదయందు షష్ఠియు నునికిపట్టు సప్తమియు సమ్ముఖంబు సేయునది సంబోధనంబునగు.**

కర్త, కర్మ, కరణ, సంప్రదానం, అపాదానం, శేషం(షష్ఠి), అధికరణం అనే పారిభాషక పదాలు వాడకుండానే కేతన అన్ని కారక సంబంధాలను అత్యంత సులభంగా చెప్పాడు.

అష్టాధ్యాయిలోగానీ, ఆంధ్రశబ్ద చింతామణిలోగానీ సూత్రాలే (లక్షణాలే) ఉంటాయి గానీ ఉదాహరణలు (లక్ష్యాలు) ఉండవు. వాటిని వ్యాఖ్యాతలు, టీకాకర్తలు ఇస్తారు. కేతన అలాకాకుండా తానే సూత్రం చెప్పి తానే ఉదాహరణలు ఇచ్చాడు. కేతన సూత్రాలూ, ఉదాహరణలూ ఇచ్చిన పద్ధతి మూడు రకాలుగా ఉంది.

1. ఒక పద్యంలో సూత్రాలు, తరువాతి పద్యంలో ఉదాహరణలు ఇవ్వడం.

ఆ. ఇల్లు కల్లు ముల్లు పల్లును విల్లును
కన్ను మున్ను వెన్ను చన్ను నాగఁ
బరగు శబ్దములకుఁ బైహలాదులతోడ
నురుకు నపుడు జడ్డల దపఁ జెల్లు

కం. విలుకాఁడిలువడి గలుపని
ములుపొద పలువరుస లెస్స మునుగాల్చను
క్కులు గనుగొనలు వెనుప్రాప
లవడు నని చెప్పనివి యుదాహరణంబు

2. ఒకేపద్యంలో మెదటి సగం పద్యంలో సూత్రం, రెండోసగం పద్యంలో ఉదాహరణలు ఇవ్వడం.

తే. ఇల ముకారమునకు ద్వితమేని బిందు
పూర్వక బుకారమేనియుఁ బొసగియుండు
ఖగమన ఖగమ్మన ఖగంబనగ
ఋషమన ఋషమ్మన ఋషంబనగ -36

3. ఒకే పద్యంలో ప్రత్యయం, ఉదాహరణ పక్కపక్కన ఇవ్వడం.

పుటచేతనైన నొరుఁబం
పుట; చుటచేనైన నొరులఁ బుత్తెంచుట; చే
యుట యుటచే నగునని యా
పటుమతియగు నూత్న దండి ప్రకటము చేసెన్ - 149

పుట అనే ప్రత్యయం 'పంపుట' వంటి వాటికీ, 'చుట' అనే ప్రత్యయం "పుత్తెంచుట" వంటి క్రియలకూ, "యుట" అనే ప్రత్యయం "చేయుట" వంటి క్రియలకూ చేరుతాయని పై పద్యానికి అర్థం.

కేతన వ్యాకరణం రాసింది తన కాలం వరకు ఉన్న కావ్యభాషకు. ఆనాటి వాడుక భాషను కూడా గ్రామ్యభాష పేరుతో తన వ్యాకరణంలో రికార్డు చేశాడు. ఉదా:

"పంచాకుమయ్య, తోపించాకుమయ్య, వీ
టిదెచ్చుతారు, మమ్మూదలంచి,
యేగ గొంటూరమ్ము; యేదాలు, వోదాలు
మోసేటి వారాస సేసువారు,
వాడి విరాళితో, బాడిగ వోకుమీ,
యీడే కదా, మమ్ము యినుతి సేసె
పంపేరు, తెంపేరు, పాడేరు, సూసేరు,
యిందాము, కందాము, పొందు మిస్తి"

అటుకు దవ్వు వెగడు నషువలె నిషవలె
నాడ నీడ నేడ నచ్చ నిచ్చ
నోయ గాయ వేయకుండాడు బామ్మడు
గద్ద గుద్దునాగ గ్రామ్యమయ్యె (26)

ఆనాటి కావ్యభాషను వ్యాకరించడంలో కేతనది వర్ణనాత్మభాషా విశ్లేషణ దృష్టే తప్ప చారిత్రక విశ్లేషణ దృష్టికాదని చెప్పవచ్చు.

కం. తెలుగున కెంచెమ్ములు మును
గల వాక్యము లరుణకాంతి గావించును గెం
దలిరులు కెందమ్ములు నాఁ
జెలువుగఁ జెంగల్వలనఁగఁ జెందొవలనఁగన్ - 125

కెందలిరులు, కెందమ్ములు సమాసాల్లోని పూర్వపదం కెం-; చెంగల్వలు, చెందొవలు అనే సమాసాల్లోని పూర్వపదం చెం లలో కెం రూపం ప్రాచీనమైది. ఈ కెం- అనేది తరువాత కాలంలో తాలవీకరణ్యం చెంది చెం- గా మారింది. దీని రూపం మారినా అర్థం మారలేదు. కెం-చెం రెండింటికీ ఎరుపనే అర్థం. కెం- పూర్తి రూపం(కెంపు)బీ చెం- పూర్తి రూపం చెంపు/చెంబు. అయితే కేతన ఈ రెంటిలో ఏది ప్రాచీనమో చెప్పలేదు. తన కాలం నాటికి కావ్యాల్లో ఈ రెండు రూపాలు ఒకే అర్థంలో ప్రయోగంలో ఉన్నాయని మాత్రం చెప్పాడు. అలాగే రెండు, మూడు, నాలుగు అనే మాటల మీద ఇతర పదాలు చేరినప్పుడు అవి ఇరు-ము-నలు అని మారుతాయి. ము లమీద వచ్చే హల్లులు ద్విత్వాలవుతాయి (122వ పద్యం).

అయితే రెండు, మూడు, నాలుగు అనే రూపాలకంటె ఇరువది, ముప్పది, నలువది సమాసాల్లోని ఇరు-ము-న లు ప్రాచీనమైనవి. ఇరు, ఇరండు అనేది తరువాత కాలంలో రెండుగా మారింది.

కేతన తాను వర్ణనాత్మక పద్ధతిలో తన కాలం నాటివరకు ఉన్న భాషను వ్యాకరించినా తాను చెప్పిందే సమగ్రమనీ, తాను చెప్పిందే సరైనదనీ భావించలేదు. ఒక ఊరికి వెళ్ళడానికి అనేక మార్గాలున్నా మనం ఏదో ఒక మార్గాన్ని అనుసరించినట్లు ఆంధ్రభాషను అనేక పద్ధతుల్లో విశ్లేషించే అవకాశం ఉన్నా తాను ఒక మార్గంలో /పద్ధతిలో విశ్లేషిస్తున్నానని చెప్పాడు.

"కంచి నెల్లూరు మతి యోరుగల్ల యోధ్య
యను పురంబులపై గంగ కరుగు మనిన
పగిది నొకత్రోవఁ జూపెద; బహుపథంబు
లాంధ్ర భాషకుఁ గలవని యరసికొనుడు" -13

తెలుగు సంస్కృత భాషా జన్యం కాదనీ, ద్రావిడ భాషా జన్యమనీ ఫ్రాన్సిస్ వైట్ ఎల్లిస్, రాబర్ట్ కాల్డ్ వెల్ 19వ శతాబ్దంలో ప్రకటించిన విషయాన్ని కేతన 13వ శతాబ్దంలోనే కొంత గ్రహించాడు. తెలుగు భాష సొంత అస్తిత్వాన్ని ఆ కాలంలోనే స్పష్టంగా చెప్పాడు.

"తల్లి సంస్కృతంబె యెల్ల భాషలకును
దానివలనఁ గొంత గానఁబడియెఁ ;

**కొంత తాన కలిగె; నంతయునేకమై**
**తెనుఁగు బాస నాగ వినుతి కెక్కె" -14**

తెలుగు భాషలోని పదజాలాన్ని ఐదు రకాలుగా వర్గీకరించాడు. అవి:

**"తత్సమంబు నాఁగఁ దద్భవంబన నచ్చ**
**తెనుఁగు నాఁగ మఱియు దేశ్యమనగ**
**గ్రామ్య భాష నాఁగఁ గలవైదు తెఱగులు" -19**

వనము, ధనము, పురుషుడు, అబల లాంటి పదాలు తత్సమాలనీ; లచ్చి, విప్పచ్చుడు (బీభత్సుడు), అగ్గువ, దెస, బాస మొదలైనవి తద్భవాలనీ; తల, నెల, గుడి, మడి, ఊరు, పేరు లాంటివి అచ్చతెలుగులనీ; తెమ్మెరలు, ఎలమావి, తెలిగన్ను, కొన్నన, రేతేడు, వాలుగంటి లాంటివి దేశ్యంపు తెలుగులనీ; పంచాకుమయ్య, తోపించాకుమయ్య లాంటివి గ్రామ్యపదాలనీ వర్గీకరించి వీటిలో తత్సమం తప్ప మిగిలిన నాల్గింటినీ అచ్చతెనుగులంటారు ప్రజలు అని అన్నాడు.

ఈ ఐదు రకాల తెలుగు మాటలకూ నిర్వచనాలు ఇవ్వలేదు. ఉదాహరణలు మాత్రం ఇచ్చాడు. గ్రామ్యపదాలుగా కేతన పేర్కొన్నవి దేశి పదాలు కావా? అన్న సందేహం వస్తుంది ఇక్కడ.

**"మొదలి పదము తుది వర్ణము**
**వదలక పైపదము మొదలి వర్ణముతోడం**
**గదియఁగ సంధులునాఁదగు" -43**

మొదలి పదము తుది అచ్చు అనిగానీ, హల్లు అని గానీ అనకుండా తుది వర్ణము అనడం ద్వారా అచ్సంధినీ, హల్సంధినీ కలిపి చెప్పాడు కేతన. (చిన్నయసూరి కేవలం పూర్వ పర స్వరములకు జరిగే సంధిని మాత్రమే పేర్కొన్నాడు)

తెలుగు సమాసాల గురించి చెప్పే సందర్భంలో, సమాసాలకు కర్మధారయం, తత్పురుషం, ద్విగువు, బహువ్రీహి, ద్వంద్వం అనే పేర్లు పెట్టకుండా పూర్వపదార్థ ప్రధాన సమాసాలు, ఉత్తర పదార్థ ప్రధాన సమాసాలు, అన్యపద పదార్థ ప్రధాన సమాసాలు, ఉభయ పదార్థ ప్రధాన సమాసాలు అని అనడం వల్ల ఈ సమాసాలను అర్థం చేసుకోవడం తేలికైంది.

**1. పూర్వ పదార్థ ప్రధాన సమాసాలు :** పెడతల, క్రేగన్నులు, నడురేయి, ఎడకాలు.

**2. ఉత్తర పదార్థ ప్రధాన సమాసాలు :** చలిగాడ్పు, నల్లగలువలు, వలవంతలు, తెలదమ్మి, ఎలమావిమోక (ఇవి పూర్వపదార్థ ప్రధాన సమాసాలే గాని ఉత్తర పదార్థ ప్రధానాలు కావు) తత్పురుష సమాసాలకు కేతన ఉదాహరణలు ఇవ్వలేదు.

**3. అన్య పదార్థ ప్రధాన సమాసాలు :** చలివెలుగు, వేడివెలుగు, పులుగుపడగ, నలువ, మచ్చెకంటి, అలరువిల్తుడు, వాతివాడి, చేతలాడి.

**4. ఉభయ పదార్థ ప్రధాన సమాసాలు :** తల్లిదండ్రులు, అన్నదమ్ములు, కూడుక్కారలు, ఆలుబిడ్డలు, ఎద్దుబండ్లు, బంటుతేడులు, ఆటపాటలు.

సుకవులు వాడినవి దుష్ట సమాసాలైనా అవి చెల్లుబాటవుతాయని కఱకంఠుడు, వాడిమయూకములు, వేడిపయోధారలు, వింజామరలు, మూడస్త్రములు అనే వాటిని పేర్కొన్నాడు.

ఇక క్రియల విభాగంలో భూత, వర్తమాన, భవిష్యత్కాలిక క్రియారూపాలను పేర్కొన్నాడుగాని తద్ధర్మకాల బోధక క్రియారూపాలను ప్రస్తావించలేదు కేతన. క్రియలను నిర్వచించే సందర్భంలో

**"ఇల నొరుడు నీవు నేనును**
**నలిఁ జేసిన పనులు క్రియలు"** అని అన్నాడుగాని, క్రియలు పనులనే కాదు స్థితినీ, అస్తిత్వాన్నికూడా తెలుపుతాయని చెప్పలేదు.

**దును, దరు - (ప్ర. పు)**
**దు, దువు, దరు - (మ. పు)**
**దను, దము - (ఉ. పు)** లను వర్తమాన కాలబోధక క్రియా ప్రత్యయాలుగా పేర్కొని,

**అడిగెదు, అడిగెదరు - (ప్ర,పు)**
**అడిగెదు, అడిగెదవు, అడిగెదరు - (మ.పు)**
**అడిగెదను, అడిగెదము - (ఉ.పు)** అనేవాటిని ఉదాహరణలుగా ఇచ్చాడు (143వ పద్యం). అయితే పైన పేర్కొన్నవి వర్తమాన కాలబోధక క్రియాప్రత్యయాలు కావు. తద్ధర్మ కాలబోధక క్రియా ప్రత్యయాలు.

క్రియా పరిచ్ఛేదంలోనే వాక్యనిర్మాణానికి సంబంధించిన కొన్ని నియమాలను చెప్పాడు కేతన. ముఖ్యంగా కర్త, క్రియల మధ్య ఉండే అన్వయ నియమాలను (Noun-Verb agreement rules) ఉదాహరణలతో సహా చెప్పాడు. కర్త ఏకవచనంలో ఉంటే, క్రియారూపం కూడా ఏకవచనంలోనే ఉండడం, కర్త బహువచనంలో ఉంటే క్రియారూపం బహువచనంలో ఉండడం ఆధునిక తెలుగు భాషా లక్షణం. కాని ప్రాచీన తెలుగులో (కేతన కాలంనాటి కావ్య భాషలో), నామం (కర్త) ఏకవచనంలో ఉన్నా, బహువచనంలో ఉన్నా, ఆ నామం గనక స్థావర, తిర్యక్కులకు (చెట్లు, రాళ్ళు, పశువులు, పక్షులు) చెందినవైతే క్రియారూపం ఏకవచనంలోనే ఉంటుంది. దేవ, మానవులకు చెందిన నామాలైతే(కర్తలైతే) అవి ఏకవచనంలో ఉంటే క్రియారూపం ఏకవచనంలోనూ, బహువచనమైతే క్రియారూపం బహువచనంలోనూ ఉంటుందని చెప్పి ఈ క్రింది ఉదాహరణలు ఇచ్చాడు.

**శిల కదలె – శిలలు కదిలె**

**పులి కతిచె – పులులు కతిచె**

**బోటి చనియె – బోటులు చనిరి,**

**ముని యలరె – మునులు అలరిరి.**

కేతన క్త్వార్థక ప్రయోగ సంశ్లిష్ట వాక్యనిర్మాణ నియమాన్ని కూడా చెప్పాడు. ఒకే కర్త రెండు పనులు చేసినప్పుడు ముందు చేసిన పనిని తెలిపే క్రియ 'ఇ'త్వాంతం అవుతుందన్నాడు. చెయ్యబోయే పనిని తెలిపే క్రియ 'అన్' అంతం అవుతుందన్నాడు. ముందు చెయ్యని పనిని తెలిపే క్రియ 'కా' అంతం అవుతుందన్నాడు (156వ పద్యం)

**దీనికి ఉదాహరణలు**

1. **ఆడబోయి చూచి యలిగె (క్త్వార్థక క్రియ)**
2. **పెట్టక త్రోచె (వ్యతిరేక క్త్వార్థక క్రియ)**
3. **కుడవనేగె (కుడువు+అన్+ఏగె) (తుమున్నర్థక క్రియ) (157వ పద్యం)**

కేతన సంయుక్త వాక్య క్రియా నిర్మాణ నియమాలను కూడా తెలిపాడు. ఆంధ్రకవులు చాలా మాటలకు కలిపి ఒకే క్రియ పెట్టేటపుడు ఆ క్రియను వాక్యం చివరగానీ, మొదట కానీ, ఒక్కొక్క దానికి విడిగా కానీ పెడతారు. కాని, మధ్యలో మాత్రం పెట్టరని చెప్పాడు. (185వ పద్యం)

**ఉదాహరణలు :**

**కరి అరిగెను, తురగ మరిగెను. (రెండు సామాన్య వాక్యాలు)**

**కరియున్, దురగంబునరిగెను (సంయుక్త వాక్యం)**

**వాక్యం చివర్లో క్రియ**

**అరిగెన్ కరియును దురగము (సంయుక్త వాక్యం)**

**వాక్యాదిలో క్రియ**

**కరి అరిగెన్ దురగము (అనే విధంగా క్రియను కవులు వాడరు) అని చెప్పాడు. (186వ పద్యం)**

ఒకే ప్రత్యయం ఎన్ని అర్థాల్లో ప్రయోగించబడుతుందో తెలిపిన కేతన సునిశిత పరిశీలన దృష్టి ఆశ్చర్యం కలిగిస్తుంది ఈ కింది ఉదాహరణలు చూస్తే.

అభ్యర్థన / ప్రార్థన, ప్రశ్న, సంశయం, నిశ్చయం, తెగడటం అనే అర్థాల్లో 'ఏ' అనే ప్రత్యయం వస్తుంది.

**ఉదాహరణలు**

1. పోవే (ప్రార్థన) (పోవా అని ఆధునిక తెలుగు)
2. వానలు గలవే (ప్రశ్న) (వానలు గలవా? అని ఆధునిక తెలుగు )
3. నీవే నను బిలిచితిపుడు (సంశయం) (నీవేనా నన్ను ఇప్పుడు పిలిచింది)
4. నియతుండితడే (నిశ్చయం) (నియమంకలవాడు ఇతనే)
5. నీవు పొలియవే (తెగడటం) (నువ్వు చావవే)
6. అమృతమో తావును విషమో యనగ (సందేహం) (అమృతమో విషమో తాగుతాడు)

**వీటికి కావ్యప్రయోగాలు**

1. కారే రాజుల్, రాజ్యముల్ గలుగవే (ప్రశ్న) (పోతన)
2. రావే వరద కావవే ఈశ్వరా (ప్రార్థన) (పోతన)
3. నీవే తప్పు యితః పరంబెరుగ (నిశ్చయం) (పోతన)
4. ఎక్కడవాడొ యక్షతనయేందు... (సందేహం) మనుచరిత్ర (పెద్దన)

కేతన వ్యాకరణంలో కొన్ని లోపాలు కూడా ఉన్నాయి.అన్ని వ్యాకరణాలలాగే కేతన వ్యాకరణం కూడ సమగ్రమైనది కాదు.

ఉదా: తన కాలం నాటికి కావ్యభాషలో ఉన్న విభక్తులనన్నిటిని ఇవ్వలేదు. **"నన్నయ భాషలో కనబడుతున్న గుఱించి, మెయి, పొంటె, తదర్థము, కొలెన్, కంటె, న వంటి ప్రత్యయములను వదిలిపెట్ట బడినవి, కావున కేతన ఇచ్చిన ప్రణాళిక అసంపూర్ణమైనదేనని విశదమగు చున్నది"** (శివకుమార్ 2005: 180)

కేతన తన వ్యాకరణంలోనే తో, తోడ, మెయిన్ అనే విభక్తులను వాడాడు.

**తోడ**

సుతుడు దక్కరి**తోడ**ఁదాఁజుట్టమయ్యె (62వ పద్యం)

బరగు శబ్దములకుఁ బైహలాదుల**తోడ**

నదుకు నపుడు జడ్డలడపఁజెల్లు (120 వ పద్యం)

**మెయిన్**

మును సుకవీంద్రులు గృతులన్

బనిఁగొని రచియించినట్టి పరిపాటి **మెయిన్**

**తో**

బలికితిని బలికితి మనగ

నలఘుమతీ వరుస**తో** నుదాహరణల్.

కేతన 'చేసి' అనే భూతకాలిక అసమాపక క్రియను 'వల్ల' అనే అర్థంలో విభక్తిగా వాడాడు. ఉదా:

1. "ఎనిమిది తెఱంగుల విభజింప బడుటం **జేసి** విభక్తు లనబరిగె". (67వ వచనం)

2. "మొదలి పదంబు విభక్తులఁ బుచ్చి మీది పదంబులతోడ

సమ్యక్సం సక్తంబు లగుటం జేసి సమాసంబులయ్యె. (109 వ వచనం)

– కై, యొక్క అనే విభక్తులను పేర్కొన్నా, వాటికి ఎక్కడా ఉదాహరణలు ఇవ్వలేదు.

**ఆదులు స్వరములు నచ్చులు**
**కాదులొగి వ్యంజనములు హల్లులనగా**
**మేదిని నెల్లడఁ జెల్లును**
**కాదులనైదైదు కూర్వనగు వర్గంబుల్" -16**

అనే పద్యంలో ఆ మెదలైనవి అచ్చులు అన్నాడు గాని తెలుగులో మొత్తం ఎన్ని అచ్చులున్నాయో? ఏ యే అచ్చులున్నాయో? చెప్పలేదు.

**ఆఱుసమాసము** లిరువది
యాఅంతము లాఱుసంధు లవ్యయములు పె
క్కాఱింట సగము రీతులు
నాఱింటికి నొక్కడెక్కుడౌను విభక్తుల్" -18

అని సమాసాలు ఆరు విధాలని చెప్పిన కేతన సమాస పరిచ్ఛేదం ప్రారంభంలో సమాసములు **"పూర్వ పదార్థ ప్రధానంబును, నుత్తర పదార్థ ప్రధానంబును, నుభయపదార్థ ప్రధానంబుననఁ జతుర్విధంబులె వర్తిల్లును".** అని ప్రణాళికనుంచి వైదొలిగాడు. ఈ విషయాన్ని అయినవోలు ఉషాదేవిగారు మొదటి సారిగా గుర్తించారు (ఉషాదేవి 2014:141 )

ఈ పద్యంలో పేర్కొన్న మూడు రీతులను ఆయన ఎక్కడా ప్రస్తావించలేదు.

**"నాఱింటికి నొక్కడెక్కుడౌను విభక్తుల్ "** అని 7విభక్తులను చెప్పిన కేతన విభాగం ప్రారంభంలో, సంబోధనముతో కలిపి ఎనిమిది రకాలుగా విభజించాడు. **"ఇరువది యాఅంతములు"** అన్నాడు గాని ఇవి ఏ అంతములో, వేటికి చేరుతాయో స్పష్టం చెయ్యలేదు.

– సర్వనామాలన్నింటినీ పేర్కోనలేదు. కొన్నింటిని మాత్రమే పేర్కొన్నాడు.

– తన కాలం నాటికి తెలుగులో అనేక తత్సమపదాలూ, సమాసాలూ కావ్యాల్లో ప్రయోగించబడినా సంస్కృత సంధి విధానాలను ప్రస్తావించలేదు. పై విధంగా ఆంధ్ర భాషాభూషణంలో కొన్ని లోపాలున్నా, ఇది తరువాత వచ్చిన పద్యాంధ్ర వ్యాకరణా లన్నిటికీ ఒరవడిగా నిలిచిందనడంలో సందేహం లేదు.

**ఉపయుక్త గ్రంథాలు :**


✳ ఉషాదేవి, అయినవోలు. జూన్ 2014. మూల ఘటిక కేతన ఆంధ్ర భాషా భూషణం. హైదరాబాదు: ఎమెస్కో బుక్స్

✳ నరసయ్య, సంగనభట్ల. 2009. "పద్యాంధ్ర వ్యాకరణాలు– నూతన వక్తవ్యాంశాలు". తెలుగు వ్యాకరణాలు – పునస్సమీక్ష. రేమిల్ల వేంకట రామకష్ణశాస్త్రి (సంపా). హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయం.

✳ సీతారామయ్య, ఎం.వి. 2007. ప్రాచీన కన్నడ వ్యాకరణాలు. జె. సదానందం. (తెలుగు అనువాదకుడు). కుప్పం: ద్రావిడ విశ్వవిద్యాలయం

✳ శివకుమార్, హరి. మే 1973. కేతన. వరంగల్ : శ్రీకృష్ణ ప్రచురణలు.

✳ సూరయ్య, దేవినేని. 1953. ఆంధ్ర భాషా భూషణం : దివ్య ప్రభా వివరణ సహితము. తెనాలి : కళా కృష్ణుల కావ్యమాల – 3


## ఆకలి పురుగు

కన్నవారికి, అయినవారికి బరువై
భారం దించుకోవాలనుకున్నప్పుడు
విసిరి వేసిన పసి పువ్వులం
ఆధారం లేని చెట్టు కొమ్మలం
ఆకలైనా, దప్పికైనా
అలమటించే అభాగ్యులం
తోడు లేక, నిలువ నీడ లేక
చలి, ఎండ, వాననక
సంచార జీవనం చేస్తున్నాం
చెత్త కుప్పలే మాకు స్వర్గధామాలు
ప్రయాణించే రహదారులే పట్టు పరుపులు
మిగిలిన విస్తరులే మాకు నైవేద్యాలు
చిరిగిన దుస్తులే అలంకారాలు
అనునిత్యం ఆకలిపురుగు తొలుస్తుంటే
మృత్యువు గంట మోగిస్తుంటే
అభివృద్ధి చెందిన నాగరికత
ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం
అభయం ఇస్తుందా? ఆకలి తీరుస్తుందా?
అనాథలుగా, అన్నార్తులుగా మారిన
అంధకారమై జీవితాలకి వెలుగునిస్తుందా...?


**శ్రీతరం బింగి శ్రీకాంత్**

**వనపర్తి, ఫోన్ : 7893613015**

# భారత మాత

అబలలమా కాదు కాదు సబలలమే మేము
అని గద్దిస్తూ, గర్జిస్తూ గడస్తున్న కాలంలో
గనులల్లో, మడులల్లో గార్డ్సు డ్యూటీలల్లో
టీచర్సు, డాక్టర్సు నర్సు, లాయర్లలో
మేటైనది ధీటైనది
సాటైనది మహిళయని
పోటీపడి పోటీపడి నానా తంటాలుపడి
పురుషులతో సమమంటే
బతుకుబండి నడుపుతారు

లోకానికి శోకానికి భీకర సవాళ్ళు విసిరి
అవి నెరవేరే సమయాన్నే
పొరబడి పోతుంటారు



నవతరమని అంటారు
యువ భారతమంటారు
ఆదిశక్తిమంటారు
అంతలోనే కుంగుతారు

విద్యార్థి, పసిపాప గృహిణి, జవ్వని, అవ్వా
ఎందుకని ఎందుకని మీపై మీకే కోపం
ఎందుకని ఎందుకని మీకే మీపై శాపం
ఉరితాళ్ళు, బావినీళ్ళు
నిప్పుకళిక విషద్రవం
ఇవేనా ఇవేనా ఇవేనా ఇంకివేనా??
మీ సబలత్వపు సంతకాలు
ఇవేనా యింకివేనా
ఇవేనా యివేనా ఇవేనా యికాగవా!
మీ అబలత్వపు ఆనవాళ్ళు
ఆత్మహత్య మరణాలు

**కుశ్నపల్లి సురేశ్**

**పరిశోధక విద్యార్థి, ఉ.వి.వి. ఫోన్ : 9701407211**

# ఎముకల గూడుకు విశ్రాంతినిచ్చే రాతిరి

బాధతో బరువెక్కిన గుండెకు చీకటి అలుముకుని
కళ్ళ వెంట కార్చే కన్నీళ్ళకే తెలుసు నిశి సాన్నిధ్యం
లేచిన మొదలు రాతిరి దాకా
అలుపెరుగని ఎముకల గూడుకు విశ్రాంతినిచ్చేది నిశి వేళనే
అలిసిన కళ్ళు సొలసి నిదురించాలని
రాతిరి కోసం ఎదురుచూస్తూ
వెన్నెల వెలుగులో హాయిగా కునుకు తీసి
రేపటి ప్రయాణానికి కావలసిన సత్తువనిస్తుంది రాతిరి
ఆలుమగల అలకలకు రాతిరి చీకటి
మరుగున పడేసి రసకిరణాల నిషా మేనిని ఒక్కటి చేయును
చీకటి బాగోతాలను తనలో మిళితం చేసుకుని
కంటికి కానరాకుండా కాపాడుతుంది రాతిరి
అతివల మాన ప్రాణాలు రాతిరిని చూసి
కంటనీరు రక్తమై కారుతుంది నిశిలా
ఏ రక్కసుడు ఆవహిస్తాడో అని
ముసలితనానికి, ఆకలిమంటలకు
రాతిరి, పగలు తేడా ఏముంది
కంటికి కునుకురాని రాతిరి పగలే కదా!!



**కాల్లై కవిత సుభాష్,**

**కామారెడ్డి, ఫోన్ : 6281950150**

తెలుగు బోధన – నైపుణ్యాలు

# 1. తెలుగు భాష ఎక్కడ? ఎలా?.....

**డా. వై. రెడ్డి శ్యామల,** ఆచార్యులు, నిఘంటు నిర్మాణశాఖ, పొ.తె.వి.విద్యాలయం, ఫోన్ : 9849697688

ఏ అంశాన్నైనా బోధించేటప్పుడు ప్రధానంగా కావలసినవి పాఠ్య సామగ్రి, బోధన పద్ధతులు, ఉపాధ్యాయులకు శిక్షణ. అయితే భాషా బోధనలో మరొకటి ప్రధానాంశంగా ఉంటుంది. అదే విద్యార్థి నేపథ్యం.

తెలుగుభాషను బోధించేటప్పుడు పరిశీలనలో తీసుకోవలసిన అంశాలను చర్చించేముందు తెలుగు బోధన ఎక్కడ జరుగుతున్నది. అక్కడ ఉన్న విద్యార్థుల నేపథ్యం ఎలా ఉంది? అనేదానిని అర్థం చేసుకోవాలి.

తెలుగు బోధన వివిధ స్థాయిలలో జరుగుతుంది. ఒకటవ తరగతి నుండి విశ్వ విద్యాలయాలలో పిహెచ్.డి. పరిశోధనల స్థాయి వరకు వ్యవస్థీకృతమైంది. పాఠశాలకు ముందుస్థాయి అంటే బిడ్డ పుట్టినప్పటి నుండి ఇల్లు, పరిసరాల కేంద్రంగా కూడా భాష బోధించబడుతుంది. అంటే మనిషి మిగిలిన జీవన నైపుణ్యాలు, నడవడం, తినడం ఎలా అయితే నేర్చుకుంటాడో భాషా నైపుణ్యాలను కూడా అలానే అలవరచుకుంటాడు. దీనికి ఇంటిలోని వ్యక్తులు, సమాజంలోని వ్యక్తులు ఆ బిడ్డను భాష (మాట్లాడుతూ) ద్వారా సమాజంలో కలుపుకుంటారు. అలాగే పిహెచ్.డి. పట్టా పొందిన తరువాత కూడ ఆ వ్యక్తి భాషను నేర్చుకుంటూనే ఉంటాడు. అప్పుడే తనకు ఎదురయ్యే అనేక సవాళ్ళను భాష ద్వారా (కొత్త పదజాలం నేర్చుకుంటూ) వ్యక్తీకరిస్తూ సమాజంలో మనుగడ సాగిస్తాడు. దీనికి సంజ్ఞలభాష (Sign Language) కూడ మినహాయింపు కాదు.

అంటే భాషను నేర్చుకోవడం ఒక నిరంతర ప్రక్రియ. అలాగయితే మరి పాఠశాలల్లో విద్యా సంస్థలలో భాష నేర్పడం, నేర్చుకోవడం అనే విధానం ఎందుకు? ఈ ప్రశ్నకు భాషను గురించి, భాషా నైపుణ్యాల గురించి మాట్లాడుకోవాలి. భాష ధ్వని ప్రధానమైనది. ధ్వనిరూపంలో మనం పలికే భాష – భాషకు ప్రధానమైన రూపం.

కాలక్రమంలో భాషలకు లిఖిత రూపం కూడ ఏర్పడింది. (లిపి లేనంతమాత్రాన భాషలకు న్యూనత అన్నది ఉండదు). దీనితో భాషా నైపుణ్యాలను నాలుగు రకాలుగా విభజించారు.

1. భాషణం 2. శ్రవణం
3. పఠనం 4. లేఖనం.

భాషలోని మొదటి రెండు నైపుణ్యాలు పుట్టినప్పటి నుండి శిశువు అలవరచుకుంటాడు. మిగిలిన రెండు నైపుణ్యాలను విద్యా వ్యవస్థల ద్వారా అభ్యసిస్తాడు.




సాధారణంగా మాతృభాష (ఇంటిలో వ్యవహారంలో ఉన్న భాష) పరిసర భాష (ఇంటి బయట వ్యవహారంలో ఉన్న భాష), పాఠశాల భాష (విద్యావ్యవస్థలోని భాష) ఒక్కటే అయినప్పుడు ఆ భాషను బోధించే విధానం, ఈ మూడింటిలో మార్పులు ఉన్నట్లయితే బోధించే విధానంలో మనకు ప్రధానం అవుతాడు.

ఆధునిక భాషా బోధన విధానం ఉపాధ్యాయ కేంద్రితం నుండి విద్యార్థి కేంద్రితంగా మారుతున్నది. భాషా బోధనలో విద్యార్థి నేపథ్యం ప్రధానాంశంగా మారుతున్నది. దీనిని మనం అర్థం చేసుకోవాలి. నాకున్న శిక్షణ, నా దగ్గరున్న పాఠ్యసామగ్రి, నాకు తెలిసిన బోధన పద్ధతులు .. అనేదానిని నిరంతరం సమీక్షించుకోవాల్సిన తరుణం ఇది.

విద్యార్థిని ఎలా అంచనా వేయాలి? తెలుగు బోధన జరుగుతున్న వివిధ సన్నివేశాలను పరిశీలిస్తే విద్యార్థి నేపథ్యాన్ని అంచనా వేయవచ్చు. తెలుగు బోధన తెలుగు రాష్ట్రాలలో, సరిహద్దు రాష్ట్రాలలో, సరిహద్దులో లేని రాష్ట్రాలలో బోధనలో ఉంది. అలాగే ఆసియా ఖండంలోనే కాక వివిధ దేశాలలో కూడ తెలుగు బోధనలో ఉంది. ఆ సన్నివేశాలను స్థూలంగా పరిచయం చేసుకుందాం!

### తెలుగు రాష్ట్రాలలో తెలుగు బోధన

వయస్సు ప్రాతిపదికగా తీసుకున్నట్లయితే తెలుగు 3–6 సంవత్సరాల పిల్లలకు పాఠశాలలో బోధన ప్రారంభించడం. రెండవది వయోజన విద్యగా తెలుగును బోధించడం. వయోజనులకు భాషలోని భాషణ, శ్రవణ నైపుణ్యాలు పూర్తిస్థాయిలో అలవడి ఉంటాయి. వారికి మనం పఠన, లేఖన నైపుణ్యాలను నేర్పితే సరిపోతుంది. అయితే వీరికి మరే భాషలో కూడా రాయడం, చదవడం రాదు అన్న గుర్తింపు కలిగి ఉండాలి. అలా కాకుండా మరో రాష్ట్రం నుంచి లేదా పాఠశాల స్థాయిలో తెలుగును చదవక పోవడం వలన తెలుగును పెద్దయ్యాక వివిధ కారణాల (ఉద్యోగం, వృత్తి, వ్యాపారం, అభిరుచి) వలన తెలుగు నేర్చుకుంటారు. వారికి వేరే భాషల్లో చదవడం, రాయడం

వచ్చి ఉంటుంది. వీరికి తెలుగు బోధించే సందర్భంలో దానిని కొంతమేర ఉపయోగించవచ్చు. వారి ఇతర భాషా ప్రావీణ్యం ఉప కరిస్తుంది. ఇది ఒక సందర్భం. ఓపెన్ యూనివర్శిటీలలో వయోజనులు చేరి కోర్సులను అభ్యసించడం మరో సందర్భం.

విద్యావ్యవస్థలో తెలుగును బోధించడం గురించి పరిశీలిద్దాం. మనకు ***రాష్ట్రం, సిబిసియస్, ఐసియస్ఇ, ఓపెన్ స్కూల్స్*** వ్యవస్థ ప్రధానమైనవి. తెలుగు రాష్ట్రాలు ఏర్పాటు చేసిన సిలబస్‌ను అనుసరించే పాఠశాలల్లో తెలుగు మాధ్యమం, ఆంగ్ల మాధ్యమం ఇంకా ఇతర (తమిళం, కన్నడ, ఉర్దూ, హిందీ మొ॥నవి) మాధ్యమాలు ఉన్నాయి. ఇక్కడ విద్యార్థుల వయస్సు ఇంచుమించు ఒకేవిధంగా ఉంటుంది. కానీ వారి మాతృభాషలను గుర్తించాలి. ఇక్కడ అదే ప్రధానాంశం.

తెలుగు మాధ్యమంలో చదివే విద్యార్థులలో అధిక శాతం తెలుగు మాతృభాషీయులే ఉంటారు. కానీ కొంత శాతమైనా ఇతరులు కూడా ఉండవచ్చు. దీనిని గుర్తించాలి. ఉదాహరణకు చాలాచోట్ల ఉర్దూ, తమిళం, కన్నడం, మాతృభాష గల విద్యార్థులు తెలుగు మాధ్యమంలో చదువుతుంటారు. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలు లేదా అల్పసంఖ్యగా ఉన్నచోట దీనికి అవకాశం ఉంటుంది.

ఇక మరొక సన్నివేశం ఉంది.

మన తెలుగు రాష్ట్రాలలో ఉన్న గిరిజన భాషలు మాట్లాడేవారు వీరికి ప్రత్యేకంగా పాఠశాల వ్యవస్థ లేదు. ఇటీవల వీరి కోసం రాజీవ్ విద్యామిషన్, గిరిజన సంక్షేమశాఖ తెలంగాణవారు ప్రాథమిక స్థాయిలో తెలుగులిపిలో వాచకాలను తయారు చేయించి, పాఠశాలలో బోధన ప్రారంభించారు. అయితే వీరు కూడ నిదానంగా తెలుగు మాధ్యమంలోకి చేరడానికి అనువుగా మలుస్తారు. ఈ విధానం లేనిచోట గిరిజన భాషలు (గోండి, కొలామి, కోయ, సవర, బంజారా, కుయి, కువి మొదలైనవి) మాట్లాడేవారు నేరుగా తెలుగు మాధ్యమంలోనే చేరుతుంటారు. ఇదొక సందర్భం. వీరు కూడ ఎక్కువగా రాష్ట్ర పాఠ్య ప్రణాళికలోనే చదువుతారు.

ఆంగ్ల మాధ్యమంలో రాష్ట్ర పాఠ్య ప్రణాళికలో పాఠశాల విద్య ఉంది. వీరు తెలుగును ద్వితీయ భాషగా నేర్చుతారు. ఇక్కడ కూడ విద్యార్థుల మాతృభాషలలో తేడాలు ఉంటాయి. తెలుగు మాతృభాషగా కలవారే కాక, ఇతరులు కూడ తెలుగును ఒక భాషగా నేర్చుకోవచ్చు. ఇక్కడ ముఖ్యమైన విద్యార్థులకు మాతృభాష తెలుగే అయినా, వారి విషయ అభ్యసనం అంతా ఆంగ్లం ద్వారా సాగుతుంది. వీరికి నేపథ్యంలో తెలుగు మాట్లాడటం వినగలగడం వస్తుంది. వాక్య నిర్మాణంలో తప్పులు చేయకపోవచ్చు కానీ, పదజాలంపై తక్కువ పట్టు ఉండే అవకాశం ఉంటుంది. వీరికి రాయడం, చదవడం, పదజాలం నేర్పవలసి ఉంటుంది. వివిధ రంగాలలో (Domains) వాడేందుకు తగినంత పదజాలం ఉండదు. ఇది ముఖ్యంగా గుర్తించాలి.

తెలుగు, ఇంగ్లీషు కాకుండా ఇక్కడ ఉర్దూ, హిందీ, కన్నడ, తమిళ మాధ్యమ పాఠశాలలు కూడ ఉన్నాయి. వీరికి తెలుగును తృతీయ భాషగా బోధిస్తారు. మళ్లీ ఇది తప్పనిసరిగా ఉన్న పాఠశాలలు, ఐచ్ఛికంగా ఉన్న పాఠశాలలు ఉన్నాయి.

తెలంగాణ ప్రభుత్వం 5 స్థాయిల తెలుగు వాచకాలను తయారు చేసి, 10వ తరగతిలోపు తెలుగేతరులు తెలుగు భాషను తప్పనిసరిగా చదవాలనే నిబంధనను ఏర్పరచింది.

ఇక పాఠశాలలో ఉండే మరో పా.ప్ర. విధానం సిబిసియస్. కేంద్ర సంస్థననుసరించి విద్యాబోధన ఉంటుంది. ఇక్కడ భాషా విధానం వేరు. ప్రాంతీయ భాషలను బోధించడం పూర్తిగా ఐచ్ఛికం. అయినా ఈ విద్యా విధానం కూడా తెలుగు బోధన జరుగుతున్నది. ఒకటి నుండి పది వరకు వివిధ స్థాయిలలో బోధన ఉంది.

ఐసియస్‌సి పాఠ్య ప్రణాళికననుసరించి తెలుగును ఒక తప్పనిసరి భాషగా ఎంచుకొని పరీక్ష రాసే అవకాశం ఉంది. ఇక్కడ తెలుగు బోధన జరుగుతున్నది. అయితే ఎక్కువ శాతం తెలుగు మాతృ భాషీయులే ఈ భాషను ఎంచుకుంటారు. వివిధ కారణాల వలన పాఠశాల విద్యను ప్రత్యక్షంగా వెళ్లి నేర్చుకొనే అవకాశం లేని పిల్లల కోసం ఉన్న వ్యవస్థ ఓపెన్ స్కూల్స్. తెలుగు రాష్ట్రాలలో తెలుగు మాధ్యమంలో ఉంది. తెలుగును ప్రత్యేకంగా ఒక భాషగా కూడా అధ్యయనం చేస్తారు. ఇది ఒక సన్నివేశం. అయితే విద్యార్థులు ఎక్కువ శాతం తెలుగు మాతృభాషీయులే!

ఇటీవల అంతర్జాతీయ స్థాయి విద్యా విధానాలను అనుసరించే పాఠశాలలు కూడ ఉన్నాయి. వీటిలో ఐజిసిఎస్ ఈ విధానంలోని పాఠశాలల్లో కొన్ని తెలుగును 9వ తరగతి వరకు బోధిస్తున్నాయి. వీరికి 4–5 తరగతుల వరకు మాంటిస్సోరి విధానంలో తెలుగు నేర్పబడుతుంది. ఈ పాఠశాలల్లో కూడా ఎక్కువ శాతం తెలుగువారే తెలుగును ఎంపిక చేసుకుంటూ ఉంటారు.

### సరిహద్దు రాష్ట్రాలలో.....

తెలుగు రాష్ట్రాల సరిహద్దు రాష్ట్రాలలో అనేకమంది నివాస తెలుగువారు ఉన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు వలన వారు ఇతర రాష్ట్రాలకు మారారు. కానీ వారి మాతృభాషలో విద్యను అభ్యసించే అవకాశాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయి. అంటే తెలుగు రాష్ట్రాలలో కన్నడ, మరాఠీ, తమిళ మాధ్యమాలు ఉన్న విధంగానే ఈ రాష్ట్రాలలో కూడా తెలుగు మాధ్యమ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల మాతృభాష తప్పనిసరిగా తెలుగే అయి ఉంటుంది. అయితే వీరి పరిసర భాష మాత్రం వేరే

ఉండవచ్చు. ఈ పాఠశాలల్లో కొన్ని రాష్ట్రాలవారే సిలబస్‌ను వాచకాలను తయారు చేసుకుంటుండగా, కొన్ని రాష్ట్రాలలో తెలుగు రాష్ట్ర ప్రభుత్వ వాచకాలను ఉపయోగిస్తున్నాయి. అలాగే ఒక సబ్జెక్ట్‌గా చదివే అవకాశం ఉన్న పాఠశాలలు ఉన్నాయి.

**ఇతర రాష్ట్రాలలో....**

వివిధ కారణాల వలన తెలుగు ప్రజలు పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, ముంబాయి (నగరం) ఇటా నగర్ వంటి ప్రాంతాలలో తెలుగు బోధన ఉంది. ఖరగ్‌పూర్ వంటిచోట్ల తెలుగు మాధ్యమిక పాఠశాలలు ఉండగా, ఢిల్లీ వంటిచోట్ల తెలుగు తృతీయభాషగా బోధించే సందర్భం ఉన్నది. అండమాన్ నికోబార్ దీవులలో కూడ తెలుగు బోధించే పాఠశాలలు ఉన్నాయి.

**తృతీయ భాషగా....**

త్రిభాషా సూత్రాన్ని అనుసరించి కొన్ని దక్షిణాది రాష్ట్రాలు హిందీని నేర్చుకుంటున్నట్లు, కొన్ని ఉత్తరాది రాష్ట్రాలు దక్షిణాది భాషలను బోధిస్తున్నాయి. ఇలా బోధించే రాష్ట్రాలలో హర్యానా రాష్ట్రం తెలుగును కూడా తృతీయభాషగా అమలు చేస్తున్నది. అక్కడ కొన్ని పాఠశాలల్లో తెలుగును బోధిస్తున్నారు. ఈ సన్నివేశంలో ఉపాధ్యాయుడు, విద్యార్థి పరిసరాలు అన్నీ తెలుగేతర భాష అయి ఉంటుంది. ఇదొక సందర్భం.

**అంతర్జాతీయ క్షేత్రంలో...**

ప్రపంచం వ్యాప్తంగా అనేక దేశాలలో తెలుగు ప్రజలు ఉన్నారు. వీరు వివిధ కాలాలలో వివిధ కారణాలతో ఆయా దేశాలకు వెళ్ళడం, స్థిరపడడం జరిగింది, జరుగుతూ ఉంది.

తెలుగు ప్రజలు ఇతర దేశాలకు వెళ్లిన కాలాన్ని మూడు రకాలుగా విభజించవచ్చు. 1. బ్రిటీష్ వారికి పూర్వం భారతీయులు (తెలుగువారు కూడ) వ్యాపారం లేదా ధర్మం వ్యాప్తిలో భాగంగా పడమటి ఆసియా, దక్షిణ తూర్పు ఆసియా, ఆఫ్రికా ప్రాంతాలకు వెళ్ళి స్థిరపడ్డారు.

రెండవ వలస బ్రిటిష్‌వారి కాలంలో ఉద్యోగం, అధికారుల ఒత్తిడితో కార్మికులుగా వ్యవసాయ కూలీలుగా మారిషస్, దక్షిణాఫ్రికా, ఫిజి, మలేషియా, బర్మా వంటి దేశాలకు వెళ్ళారు. స్వాతంత్ర్యానంతరం వృత్తులు, ఉద్యోగాల కోసం ఉద్యోగులను కార్మికులుగా కుటుంబాలతో కలిసి యుఎస్ఎ, యుకె, ఆస్ట్రేలియా, పడమటి ఆసియా, గల్ఫ్ దేవాలకు వలసలుగా వెళ్లారు. దీనితో ఆయా దేశాలలో ఉంటూనే తమ భాషా సంస్కృతులపై ఉన్న గౌరవం, అభిమానం ఆదరణలతో తమ వారసత్వ సంపదను నిలుపుకునే ప్రయత్నంలో భాగంగా తెలుగు భాషను బోధించడం, అభ్యసించడం చేస్తున్నారు.




**మలేషియాలో :** మలేషియాలో తెలుగువారు బ్రిటిష్ కాలంలో 'తోట బడు'ల ద్వారా తెలుగు నేర్చుకునేవారు. ఇప్పుడు "పీపుల్స్ ఓన్ లాంగ్వేజ్" విధానం క్రింద ఇతర భాషా మాధ్యమ పాఠశాలల్లో 15మంది తెలుగు విద్యార్థులు ఉంటే వారికి తెలుగు తరగతులు నిర్వహించవచ్చు. ప్రస్తుతం మలయాళం, చీనా, తమిళ పాఠశాలల్లో తెలుగు భాష బోధించబడుతున్నది.

ఇదికాక మలేషియా తెలుగు సంఘం వారాంతాలలో తెలుగు తరగతులు నిర్వహిస్తున్నది. దీనికి వస్తున్న విద్యార్థులకు తెలుగు, తమిళం మాతృభాషగా ఉంటుంది. మలేషియాలో ఒకే ఇంటిలో తెలుగు, తమిళం, మలయాళం మాట్లాడే తల్లిదండ్రులు, అవ్వా తాతలు ఉండడం సర్వ సాధారణం. కనుక ఎక్కువగా తెలుగు భాష తల్లి / తండ్రి భాష అయి ఉన్నవారు తమిళం తల్లి / తండ్రి భాష అయి ఉన్నవారు ఉంటారు. కొందరికి ఇంటిలో తెలుగు వాతావరణం ఉంటుంది. కొందరికి ఉండదు. అక్కడ ఉన్న విద్యార్థులకు 'భిన్నభాషలు' అనే అంశంపై సదవగాహన ఉంటుంది. సాంస్కృతిక కార్యక్రమాలలో తెలుగు భాష వాడకం కనిపిస్తుంది. వంటావార్పులో తెలుగు పదాలుంటాయి. పాఠశాలలో ఐచ్ఛికంగా తెలుగు ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆ విద్యార్థులు తెలుగు నేర్చుకుంటున్నారు. ఇది 1786లో తెలుగువారు వెళ్ళినప్పటినుండి ఇప్పటివరకు కొనసాగుతున్న తెలుగు దుస్థితి. ఈ నేపథ్యాన్ని అవగాహన చేసుకొని మలేషియా తెలుగు సంఘం తెలుగు భాషను నాలుగు స్థాయిలలో ప్రాథమిక, మధ్యమ, ప్రవీణ, విశారద అని తెలుగు విశ్వ విద్యాలయంతో కలిసి పరీక్షలు నిర్వహిస్తున్నది. మనం గుర్తించవలసింది వీరి భాష పూర్తిగా కళింగ మాండలికంలో ఉంటుంది. వివాహపత్రికలు కూడా తెలుగులో ఉంటాయి.

**మారిషస్‌లో :** మారిషస్‌లో తెలుగు పరిస్థితి కొంత భిన్నంగా ఉంది. అక్కడి వారికి మాతృభాషతో సంబంధాలు పూర్తిగా తెగిపోవడం వలన, అది చిన్న దేశం కావటం వలన వారి భాషా స్థితి భిన్నంగా ఉంది. వీరు కూడా బ్రిటిష్ ప్రభుత్వంలో కార్మికులుగా, వ్యవసాయ కూలీలుగా వచ్చినవారు. ఇక్కడి ప్రభుత్వం "పూర్వీకులభాష"ల అభివృద్ధికి ప్రత్యేకంగా తోడ్పడుతుంది. ఇక్కడి తెలుగుభాషా సంఘాలకు కూడా ప్రభుత్వం నిధులు ఇస్తూ ఉంటుంది.

ఇక్కడి పాఠశాలల్లో 1వ తరగతి నుంచి గ్రాడ్యుయేషన్ వరకు తెలుగు చదవవచ్చు. ఎం.ఏ. తెలుగు కూడా ఇటీవల ప్రారంభించారు. మారిషస్ ఓపెన్ యూనివర్శిటీ ద్వారా పిహెచ్.డి. (తెలుగు) చేసే అవకాశం కూడా ఉంది.

రెండు శతాబ్దాల వీరి వలస జీవితం ప్రథమాంతం నరక తుల్యమైంది. అయినా వారు తమ మాతృభాషలను కాపాడుకున్నారు. 80 పాఠశాలల్లో తెలుగు భాష బోధన ఉంది. ఇప్పుడు 30 సంవత్సరాలకు తక్కువ వయస్సున్నవారికి కొంత తెలుగుభాషపై పట్టు తక్కువగా ఉంటోంది. కానీ ఆపైవారు తెలుగును కళింగాంధ్ర యాసలో చక్కగా మాట్లాడుతున్నారు. ప్రస్తుతం వీరి మాతృభాష ఫ్రెంచ్ క్రియోల్‌గా మారింది. అయితే పూర్వీకుల భాషగా తెలుగు గుర్తింపు పొంది ఉన్నది.

విద్యార్థుల మాతృభాష ఫ్రెంచిక్రియోల్. తల్లి / తండ్రిల పూర్వీకుల భాష తెలుగు / తమిళం / హిందీ / మరాఠీ/ క్రియోల్ ఉండవచ్చు. భిన్నభాషలు ఇంటి వాతావరణంలో ఉంటుంది. సాంస్కృతిక వారసత్వంలో భాగంగా వీరు తెలుగును బలంగా నేర్చుకోవాలనే ఆకాంక్ష ఉంటుంది.

**సౌత్ ఆఫ్రికాలో :** బ్రిటిష్‌వారి పరిపాలనలో సౌత్ ఆఫ్రికాకు కొనిపోబడిన భారతీయులలో తెలుగువారు కూడా ఉన్నారు. భారతీయ భాషలైన తెలుగు, తమిళం, గుజరాతీలకు కాన్స్టిట్యూషనల్ ప్రొటెక్షన్ ఇచ్చారు. ఇంగ్లీషు / జులు / ఆఫ్రికన్స్ భాషలతో పాటు భారతీయ భాషలలో కూడ భారతీయ నేపథ్యం ఉన్నవారికి ప్రవేశం ఉంటుంది. ఇప్పుడిప్పుడు సౌతాఫ్రికా తెలుగు సంఘం వారు తెలుగు తరగతులు వారాంతాలలో నిర్వహిస్తున్నారు.

ఇంకా బర్మా మయన్‌మార్, ఫిలిప్పీన్స్, శ్రీలంక దేశాలలో కూడ తెలుగు వారసత్వం కలవారున్నారు. మొత్తంగా ఈ దేశాలలో తెలుగువారిని కలిపి ఉంచుతున్న ప్రధానాంశాలు మూడు. 1. తెలుగువారి దేవాలయాలు 2. తెలుగువారి పండుగలు 3. తెలుగువారి భాష. వీరంతరూ తమ భాషా సంస్కృతుల పట్ల ఆదరాభిమానాలను పారంపర్యతను కలిగి ఉన్నారు.

**ఆధునికయుగంలో :** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత (అంతకుముందు కొంతమంది) వృత్తి ఉద్యోగాల కోసం బయటి ప్రపంచానికి వెళ్ళి స్థిరపడుతున్నారు. ఈ ప్రస్థానం ప్రధానంగా యు.కె., యు.ఎస్.ఏ., కెనడా, ఆస్ట్రేలియా, పశ్చిమ ఆసియా, గల్ఫ్ దేశాలకు సాగింది. కానీ ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక దేశాలలో తెలుగువారున్నారు. తెలుగు సంఘాలు ఉన్నాయి. డెన్మార్క్, జపాన్ వంటి దేశాలలో కూడ తెలుగు సంఘాలున్నాయి. నాకున్న సమాచారం ప్రకారం యూరప్‌లో 16 సంఘాలు, మిడిల్ ఈస్ట్ – వెస్ట్ ఏషియాలో 6 సంఘాలు, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లలో 3 సంఘాలు, ఆసియాలో 11 సంఘాలు, ఆఫ్రికాలో రెండు సంఘాలు, అమెరికాలో 42 సంఘాలు ఉన్నాయి.

ఈ సంఘాల వారి లక్ష్యాలలో తెలుగువారి భాషా సంస్కృతుల పరిరక్షణ ప్రధానాంశంగా కనిపిస్తుంది. అమెరికాలోని సిలికానాంధ్ర మన బడి ద్వారా తెలుగు విశ్వవిద్యాలయంతో కలిసి పని చేస్తున్నది. వీరు భాష, సంగీతం, నృత్య కళలను బోధిస్తున్నారు.

ఈ దేశాలలోని విద్యార్థుల మాతృభాష ప్రధానంగా తెలుగు. అయితే పరిసర భాష, పాఠశాల భాష వేరైనందు వీరికి తెలుగు ఇంటి భాష స్థాయిలోనే ఉంటుంది. తల్లిదండ్రులతో నిత్యావసరాలను వ్యక్తీకరించే స్థాయిలో వీరి భాషా సామర్థ్యం ఉంటుంది. కొన్నిసార్లు ఇంకా తక్కువ కూడా ఉండవచ్చు.

**విదేశీ విశ్వవిద్యాలయాలలో తెలుగు బోధన :** పైన తెలుగు మూలాలు ఉన్నవారుగా, ఇతరుల కోసం కూడా తెలుగు బోధన జరుగుతున్నది. తెలుగు భాషను వివిధ అవసరాలకు (పరిశోధన, పాలన, వాణిజ్యం, విద్య, సాంస్కృతిక, సాహిత్యం) నేర్చుకోవడానికి ఆసక్తి చూపే అక్కడి విద్యార్థుల కోసం కొన్ని విశ్వవిద్యాలయాలు తెలుగు బోధన కార్యక్రమాలు చేపట్టాయి. వాటిలో విస్కాన్సిన్, పెన్సిల్వేనియా, చికాగో, బర్క్లీ, హిబ్రూ విశ్వ విద్యాలయాలు కొన్ని. వీటిలో ప్రారంభ కోర్సులు, ఇంటర్మీడియట్ కోర్సులు ఉన్నాయి. "ఎడ్యుకేషన్ ఎబ్రాడ్ ప్రోగ్రాం"లో భాగంగా తెలుగుభాషను అందిస్తున్నాయి. ఆ విద్యార్థులు తెలుగు రాష్ట్రాలకు వచ్చి తెలుగు నేర్చుకుంటున్నారు. ఫ్రాన్స్‌లో Institute National, Das Language set Civilization Orientalsలో తెలుగు విభాగం ఉంది. ఇక్కడ ప్రారంభ కోర్సులు ఉన్నాయి.

ఇక్కడ చదివే తెలుగు విద్యార్థులు తెలుగును విదేశీభాష స్థాయిలో నేర్చుకుంటారు. ఇక ఆన్‌లైన్ ద్వారా కొందరు తెలుగును బోధించ డానికి ప్రయత్నిస్తూ కోర్సులను రూపొందించారు. వీటిని యూట్యూబ్ లలో కూడా చూడవచ్చు.

తెలుగుభాష రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ క్షేత్రాలలో ఎన్నిరకాల వైవిధ్యాలలో బోధింపబడుతుందో పరిచయం చేయడానికి ప్రయత్నించాను. విద్యార్థుల భాషా నేపథ్యాన్ని అంచనా వేయడం ద్వారా వారి భాషా సామర్థ్యాన్ని బోధనలో అనుసరించాల్సిన పద్ధతులను గురించి ఎంపిక చేసుకోవలసి ఉంటుంది. విద్యార్థిని కేంద్రంగా తీసుకొని తెలుగు బోధన సందర్భాన్ని సమీక్షించుకోవలసి ఉంటుంది.

కె. విశ్వనాథ్ చలన చిత్రాలు - సామాజిక అవలోకనం - 9

# కాలం మారింది

**టి. లక్ష్మీనారాయణ,** తెలుగు పరిశోధక విద్యార్థి, ఉస్మానియా విశ్వవిద్యాలయం. ఫోన్ : 9704829254

కళాతపస్వి గారి "కె. విశ్వనాథ్ చలన చిత్రాలు సామాజిక అవలోకనం" నందు ఈ మాసం చర్చించబోయే చిత్రం "కాలం మారింది". ఈ చిత్రం 1972 నవంబర్ 26 నాడు విడుదలైంది. ఈ చిత్రం 163 ని.ల నిడివితో నిర్మించబడింది. ఈ చిత్రం ప్రధానంగా నాటి నుండి నేటిదాకా ఎప్పటిదాకా కొనసాగుతుందో కూడా తెలీని ఒక సామాజిక సమస్య లేదా సామాజిక రుగ్మతను ఆధారంగా చేసుకుని నిర్మించబడింది. దీనిలోని అంశం సర్వకాలీన, సార్వజనీనమైంది, 'అంటరాని తనం – కులవ్యవస్థ'. నిజానికి కుల వ్యవస్థ అనే అంశం గురించి ఎప్పుడు మాట్లాడినా, ఎక్కడ మాట్లాడినా, ఎందరు పోరాడినా నేటికినీ మన సమాజాల్లో అంతం కాకుండా మిగిలిపోయిన ఒక దుర్విషయం. అలాంటి అంశాన్ని 1970 ల కాలంలో కథాంశంగా ఎన్నుకుని నిర్మిచడం మామూలు విషయం ఏం కాదు. కారణం మన స్వభావాల్లో, ఆలోచనల్లో అల్లుకుపోయిన విషయాలకు విరుద్ధంగా ఒక కొత్త విషయాన్ని చూపించాలని ప్రయత్నించడం ఎప్పుడైనా సాహసమే.

ఇక కథ విషయానికి వస్తే లక్ష్మీపతి(గుమ్మడి)- అన్నపూర్ణ (అంజలీ దేవి) లు అన్యోన్యమైన దంపతులు. గ్రామంలో ఉన్నత కులం, హోదాలో హుందాగా బతుకుతున్నవారు. లక్ష్మీపతి చెల్లి తాయారు, బావ శేషావతారం (సాక్షి రంగారావు). ఇక లక్ష్మీపతి వద్ద పాలేరుగా పనిచేసే అంటరాని కులానికి చెందిన వ్యక్తి కోటేశ్వర్ (రావు గోపాల్రావు). యజమానికి నమ్మిన బంటు, రాజభక్తి గల వ్యక్తి. భార్య చనిపోవడంతో పసిపాపను పోషిస్తూ లక్ష్మీపతి పొలం వద్ద పనిచేసేవాడు కోటేశ్వర్. ఒకరోజు రాత్రి పొలం వద్ద ఉన్న ధాన్యాన్ని దోచుకోవడానికి వచ్చిన దొంగలను చూసి అడ్డగించబోయిన కోటేశ్వర్ దురదృష్టవశాత్తు దొంగలకు, తనకు మధ్య జరిగిన తోపులాటలో హతమార్చబడతాడు. ఆ సంఘటనతో పసిపాప పరిస్థితిని చూసి చలించిపోయిన లక్ష్మీపతి ఆ పాపను తెచ్చి తన పాపతో పాటు పెంచుకోవాలని నిర్ణయించుకుంటాడు, కానీ దానికి ముందు ఆ పాప కులం గూర్చి సంఘర్షణకు లోనవుతాడు. కారణం సమాజం తన నిర్ణయాన్ని ఎలా స్వీకరిస్తుందో తెలుసు కనుక. ఆ పాపను ఇంట్లో పెంచడానికి ముందు భార్య అంగీకరించకపోయినా భర్త పట్ల ఉన్న గౌరవంతో కాస్త అయిష్టంగానే ఒప్పుకుంటుంది. ఆ విషయాన్ని తాయారు దంపతులు పూర్తిగా వ్యతిరేకిస్తారు అంతేకాక ఆ పాపను అమ్మేసే విఫల ప్రయత్నం కూడా చేస్తారు. చివరకు బంధువులు, ఇరుగు పొరుగు వారి సూటిపోటి మాటలను భరించలేక లక్ష్మీపతి తన కుటుంబాన్ని పట్టణానికి మారుస్తాడు. తన కూతురు



గీతతో పాటుగా ఆ పాపను శాంతి పేరుతో స్వంత కూతురిలాగే పెంచుతాడు.

ప్రధాన కథానాయకుడి పాత్ర పేరు శ్రీనివాస్ (శోభన్ బాబు). శ్రీనివాస్ చిన్నతనంలోనే తల్లి చనిపోవడంతో అమ్మమ్మ (సూర్యకాంతం) పెంపకంలో అతి గారాబంగా పెరిగిన మనుమడు. శ్రీనివాస్ చలాకీ కుర్రాడు, అంతకు మించి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఆదర్శమైన, విశాలమైన భావాలతో జీవించే యువకుడు. దానికి ఉదాహరణగా కాలేజీలో స్టేజి షోలో భాగంగా వచ్చే పాట. ఆ పాటలోని ఉద్దేశ్యం ఏమిటంటే ఏ మహానుభావుడు వారి విగ్రహాలను వీధుల్లో పెట్టమని గాని, వీధులకు వారి పేర్లు పెట్టమని కోరుకోలేదు, వారి ఆదర్శాలను, సిద్ధాంతాలను అనుకరిస్తే సమాజం సంక్షేమంగా ఉంటుందని కోరుకున్నారంతే అనే విషయాన్ని చెప్తూ ఉంటుంది. ఆ ప్రదర్శన తర్వాత శ్రీనివాస్ ప్రదర్శనలో చెప్పిన అంశాన్ని ఎం.ఎల్. ఏ. ఏకాంబరేశ్వర రావ్ (అల్లు రామలింగయ్య) సమర్థిస్తాడు. ఇక లక్ష్మీపతి సోదరి తాయారు దంపతుల కుమారుడు కృష్ణ (చంద్రమోహన్). పట్టణంలో చదువు పేరుతో సరదాగా గడిపేస్తుంటాడు. అతడి తండ్రి శేషావతారం (సాక్షి రంగారావు) గ్రామంలో వైద్యం చేస్తూ నెలనెలా డబ్బులు అరకొరగా పంపిస్తూ ఉంటాడు. శేషావతారం పెద్ద పిసినారి, డబ్బే ప్రధానం అనే మూసలో బతికే మనిషి.

శ్రీనివాస్ అమ్మమ్మ పూర్తి సంప్రదాయవాది. ఎంతగా అంటే మనుమడు స్టేజీషో లో భాగంగా హరిజనుడి పాత్ర ధరించానని చెప్తే సాయంకాలం అని కూడా చూడకుండా స్నానం చేశాకే ఇంట్లోకి రమ్మని వాదించే మనిషి. లక్ష్మీపతి ఎవ్వరు చెప్పిన వినకుండా

అంటరాని అమ్మాయిని పెంచుకుంటున్నాడన్న కోపంతో సోదరి తాయారు మాటలు, బంధాన్ని చాలా సంవత్సరాలుగా దూరం చేసుకుని ఉంటుంది. కానీ ఎంతైనా రక్తసంబంధం అవ్వడం చేత ఎక్కడో ఆ ప్రేమ వదులుకోలేకపోతుంది, మరోవైపు తన ఆత్మాభిమానం తనను అన్నయ్యతో మాట్లాడనీయకుండా, వెళ్లనీయకుండా ఆపుతూ ఉంటుంది. అయినా ప్రతి సంవత్సరం లక్ష్మీపతి తన జన్మదినాన తన చెల్లికి కొత్త వస్త్రాలు పంపుతూ ఉంటాడు. కాని తను ఆశించినట్లు తన సోదరి నుండి ఏ చిన్న మాట కూడా పలకరింపుగా ఉండదు. మరోవైపు తాయారు ఆరోగ్యం క్షీణించి ఉంటుంది. చనిపోయేలోగా ఒక్కసారైనా తన అన్నయ్యను చూడకపోతానా అని ఆశపడ్తుంది. తన చెల్లి ఆరోగ్యం క్షీణించిందని తెలిసిన లక్ష్మీపతి తనను కలవడానికి తన ఇంటికి బయల్దేరతాడు. కానీ ఇంటిబయట ఉన్న చాదస్తవాదుల కారణంగా ఇంట్లోకి వెళ్లకుండా అడ్డగింపబడతాడు. చనిపోయే క్షణాల ముందు కిటికీలో నుండి తన అన్నయ్యను చూస్తుంది తాయారు. ఆ తర్వాతి క్షణాల్లోనే మరణిస్తుంది.

తన మనుమడికి వివాహం చేసే ప్రయత్నాలు చేస్తున్న శ్రీనివాస్ అమ్మమ్మకు ఏకాంబరేశ్వరరావ్ చలవతో లక్ష్మీపతి పెద్ద కూతురు గీతను పెళ్లి సంబంధం చూసే అవకాశం లభిస్తుంది. కానీ గీతకు శ్రీనివాస్ వట్టి దద్దోజనంలా, అమాయకుడిలా కనిపిస్తాడు. మొత్తంగా తనకు ఆ సంబంధం నచ్చదు. అదే సమయంలో శ్రీనివాస్‌ను, గీతను గీత చెల్లి అయిన శాంతి కలిపే ప్రయత్నం చేస్తుంది. ఆ ప్రయత్నంలో శ్రీనివాస్ గీతను ప్రేమిస్తాడు, ఆమెను కూడా తన ప్రేమను ఒప్పుకునేలా చేస్తాడు. అదే విషయాన్ని అమ్మమ్మకు చెప్పడంతో, ఆమె శాంతి తండ్రి లక్ష్మీపతితో విషయం చెప్తుంది. ఆ విషయం లక్ష్మీపతి దంపతులకు సమ్మతమే అయినా శాంతి కులం గూర్చి కంగారు పడతారు. లక్ష్మీపతి నిజాయితీపరుడు అవ్వడంచే నిజాన్ని దాచలేక శ్రీనివాస్ అమ్మమ్మతో శాంతి కులం ప్రస్తావిస్తాడు. అది తెలియగానే ఆమె చిటపటలాడుతుంది. తన మనుమడు కులం తక్కువ అమ్మాయితో తిరిగాడన్న కారణంగా ఒక మాంత్రికున్ని తెచ్చి ఇల్లు శుద్ధి చేయాలని భావిస్తుంది. అదే అవకాశంగా భావించిన మాంత్రికుడు ఆమెతో డబ్బులు బాగా వసూలు చేయాలనీ అనుకుంటాడు.

ఇదే సమయంలో తాను అంటరానిదానను అనే విషయం తెలిసి శాంతి కృంగిపోతుంది. ఇన్నాళ్ల తన కుటుంబ అనుబంధాలను దూరం చేసుకోలేక తల్లడిల్లుతుంది. అదే సమయంలో శ్రీనివాస్ శాంతి కుల సంబంధ విషయాలు తెలిసినప్పటికీ వివాహం చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. దానిలో భాగంగానే శాంతిని తన ఇంటికి తీసుకెళ్తాడు. అప్పటిదాకా తన అమ్మమ్మ శాంతిని చూసి ఉండని కారణంగా శాంతిని తన ఇంట్లోనే పనిమనిషిగా లక్ష్మి పేరుతో ఉంచుతాడు. కాని లక్ష్మి మన కులం అమ్మాయే అని తన అమ్మతో అబద్ధం చెప్తాడు. ఇక శాంతి ఆ ఇంట్లో లక్ష్మి పేరుతో శ్రీనివాస్ అమ్మమ్మ చేత గుణవంతురాలు, జ్ఞానవంతురాలు అన్పించుకుంటుంది. ఇంకా చెప్పాలంటే తన మొహం చూడగానే తను మన కులం అమ్మాయి అనిపించిందిరా అని అమ్మమ్మ మనవడితో చెప్పేంతలా మంచి పేరు తెచ్చుకుంటుంది.

మరోవైపు కృష్ణ తనకు ఇంటి నుంచి వచ్చే డబ్బులు సరదాలకు, అద్దెలు కట్టడానికి సర్దలేక ఇబ్బంది పడుతూ ఉంటాడు. ఇంటి యజమాని నుండి తప్పించుకోడానికి స్త్రీ వేషం ధరించి అతడిని మోహంలో దించి అతడి నుండే డబ్బులు వసూలు చేస్తాడు. ఆ సన్నివేశాలు హాస్యభరితంగా ఉంటాయి. తన అప్పులు తీర్చడానికి ఎవరైనా దగ్గరి చుట్టాలు ఆ పట్టణంలోనే ఉంటే బాగుండు అని అనుకుంటూ ఉంటాడు కృష్ణ. అలాంటి సమయంలోనే గీత కృష్ణకు పరిచయం అవ్వడం, వారి చుట్టరికం గూర్చి చర్చించుకోవడం దానికి తోడు బావ, మరదలు అవ్వడం చేత ఇద్దరూ ప్రేమలో పడతారు. ఒకరోజు శేషావతారం పట్టణంలో కృష్ణ ఉంటున్న అద్దె ఇంటికి వస్తాడు. ఆ సందర్భంలో కృష్ణ తాను మరదలు గీతతో ప్రేమలో ఉన్నటువంటి విషయాన్ని తండ్రితో చెప్తాడు. దానికి శేషావతారం అంటరాని అమ్మాయితో పాటు పెరిగిన ఆ ఇంటి అమ్మాయిని నువ్వు వివాహం చేసుకోవడానికి నేను అంగీకరించను అంటాడు. ఆ మాటలకు నువ్వు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా తన వివాహం ఆమెతోనే అని వాదిస్తాడు కృష్ణ. ఆ తర్వాత శేషావతారం కులం తక్కువ అమ్మాయి అయిన శాంతి తన బావ లక్ష్మీపతి గారి ఇంట్లో నుండి వెళ్లిపోయిందనే విషయం తెలిసి చాలా సంవత్సరాల తర్వాత లక్ష్మీపతి గృహానికి వస్తాడు. అదేసమయంలో కృష్ణ అక్కడికి ఎప్పటిలాగే తన స్త్రీవేషంలో వచ్చి తండ్రితో అసభ్యంగా ప్రవర్తించి అక్కడినుండి వెళ్లిపోయేలా చేస్తాడు. అంతేకాక తన తండ్రి పిసినారితనం కారణంగా తన కష్టాలు ఇలా స్త్రీవేషం ధరించేలా చేశాయని మామగారితో చెప్పి గీతతో తన ప్రేమను గూర్చి వివరిస్తాడు. ఆ విషయానికి లక్ష్మీపతి దంపతులు సంతోషిస్తారు.

మరోవైపు శ్రీనివాస్ ఇంట్లో పనిమనిషిగా ఉంటూనే మన్ననలు పొందుతున్న లక్ష్మి (శాంతి) శ్రీనివాస్ అమ్మమ్మచే తను శ్రీనివాస్‌కు భార్యగా వచ్చినా మంచిదే అని తన మనుమడితో చెప్పేలా నడుచుకుంటుంది. అప్పటికి లక్ష్మి అంటరానికులానికి చెందిన అమ్మాయి అనే విషయం అమ్మమ్మకు తెలీకుండా శ్రీనివాస్ జాగ్రత్తపడతాడు. కాని ఒకరోజు ఇంటిని శుద్ధి చేస్తా అని వచ్చి ఇంటికి కన్నం వేయాలని భావించిన దొంగ మాంత్రికుడు రాత్రిపూట దోచుకోవడానికి శ్రీనివాస్ ఇంట్లోకి వస్తాడు. ఆ సమయంలో శాంతి మరియు అమ్మమ్మ ఆ దొంగను అడ్డుకోబోతారు. ఆ క్రమంలో దొంగ వారిపై దాడి చేయగా ఇద్దరు తీవ్రంగా గాయపడతారు. విషయం తెలిసి శ్రీనివాస్ ఇద్దరినీ ఆసుపత్రిలో జాయిన్ చేస్తాడు. శాంతిని దూరం చేసుకుని

పెంచిన బంధాన్ని తెంచుకున్నామన్న బాధలో ఉన్న లక్ష్మీపతి దంపతులకు గుండెమీదరాయి వేసినంతలా అనిపిస్తుంది. చావుబతుకుల్లో ఉన్న శాంతి పరిస్థితి తెలిసి ప్రాణం విలువ, మనిషి విలువ యెంత గొప్పదో అర్థం చేసుకుంటారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న అమ్మమ్మని రక్షించాలంటే రక్తం ఎక్కించాల్సిన అవసరం ఏర్పడుతుంది. వైద్యులు కుటుంబ సభ్యుల అందరి నమూనాలు పరిశీలించినా ఎవ్వరి నమూనా సరిపోదు. అదే సమయంలో శాంతి తన పరిస్థితి విషమం అని తెలిసినా వైద్యులకి తన నమూనాలు సరిపోతాయేమో పరీక్షించమని చెప్తుంది. దానికి శాంతిని పెంచిన తన తల్లి అన్నపూర్ణ అంగీకరించదు. కాని భర్త లక్ష్మీపతి తన కూతురు ప్రాణానికి ముప్పు ఉందని తెలిసినా మరో మనిషికి ప్రాణం పోయడానికి సిద్ధపడిన తన హృదయాన్ని చూసి తన పెంపకం పట్ల గర్వపడతాడు.

లక్ష్మీపతి తన కూతురు నిర్ణయాన్ని గౌరవించి తన చేత రక్తదానం చేయిస్తాడు. అనుకున్నట్టే శ్రీనివాస్ అమ్మమ్మ బతుకుతుంది. లేచి,లేవగానే ఆమె లక్ష్మి పరిస్థితి ఆరా తీస్తుంది. అప్పుడు శ్రీనివాస్ శాంతి బాగానే ఉంది అమ్మమ్మ అంటూ చెప్తాడు. అమ్మమ్మ "నేను లక్ష్మి గుర్చి అడిగితే, నువ్ శాంతి అంటావేంట్రా అని" అయోమయంలో అడుగుతుంది. అప్పుడు శ్రీనివాస్ నిజం చెప్తాడు **"నువ్వు ఇన్నాళ్లు చూసిన లక్ష్మి, లక్ష్మి కాదు శాంతి, అదే ఆ అంటరాని పిల్ల, ఇప్పుడు నువ్వు ఆపదలో ఉన్నట్లు తెలియగానే తను తన రక్తం ఇచ్చి నిన్ను కాపాడింది"** అంటూ చెప్తాడు. అది విన్న అమ్మమ్మ శాంతి దగ్గరకు వస్తుంది. శాంతి రక్తదానం చెయ్యడం ప్రమాదం అని చెప్పినటువంటి వైద్యులు తను కోలుకుంటుందా లేదా అనే ఉత్కంఠతో ఉండగా శాంతి కళ్ళు తెరుస్తుంది. వైద్యులు తన ప్రాణానికి ముప్పు తప్పిందని చెప్పడంతో ఊపిరి పీల్చుకుంటారు. శాంతి చేసిన పనికి అమ్మమ్మ కాలం మారినా, మనుషులు మారినా మేమే ఇంకా మారలేదు. కులాలు, కులాలు అంటూ కుళ్లుబుద్దులతో బతుకుతున్నాం, మారాల్సింది మా లాంటి మనుషులే కాలం ఎప్పుడో మారింది అంటూ శ్రీనివాస్ – శాంతిలను కలపడంతో కథ సుఖాంతం అవుతుంది.

'చాతుర్వర్ణం మయా సృష్టం – గుణకర్మవిభాగశః' అనే శ్లోకంతో చిత్రం ప్రారంభం అవుతుంది. చిత్ర ప్రారంభంలోనే చిత్రం యొక్క లక్ష్యం కులవ్యవస్థను గుర్చి చర్చించబోవడం అనే విషయాన్ని దర్శకుడు సూటిగా చెప్పారు. దానికి తోడు మొదటి అరగంటలోనే తన కథ ప్రధాన లక్ష్యానికి సంబంధించిన విషయాన్ని మొదలుపెట్టి ప్రేక్షకుడికి ఆ తర్వాత ప్రధాన పాత్రలు ఎలా ప్రవర్తిస్తాయి అని ఆసక్తితో ఎదురుచూసేలా చేశారు. తన పాలేరు కూతురు కులాన్ని లెక్క చెయ్యకుండా లక్ష్మీపతి పాపను ఇంట్లో పెంచుకోవాలని నిర్ణయించు కోవడంతోనే ప్రేక్షకుడు చిత్రంలో సవాలైన విషయం మొదలైందనే ఆతృతతో చూడడం చేసేలా దర్శకుడు స్క్రీన్ ప్లే రచించారు.



ప్రధాన అంశాలు పరిశీలిస్తే కులం తక్కువ అమ్మాయిని, ఒక ఉన్నత కులానికి చెందిన వ్యక్తి తన కూతురులా పెంచే క్రమంలో తనతో తన కుటుంబం, బంధువులు, సమాజం ప్రవర్తించే విధానాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఒక మంచి ఆదర్శం కోసం బతికే వ్యక్తి తన ఊరును వదిలి మరోచోట జీవిస్తే గాని సుఖంగా బతకలేరని పరిస్థితులు అలా వుంటాయనే వాస్తవాన్ని ఆవిష్కరించారు. ఇక తండ్రిగా లక్ష్మీపతి పాత్రలో గుమ్మడిగారి నటన అద్భుతం. నిజానికి చిత్ర కథ అంతా లక్ష్మీపతి, శాంతి పాత్రల కోణంలోనే కొనసాగు తుంది. లక్ష్మీపతి తన స్వంత కూతురు కంటే ప్రేమగా శాంతిని పెంచడం, తనతో అనుబంధాన్ని పెనవేసుకోవడం ముచ్చటగా వుంటుంది. మరోపక్క మనస్సులో శాంతిని పెంచడం పట్ల లక్ష్మీపతి భార్య అన్నపూర్ణ అయిష్టంగానే వున్నా భర్త పై వున్న ప్రేమ, గౌరవాలు ఆమెకు తన పతి పట్ల వున్న భక్తిని చాటుతాయి. ప్రతి జన్మదినం నాడు తన కూతురు శాంతి చేతులతో తీపి పదార్థం తినే లక్ష్మీపతి, శాంతి వారి కుటుంబానికి దూరమైనప్పుడు తన జన్మదినాన భిక్షగాడిగా వెళ్ళి తన కూతురు చేత తీపి వంటకం తినే సన్నివేశం అద్భుతంగా వుంటుంది.

ఇక కూతురు శాంతి పాత్రలో శారద నటన, ఆమె దయనీయ పరిస్థితి ప్రేక్షకుడిని విషాదంలోకి పెట్టేస్తుంది. చిన్నప్పటి నుండి తల్లిదండ్రులు శాంతిని అల్లారుముద్దుగా పెంచినా, తనను తల్లిదండ్రులు పూజగదిలోకి వెళ్ళనీయకుండా, తను తిన్న వస్తువును వారు తినకుండా జాగ్రత్తపడే విషయాలు, కలిసి వున్నప్పటికీ మన మస్తిష్కాల్లో నాటుకుపోయిన కులం తాలూకు దురభిమానాలు ఎలా వుంటాయో, ఎక్కడో ఒకచోట మన నిత్యజీవితాల్లో అవి ఎలా బహిష్కృతం అవుతూ వుంటాయో ఋజువు చేసే విధంగా కొన్ని సన్నివేశాలు ఉంటాయి. అంతేకాక తాను అంటరాని కులానికి చెందిన వ్యక్తిని అని తెలిసినప్పుడు శాంతి (శారద) పడే ఆవేదన, తన యొక్క నిస్సహాయస్థితి ప్రేక్షకుడిని తడిచేస్తాయి. శాంతి కులం విషయం తెలిసి తన అమ్మమ్మ ఆ విషయాన్ని అంగీకరించదు అనేది అవగతమైనా, తను ప్రేమించిన అమ్మాయిని కాపాడుకోవడం తన బాధ్యత

అనే ఆలోచనతో కథానాయకుడు శ్రీనివాస్ ఆమెను తన గృహానికి తీసుకెళ్ళడంలో కథానాయకుడి పాత్రకు వుండాల్సిన తెగింపు, బలమైన నిర్ణయాన్ని తీసుకునే అధికారం, ధైర్యం, అంతేకాక దాని పర్యవసానాలను ఎదుర్కోవడంలో వీరత్వం వుంటుంది అనే విషయాలను హింస, రక్తపాతాలు లేకుండా కొత్తకోణంలో ఆవిష్కరించారు.

లక్ష్మీపతి, తాయారుల మధ్య ఏర్పడిన మనస్పర్ధలు వారి అహాల కారణంగా వారిని సంవత్సరాల పాటు దూరం చేసింది. మన చుట్టూ వుండే మనుషుల్లో ఎవరో, ఒకరు తప్పులు చేస్తూనే వుంటారు. అంతమాత్రాన మనుషులను వదులుకోకూడదు, మనిషి విలువ మనిషి ప్రాణాలను కోల్పోయే స్థితి దాకా వెళ్తే కాని మనం అర్థం చేసుకోలేని పరిస్థితిలో వుండకూడదు అనడానికి ఉదాహరణగా వారి మధ్య వచ్చే సన్నివేశాలు వుంటాయి.

శ్రీనివాస్ యొక్క అమ్మమ్మ గారి పాత్రలో చాదస్తం, కోపం, సంకుచిత వైఖరి ఏ స్థాయిలో వుంటాయో, మంచితనం పాళ్ళు అంతే వుంటాయి. తక్కువ కులం అనగానే ఉలిక్కిపడి, ఎంత ఖర్చు చేసైనా ఇల్లును శుద్ధి చేసుకోవాలని పదేపదే ఆలోచించే ఆనాటి, నేటి మనుషులకు కూడా ఈ చిత్రంలోని సన్నివేశాలు కొరకరాని కొయ్య వంటివి. ఇక శ్రీనివాస్ మరియు తన అమ్మమ్మ మధ్య వచ్చే సన్నివేశాలు వారిద్దరి తుంటరి సరదాలు, అదేవిధంగా నిజాలను నిజాయితీగా స్వీకరించలేని మనం అందంగా అబద్ధాలను చెప్తే మాత్రం ఎంత పద్ధతిగా నమ్మేస్తుంటామో అనే దానికి ఋజువుగా శ్రీనివాస్ శాంతిని గీత పేరుతో అమ్మమ్మకు పరిచయం చేసి ఇంట్లో వుంచే సన్నివేశాలు వుంటాయి. ఇంట్లో చేరిన తర్వాత గీతకు పురాణాలలో, ఇతిహాసాలలో, పూజా కార్యక్రమాలలో వున్న ప్రవేశం చూసి అమ్మమ్మ గీతను మెచ్చుకోవడం చూస్తే, మనిషి సాధించే జ్ఞాన, గుణం, ప్రవర్తనలు మనిషిని మనిషికి దగ్గర చేయడంలో సహాయపడతాయి అనడానికి గీత పాత్ర ఉదాహరణ.

శ్రీనివాస్ శాంతిని తన ఇంటికి తీసుకువెళ్ళేందుకు ఆడే నాటకంలో అతని సమయస్ఫూర్తి, ఆలోచనా విధానం, కొన్నిసార్లు తక్కువ సమయంలో ఎక్కువ ధైర్యాన్ని ప్రదర్శించి తీరక తప్పదు అనే విషయాన్ని తెలుపుతాయి. శ్రీనివాస్ పాత్రలో శోభన్ బాబు నటన ఒక సాధారణ అబ్బాయి నడవడిక, ఆలోచనలకు తీసిపోని విధంగా సహజంగా వుంటుంది. శాంతి పాత్రలో శారద గొప్ప పాత్రను పొందడమే కాక మంచి నటనను కనబరిచింది. ఈ పాత్ర శారద గారికి మంచి నటనా జీవితాన్ని ఇవ్వడంలో సహాయపడి వుండవచ్చు అనడంలో సందేహమే లేదు.

ఇక ఎం.ఎల్.ఏ. ఏకాంబరేశ్వర రావు పాత్రలో అల్లు రామలింగయ్య గారు ప్రేక్షకులకు మంచి అవాకులు, చవాకులు విసురుతాడు. ఈ పాత్ర ఒకవైపు హాస్యాన్ని అందిస్తూనే, మరోవైపు లోకం పోకడలను, సమాజం యొక్క లోపాలను ఎత్తి చూపుతుంది. హాస్యం మేళవించి, దానికి తోడు సమాజ రుగ్మతలను చెప్పడం అనేది అప్పట్లో ఒక ట్రెండ్ ను కూడా సృష్టించి వుండవచ్చు. మరోవైపు కృష్ణ పాత్రలో చంద్రమోహన్ గారు పూర్తిగా వినోదాన్ని పంచారు. ఆ పాత్ర పూర్తిగా హాస్యాన్ని జనింపచేసే పాత్రగానే వుంటుంది.


## ‘కదంబం’

**(తెలుగు సాహిత్య ప్రక్రియలు - రూపాలు)**

**మూసీ మాసపత్రిక ప్రచురించిన ప్రత్యేక గ్రంథం**

**ప్రాచీన, అధునాతన, జానపద ప్రక్రియలన్నింటిపై ప్రత్యేక వ్యాసాలు**

(పురాణం, ఇతిహాసం, కావ్యం మొదలైన ప్రక్రియలు మొదలు నానీలు, హైకూల వరకు 82 సాహిత్య ప్రక్రియలపై ప్రముఖ సాహితీవేత్తల కలాల నుండి జాలువారిన ప్రత్యేకాంశాల సమాహారం. పోటీ పరీక్షలకు, కళాశాలలకు, వ్యక్తిగతంగా అందరికీ వినియోగపడే

ఉత్తమ గ్రంథం **‘కదంబం’.**

**440 పేజీలతో వెలువడిన ఈ గ్రంథం వెల రూ. 350/-**

## ఆలోకనం

**(తెలంగాణ 31 జిల్లాల చరిత్ర సాహిత్య సాంస్కృతిక సమాచారం)**

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా మూసీ మాసపత్రిక ప్రత్యేకంగా సంకలనం చేసిన గ్రంథం ఆలోకనం.

తెలంగాణ 31 జిల్లాలకు సంబంధించిన విలువైన సమాచార సూచిక ఇది.

330 పేజీల ఈ గ్రంథం విలువైన రంగు చిత్రాలతో కూడుకుని ఉన్న విశేష గ్రంథం.

అన్ని రకాల కాంపిటీషన్ పరీక్షలకు కూడా వినియోగపడే సమగ్ర సమాచార దర్పణం.

**మూసీ కార్యాలయంలో దీనిని పొందదలచిన వారికి కేవలం 300/- (అసలు 500/-) కు మాత్రమే అందిస్తున్నాం. సంప్రదించండి.**

విశ్వనాథ్ గారి చిత్రాల్లో బలమైన విషయం ఏమిటంటే ప్రతి పాత్ర దానికంటూ ఒక ప్రత్యేకతను కలిగి వుండటమే కాక కథను ముందుకు నడపడంలో దానివంతు సహకారం అందించేలా వుంటుంది. అలానే అల్లు రామలింగయ్య, చంద్రమోహన్ పాత్రలు కథలో మంచి భూమికను పోషించాయి.

ఇక చిత్రంలో మొత్తంగా ఏడు పాటలున్నాయి. ప్రతి పాట వినసొంపుగా వుండటమే కాక కథలోని సంఘర్షణలకు అనుగుణంగా రూపొందించి వుండడం వల్ల ప్రేక్షకుడిని కథలో లీనమయ్యేలా చేస్తాయి. ఈ చిత్రంలో మొదటి పాటలో ముందు చిత్రాల్లో లాగానే ఒక స్టేజీషోలో ప్రదర్శించే పాట వుంటుంది. ఈ పాట మహానుభావులకు విగ్రహాలు పెట్టడం కాదు, వారి ఆశయాలను గుర్తుంచుకుని ఆచరించడం ముఖ్యం అని చెప్తుంది. ఇక కోటేశ్వర్ చనిపోయాక అనాథ అయిన పసికందును లక్ష్మీపతి పెంచుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు అందరిచేతా అతడు విమర్శించబడడం, సూటిపోటి మాటలతో బాధపడ్డం జరుగుతుంది. దానికితోడు పాప దీనస్థితిని గుర్చి చెప్తూ వచ్చే **'ఏ తల్లి పాడెనో జోలా- ఏ తల్లి ఊపెనో జోలా'** అంటూ సాగే పాట చిత్రానికి ప్రధానమైంది. దీనితో పాటు సుశీల, బాలసుబ్రహ్మణ్యం గారు ఆలపించిన మరో పాట ఇప్పటికీ వినిపిస్తూనే వుంటుంది. అదే **'ముందరున్నా చిన్నదాని అందమేదో'** అంటూ సాగే పాట. ఈ చిత్రానికి సంగీతం సాలూరి రాజేశ్వరరావు గారు అందించారు.

అంటరానితనం – కులవివక్ష – కులవ్యవస్థ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకుల మెదళ్ళలో తరాల పాటు పేరుకుపోయిన దుమ్మును ఎంతో కొంత దులిపేయాలన్న ఆలోచనతో రూపొందించబడింది అని చెప్పొచ్చు. అంతేకాక ఈ చిత్రం మహాత్మాగాంధీ గారి చరణారవిందాలకు అంకితం చేయబడింది. అయినా కూడా తరాలుగా మన సమాజాల్లో నిక్షిప్తమైన కులం, అంటరానితనం ల కారణంగా జరుగుతున్న దుర్ఘటనలను నేటికీ మన సమాజంలో చూస్తూనే వున్నాం. కాలం మారినా మనుషులు మారలేదు కాని చిత్రంలో మాత్రం "కాలం మారింది" మనుషులు కూడా మారాలి, మారతారు అనే సకారాత్మక సందేశంతో దర్శకుడు కథను సమాప్తం చేశారు.

1930 దశకం చివర్లో వచ్చిన గూడవల్లి రామబ్రహ్మం గారి "మాలపిల్ల" ఎంత గొప్ప చిత్రమో, అంతకు మించి ఆ చిత్రం సాహసమైన నిర్ణయంతో రూపొందించబడిన చిత్రం అని చెప్పడంలో ఎంత మాత్రం సంశయం లేదు. అలానే కె.విశ్వనాథ్ గారి "కాలం మారింది" చిత్రం కూడా ఆ కోవకు చెందినదే అని నిస్సంకోచంగా చెప్పవచ్చు.

**చిత్రం : కాలం మారింది**
**విడుదల : 1972 నవంబర్ 26**
**తారాగణం : గుమ్మడి, శోభన్ బాబు, శారద, అంజలీ దేవి, చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, రావుగోపాలరావు మొదలైన వారు**
**సంగీతం : సాలూరి రాజేశ్వరరావు**
**మాటలు : బొల్లిముంతల శివరామకృష్ణ**
**నిర్మాత : వాసిరాజు ప్రకాశం, వి. హన్మంతరావు**
**దర్శకత్వం : కె.విశ్వనాథ్.**

# ప్రకృతి యొక్క వాస్తవాలైన మూడు చేదు నియమాలు

**1. ప్రకృతి యొక్క మొదటి నియమం :**

ఒక వేళ పొలంలో విత్తనం వేయకపోతే ప్రకృతి దానిని గడ్డీగాదంతో నింపేస్తుంది. అదేవిధంగా మనసును మంచి ఆలోచనలతో నింపకపోతే ఆ మనసులో చెడు ఆలోచనలు చేరుకుంటాయి.

**2. ప్రకృతి యొక్క రెండవ నియమం :**

ఎవరి వద్ద ఏమి ఉంటుందో వారు దానినే పంచుకోగలరు. సుఖం కలిగిన వారు సుఖాన్నే పంచగలరు. దుఃఖం కలిగిన వారు దుఃఖాన్నే పంచగలరు. జ్ఞానులు జ్ఞానాన్నే పంచగలరు. భ్రమలలో ఉన్నవారు భ్రమలనే పంచగలరు. భయస్తులు భయాన్నే పంచగలరు.

**3. ప్రకృతి యొక్క మూడవ నియమం :**

**మీకు మీ జీవితంలో ఏది లభించినా దానిని జీర్ణం చేసుకోవడం నేర్చుకోండి.** ఎందుంటే భోజనం అరుగకపోతే రోగాలు పెరుగుతాయి. ధనం అరగకపోతే బడాయి పెరుగుతుంది. మాటలు అరగకపోతే చాడీలు పెరుగుతాయి. ప్రశంస అరగకపోతే అహంకారం పెరుగుతుంది. నిందలు అరగకపోతే దుర్మార్గం పెరుగుతుంది. అధికారం అరగకపోతే ప్రమాదం పెరుగుతుంది. దుఃఖం అరగకపోతే నిరాశ పెరుగుతుంది. సుఖం అరగకపోతే పాపం పెరుగుతుంది.

# ఆకలిని తీర్చే ఆపద్బాంధవులు



కష్టాని నమ్ముకుని
వెలుతురుతో దోస్తీ కడుతూ
చీకటితో సావాసం చేస్తూ
అనునిత్యము మట్టితో మమేకమై
మట్టిలో వికసిస్తూ...
ఆకలిని తీర్చే మట్టి మనుషులు
పాపం ఏమి తెలియని
వట్టి అమాయకులు కర్షకులు...




జగతికి అనునిత్యం అన్నదాతై
ఆకలి బాధను కడతేర్చే
ఆపద్బాంధవులు...
పూట పూటకు బువ్వను పంచిస్తున్న
కర్షకులు...

అకుంఠిత దీక్ష కలిగిన మహాఋషులు
కడుపుకు గుప్పెడు మెతుకులనిస్తూ
జీవిత గమనానికి భరోసాయై
కొండంత ధైర్యం నింపే యోధులు!




కాలంతో కష్టపడుతూ
భూమిని ఆసనంగా చేసుకొని
ఆకాశాన్ని ఆసరాగా చేసుకొని
నిత్యం నూతన పంటలతో
ఫలితాన్నిచ్చే రైతన్నలకు...
నల్లని మరణ శాసనాలు విధిస్తే
ఆకలి కడుపును నింపేదెవరు?



సాగుచేసే రైతన్నకు నేలతల్లి
కుళ్లు కుతంత్రాలు నేర్పలేదు
సీరంతో సిరుల పంటలు
పండించడమే మాత్రమే నేర్పింది!




సమస్త భారతావనికి
ఆకలి తీర్చే రారాజులు
ఇప్పుడు అవని నడివొద్దున మోకరిల్లుతున్నారు

మానవాళికి వెన్నెముకై నిలబడే రైతన్న!
ప్రగతి రథచక్రాలను పరుగులు పెట్టించే రైతన్న
నిర్జీవంగా ఒంటరివాడై నలిగిపోతున్నాడు.!
రైతన్న చెమట చుక్కలను చిందించకపోతే
నేలతల్లి మూగబోయి నివ్వెరపోతుంది
పంటలన్నీ, బావురుమని
దిగాలుగా దిక్కులు చూస్తున్నవి....!

భరతభూమిని కాపాడేది సైనికులు
అయితే...!
అలాంటి భరతభూమిలో
విరామమెరుగక అహర్నిశలు విశ్రమించే
శ్రమయోధులై తెర వెనక యుద్ధం చేసేది
కర్షక వీరులు....!!

రైతన్న లేకపోతే రాచరికం ఎక్కడుంది?
రైతన్న బువ్వ పెట్టకపోతే టెక్నాలజీ ఎక్కడుంది?
రైతన్న లేకపోతే భారతావని గమ్యం ఎటువైపు?
రైతన్న హృదయమే తల్లడిల్లితే
బువ్వ పెట్టేవాడికి శాసనాలు ఏంటి?
వరమిచ్చే శ్రామిక దేవుడికి వరాలిచ్చేదెవరు?
బువ్వ పెట్టే చేతులకు సంకెళ్లు వేస్తే?
భారతజాతి స్థితిగతులు ఏమైపోతవి....!!

కానీ ఇప్పుడు
మన్నులో విత్తులు వేసే చేతులు
పిడికిలి బిగించి రోడ్లపైకి వచ్చినవి
నింగి వంగి అండగా నిలబడుతుంది
నలుదిక్కులు జనసంద్రమై నిలిచినవి
కాలం కూడా రైతన్నతో కదం తొక్కుతోంది!

ఆసేతు భారతమాత
ఆకుపచ్చని రంగులతో చేయి చేయి కలిపి
కదనరంగానికి సిద్ధమవుతున్నది...!
భావి తరాన్ని కాపాడేందుకు, రేపటి పొద్దు కోసం
రెక్కలు చాచి ఎదురెళుతున్నది...!!

కొలిపాక శ్రీనివాస్
ఫోన్ : 9866514972

# భారతీయ సంగీతం - 4వ


## సామల రాజవర్ధన్

విశ్రాంత ఉపాధ్యాయులు, ఆదిలాబాద్, ఫోన్ : 9652950959


దక్షిణాది ఆకాశవాణి కేంద్రాలు ఉదయం సన్నాయి నాదస్వర వాద్యంతో ప్రారంభమైతే, ఉత్తరాది రేడియో స్టేషన్లు షహనాయి స్వరాలతో మొదలవుతాయి. రెండూ మంగళధ్వనులే! వాయించే పద్ధతిలోనే కొంత భేదం కనబడుతుంది. సన్నాయిని కర్ణాటక పద్ధతిలో వాయిస్తే, షహనాయిని హిందుస్థానీ పద్ధతిలో వాయిస్తారు. షహనాయి వంటిదే మరో వాద్యముంటుంది. దాన్ని 'సుందరీ' అంటారు.

షహనాయి వాయించటంలో షహన్షా వంటివాడు ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ సాహెబ్. ప్రాతఃస్మరణీయుడు అనే మాటకు చక్కని ఉదాహరణగా ఉస్తాద్ భిస్మిల్లాఖాన్ సాహెబ్‌ను పేర్కొనవచ్చు. దేవాలయాల్లోనైతే ఏమీ, రేడియోలలో అయితేనేమి ప్రాతఃకాలంలో వినిపించేవి అతని షహనాయి స్వరాలే కదా! అందుకే ప్రాతఃకాలంలో షహనాయితో మనల్ని పలకరించేది కూడా ఖాన్ సాహెబే! ఎందరో షహనాయి వాదకులున్నారు. కానీ బిస్మిల్లాఖాన్ వాయించిన షహనాయి స్వరాలను సంగీతం తెలిసినవారే కాదు, సామాన్యులు కూడా గుర్తించగలుగుతారు. ఆ మాధుర్యం అటువంటిది. అది అనితర సాధ్యమైనది. అనిదంపూర్వమైనది కూడా.

ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్ షహనాయి పూరించడం మొదలుపెట్టగానే శ్రుతి మాధుర్యం సభాప్రాంగణమంతా దట్టంగా కమ్ముకుపోతుంది. శ్రుతి అలా సాగుతూనే వుంటుంది. ఉస్తాద్‌తో పాటు అతని శిష్యులు, కుమారులు కూడా వాద్య సహకారమందిస్తుంటారు. స్వరాలు అలా బంగారు తీగల వలె సాగిపోతూనే వుంటాయి. మధ్యలో ఉస్తాద్ కాసేపాగి దమ్ము తీసుకొని మళ్లీ స్వరం ఎత్తుకున్న విషయం సామాన్య శ్రోతకు కూడా అర్థమవుతుంది. ఆ స్వరాలను వింటూ శ్రోత అనిర్వచనీయమైన ఆనందానికి లోనవుతాడు.

అంతకుముందు షహనాయి లేదా? ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్ వలననే దానికింత ప్రాముఖ్యత వచ్చిందా? అనే ప్రశ్న వుండనే వున్నది. ఉస్తాద్ వల్లనే షహనాయికి ఇంతటి ప్రాముఖ్యత వచ్చింది అనేది నిర్వివాదాంశం. భారతీయ సంగీతానికి ఇక్కడి కంటే పాశ్చాత్య దేశాలలోనే అధికమైన ప్రాచుర్యం వున్నదనే సత్యం కొంత కటువుగా అనిపించినా నిజమదే! పండిత్ రవిశంకర్, ఉస్తాద్ విలాయత్‌ఖాన్ వంటివారు తమ సితార్ వాదనంతో, ఉస్తాద్ అలీ అక్బర్‌ఖాన్ సాహెబ్ తమ సరోద్ వాదంతో, ఉస్తాద్ అల్లారఖా వంటివారు తమ తబ్లాతో విదేశీయులను అలరించారు. వీరందరూ తొలితరం వారు. అదే సమయంలో ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్ షహనాయి స్వరాలు రికార్డుల రూపంలో సముద్రాలు దాటి పాశ్చాత్య సంగీత ప్రియులను అలరించినాయి. కానీ ఉస్తాద్ మాత్రం అప్పటికి విదేశాలకు వెళ్లలేదు. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్‌ను చూడాలని, అతను షహనాయి వాయించగా విని ఆనందించాలని అక్కడివారందరూ తహతహలాడినారు. అయితే ఉస్తాద్ అక్కడికి వెళ్లక పోవడానికి ప్రధానమైన కారణాలు రెండు. ఉస్తాద్ తను నివసించే వారణాశి లేదా బెనారస్‌ను



భారత రత్న ఉస్తాద్ భిస్మిల్లాఖాన్ సాహెబ్

విడిచి తన గంగామాయిని వదిలి తనకు అత్యంత ప్రియతముడు అయిన బాబా విశ్వనాథ్‌ను విడిచి, సముద్రాలు దాటి రాననే మొండి పట్టుదల ఒకటయితే, మరొక కారణం విమానం ఎక్కాలంటే చిన్ననాటి నుండి వున్న భయం మరొకటి.

భారత ప్రభుత్వం ఉస్తాద్‌ను బుజ్జగించి, అతని షరతులన్నింటినీ అంగీకరించి భారత సాంస్కృతిక వారసత్వాన్ని పాశ్చాత్యులకు అందించాలనే సంకల్పంతో ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్‌ను, అతని బృందాన్ని విమానం ఎక్కించడంలో సఫలీకృతమైంది. ఇక పాశ్చాత్యులు నిజంగానే అతనికి బ్రహ్మరథం పట్టినారు. వారి ఆత్మీయతకు ఉస్తాద్ ప్రసన్నుడైతే అతని సుస్వరాలకు వారు ముగ్ధులైనారు. ఒక ధనికుడు ఉస్తాద్ వద్దకు వచ్చి కోరినంత ధనమిస్తాను కానీ శాశ్వతంగా మీరిక్కడే వుండిపొమ్మని కోరినాడు. అట్లాగే కానీ, నాతోపాటు నా కాశీక్షేత్రాన్ని, నా గంగామాయిని ఇక్కడికి తెప్పించండి అన్నాడట. అదెట్లా సాధ్యమవుతుంది? అంటే తానిక్కడ వుండిపోవడం కూడా అట్లాగే సాధ్యం కాదు అని ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్ జవాబు. **"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ"** అనే ఆదికావ్యంలోని శ్లోకశకలం యాదికి రాక మానదు.

ఎంతటి విద్వాంసుడైనా సాధన తప్పకుండా చేయాలి అనేది ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ అభిప్రాయం. దాదాపు అందరి అభిప్రాయం అదే. **"సాధనమున పనులు సమకూరు ధరలోన"** అన్నాడు కదా ప్రజాకవి వేమన. సంగీతంలో సాధనను 'రియాజ్' అంటారు. బిస్మిల్లాఖాన్ సాహెబ్ ఉదయం లేవగానే **"పహెలే నమాజ్ బాద్‌మె రియాజ్"** అనేవాడు. తొలుత ప్రార్థన ఆ తర్వాత సంగీత సాధన. అతని దృష్టిలో

సంగీతం కూడా ఒక ప్రార్థననే. భగవదారాధనలో సంగీతం ఒక మార్గం. అందుకే దాన్ని **"సుర్‌కీ ఇబాదత్"** అన్నారు సూఫీలు.

శుభ కార్యాలలో, పెళ్ళిళ్ళలో మంగళ వాద్యంగా సాగే షహనాయిని శాస్త్రీయ సంగీతపు హోదా కలిగించి, కచేరీలు చేయడం మొదలుపెట్టిన ఖ్యాతి ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్‌తోనే ప్రారంభం అయింది. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాడు అంటే 1947వ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ షహనాయి సుస్వరాలు మారుమోగుతుండగా ఆకాశంలో మువ్వన్నెల జెండా నిండుగా రెపరెపలాడింది. అంతేగాక ఆనాటి ఆకాశవాణి సంగీత సమ్మేళనాలు కూడా ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్ షహనాయి తోనే ప్రారంభమయ్యేవి.

బీహార్‌లోని దుమ్రాన్‌లో మార్చ్ 21, 1916లో జన్మించిన ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్ 21 ఆగస్టు 2006లో స్వర్గస్థుడైనాడు. జన్మించడం 21వ తేదీనే, మరణించడం కూడా అదే తేదీ. జీవన సంవత్సరానికి చివరి అంకె ఆరయితే, మరణ సంవత్సరానికి కూడా చివరి అంకె ఆరే! ఇది యాదృచ్ఛికమే కావచ్చు. కానీ ఆశ్చర్య జనకమైనది.

బిస్మిల్లాఖాన్ తండ్రి పైగంబర్ బక్ష్. అతడు దుమ్రాన్ సంస్థానాధీశుదు మహారాజా కేశవ్ ప్రసాద్‌సింగ్ సంస్థానంలో ఆస్థాన విద్వాంసుడు. తాత సాలార్‌హుసేన్‌ఖాన్. ముత్తాత రసూల్‌బక్ష్‌ఖాన్‌లు కూడా అదే ఆస్థాన విద్వాంసులు.

బిస్మిల్లాఖాన్ అసలు పేరు ఖమ్రుద్దీన్. అతని అన్న షంషుద్దీన్ ఖాన్. వీరిద్దరూ షహనాయి వాదనంలో ఎంతో నైపుణ్యం సంపాదించినారు. ఇద్దరూ కలిసి జుగల్‌బందీలు చేసేవారు. కానీ షంషుద్దీన్‌ఖాన్ పిన్నవయస్సులోనే మరణించినందున ఖమ్రుద్దీన్ ఒక్కడే స్వర సాధన చేసినాడు. అతని తండ్రి పైగంబర్ బక్ష్ కూడా షహనాయి వాదకుడే! తన కుమారునికి షహనాయి నేర్పించడానికి మొదలు పెడ్తూ "బిస్మిల్లాహ్" అన్నాడట. ఆనాటినుండి ఖమ్రుద్దీన్ పేరు బిస్మిల్లాగా మారిపోయింది. "బిస్మిల్లాహ్" అనగా "అల్లాహ్" పేరు మీదుగా అని అర్థం. మహ్మదీయులు ఏ పనిని ప్రారంభించినా దానిని అల్లాహ్ పేరు మీదుగా అని "బిస్మిల్లాహ్" అంటారు. హిందువులు "శ్రీ గణేశాయ నమః" అన్నట్లు. ఏ శుభకార్యమైనా బిస్మిల్లాఖాన్ సాహెబ్ షహనాయితోనే ప్రారంభం కావడం గమనించవచ్చు.

బిస్మిల్లాఖాన్‌ను బాగా చదివించి ఉద్యోగం చేయించాలని అతని తండ్రి ఆలోచన. బిస్మిల్లాకు అది ఇష్టం లేదు కనుక బెనారస్‌లోని తన మేనమామ అలీబక్ష్ వద్దకు చేరుకున్నాడు. అతడు ప్రేమతో షహనాయి నేర్పినాడు. అలీబక్ష్ కాశీ విశ్వనాథాలయ ఆస్థాన వాదకుడు. 14 సం॥ల వయస్సు నుండి బిస్మిల్లాఖాన్ షహనాయి వాదనంలో పట్టు సాధించి మేనమామతో కలిసి కచేరీలు చేయడం మొదలు పెట్టినాడు. బిస్మిల్లాఖాన్ సాహెబ్ గత్ – భజనలతో పాటు ఠుమ్రీ, కజ్రీ, చైతీలు ఇంకా ఖ్యాల్‌లు కూడా నేర్చి మూడు నాలుగు గంటలు ఏకధాటిగా వాయించే నేర్పును సాధించినాడు. "దుగ్గీ"కి బదులుగా పక్కవాద్యంగా తబ్లాను వాడడం మొదలుపెట్టినాడు. ఒకసారి కచేరీ పూర్తి చేసి వేదిక దిగిపోయే సమయానికి ఒక పెద్దమనిషి వచ్చి **"అయ్యా తమ షహనాయిలో ఉస్తాద్ అబ్దుల్ కరీంఖాన్ సాహెబ్ స్వరాలు విన్నా"**నని అశ్రుసిక్త నయనాలతో చెప్పినాడట. అంత గొప్ప గాయకుని స్వరాలు తన షహనాయిలో వినబడటం ఒకెత్తయితే వాటిని గుర్తించి చెప్పిన మాటలు మరొకెత్తు. ఆ ప్రశంస తనకు ఒక గొప్ప పురస్కార మందుకున్నంత అని ఒక ఇంటర్వ్యూలో చెప్పినాడు బిస్మిల్లాఖాన్ సాహెబ్.

కన్నడ కంఠీరవగా పేరుగాంచిన రాజ్‌కుమార్ ఒక పేద సన్నాయి వాదకుని జీవితాన్ని సినిమాగా తీయదలచినాడు. ఆ సినిమా పేరు "సనాది అప్పన్న". అందులో అప్పన్న రాజ్‌కుమారే! ఆ సినిమాకు షహనాయి వాయించవలసిందిగా బిస్మిల్లాఖాన్ సాహెబ్‌ను కోరినాడు. ఉస్తాద్ అంగీకరించినాడు. రాజ్‌కుమార్ బెనారస్ వెళ్లి కొన్నాళ్లు బిస్మిల్లాఖాన్ సాహెబ్ ఇంట్లో వుండి అతని దినచర్యను, అతను షహనాయి వాయించే పద్ధతిని, ఆ సమయంలో అతని హావభావాలను అన్నింటిని ఆకళింపు చేసుకొని ఆ తర్వాత సనాది అప్పన్నగా నటించినాడట.

తెలుగు చిత్రసీమలో నటుడు, నిర్మాత ఐన చలం ఆర్థిక ఇబ్బందుల్లో వున్నాడన్న అతన్ని ఆదుకోవడానికి "సన్నాయి అప్పన్న" చిత్రాన్ని తెలుగులో నిర్మించి, నటించిన వాడు ఆనాటి మేటి నటుడు శోభన్ బాబు.

అంతేగాక భారతీయ సినిమాలన్నింటిలోనూ పెండ్లి దృశ్యాలను చిత్రీకరించే సమయంలోని నేపథ్యంలో ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్ షహనాయి వినిపించటం పరిపాటయింది. హిందీలో **"గూంజ్ ఉఠీ షహనాయ్"** అనే చిత్రం నిండా బిస్మిల్లాఖాన్ షహనాయి మారు మ్రోగిపోయింది.

ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్‌కు మన హైద్రాబాద్‌తో విడదీయలేని అనుబంధమున్నది. హైదరాబాద్ సంగీత రసికుల కోసం ఇక్కడ ఎన్నోసార్లు కచేరీలు చేసినాడు. సుర్‌మండల్ సంస్థ వారికోసం వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీవారి కార్యక్రమాల కోసం బిస్మిల్లాఖాన్ సాహెబ్ తరచుగా హైదరాబాద్ వచ్చి రవీంద్రభారతి మరియు, సరోవర్ హోటల్ వంటి వేదికల మీద కచేరీ చేసి ఇక్కడి వారిని అలరించినాడు.

ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఎంత గొప్పవాడో తెలియని మూర్ఖుల వలన హైదరాబాదులో ఒక చేదు అనుభవాన్ని కూడా ఉస్తాద్ చవి చూడవలసిన పరిస్థితి ఎదురైంది. పత్రికలన్నీ ముక్తకంఠంతో ఆ విషయాన్ని ఖండించినాయి. వెంటనే ఆనాటి ముఖ్యమంత్రి

గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడుగారు బిస్మిల్లాఖాన్ సాహెబ్ బస చేసిన చోటికి వెళ్లి అతనికి కలిగిన అసౌకర్యానికి విచారం వ్యక్తం చేసి సాదరంగా వారిని తిరిగి బెనారస్‌కు పంపించిన సందర్భంలోని ఫోటోలు పత్రికలన్నీ పతాక శీర్షికలతో ప్రచురించినాయి. ఇది జరిగింది 11 జనవరి 2002వ సంవత్సరం. ఫోటోలు వచ్చిన తేది 12 జనవరి 2002వ సంవత్సరం. అప్పటికే బిస్మిల్లాఖాన్ సాహెబ్ "భారత రత్న" బిరుదు పొంది సంవత్సర మయింది.



షహనాయి వాయించేవారికి ఊపిరితిత్తుల మీద చాలా ఒత్తిడి ఉంటుంది. కనుక వారు గాత్రసంగీతం చేయలేరని అంటారు కానీ, బిస్మిల్లాఖాన్ సాహెబ్ చక్కగా పాడగలడు. చాలా ఇంటర్వ్యూలలో పాడి వినిపించినాడు కూడా!



బిస్మిల్లాఖాన్‌ను పురస్కారాలు వెతుక్కుంటూ వచ్చినాయి. పద్మశ్రీ, పద్మభూషణ్; పద్మ విభూషణ్ పురస్కారాలతో పాటు భారతదేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమయిన భారతరత్న పురస్కారాన్ని కూడా అందుకున్న భాగ్యశాలి అతడు. అతనిపై సరస్వతీదేవి కటాక్షం పుష్కలంగా వున్నది. కానీ, లక్ష్మీ కటాక్షమే అంతగా లేదు. అతని తోటి వాద్య కళాకారులందరూ మహారాజ భోగాల ననుభవించినారు. కానీ అతను మాత్రం 'ఫకీరీ' జీవితాన్నే గడిపినాడు.

ఇంత చెప్పినా సోమాఘోష్ గురించి చెప్పకపోతే ఈ వ్యాసం అసంపూర్తిగా మిగిలిపోతుంది. ఆవిడెవరు. అంటే ఒక మధుర గాయిక. ఆమె పాడే బనారసీ అంగ్ ఠుమ్రీలు జనరంజకమైనవి. భారత ప్రభుత్వం ఆమెను పద్మశ్రీతో గౌరవించింది.




డా. సోమాఘోష్ తన 'గురుమా' భాగేశ్వరీదేవి సంస్మరణ సభ జరుపుతున్న సమయంలో భారతరత్న ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్ షహనాయి కచేరీ యేర్పాటు చేసింది. ఉస్తాద్ అక్కడికి చేరుకోవడం కొంచెం ఆలస్యమైనందున శ్రోతల కోరిక మేరకు సోమాఘోష్ వేదికనెక్కి కాఫీరాగంలో ఒక ఠుమ్రీ పాడడం మొదలుపెట్టింది. నాల్గయిదు నిమిషాలు పాడిందో లేదో ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్ వచ్చినాడని హడావుడి మొదలయింది. సోమాఘోష్ గాత్రం ఆగిపోయింది. బిస్మిల్లాఖాన్ కారుదిగి పరిగెత్తుతున్నట్లు నడుస్తూ, **"ఎవరు? ఎవరు? పాడుతున్నవారు. ఆ కంఠంలో నా షహనాయి పలుకుతున్నది"** అంటూ చిన్నపిల్లవాని వలె వచ్చి సోమాఘోష్‌ను దగ్గరికి తీసుకొని **'నీ కంఠంలో నా షహనాయి పలుకుతున్నదమ్మా!'. "ఈనాటి నుంచి నువ్వు నాకు దేవుడిచ్చిన కుమార్తెవు. నా సంగీతానికి వారసురాలివి. నీతో జుగల్‌బందీ చేస్తాను"** అన్నాడు. సోమాఘోష్ సంతోషంతో తబ్బుబ్బిబ్బిపడిపోయి 'బాబా' అని మాత్రం పిలువ గలిగింది. తానెక్కడ? ఉస్తాదెక్కడ? ఆయనతో కలిసి జుగల్‌బందీ చేయడమేమిటి సోమాఘోష్ భయపడిపోయింది. ఖాన్‌సాహెబ్ ఆమె భయం పోయేట్లుగా మాట్లాడి కొన్ని మెళకువలు నేర్పి తనతో జుగల్‌బందీకి తయారు చేసినాడు.



వారణాసిలోని బిస్మిల్లాఖాన్ నివాస గృహం

# హేమంత సీమంతిని! సంక్రాంతి

మానవ జీవన గమనంలో పండుగలు
జీవన మూల్య రుచుల్నిస్తుంటాయి
తెలుగుల వెలుగుల ప్రస్థానంలో
సంస్కృతీ విరిశ్రుతి – సంక్రాంతి!!
సంక్రాంతి నెలగంట – సంతృప్తులింటింట సన్నాయి సరిగమలు
సరదాల మురిపాలు – స్వాగతాలాపనలు

మేషం నుంచి మీనం దాకా సాగే
సౌరగమనంలో ద్వాదశ రాశులు, సంక్రమణలు
ఉత్తర దక్షిణ అయనాలు, మకర కర్కాటక సంక్రమణాలు
మించి ఉత్తరాయణ కాలం – ముక్తి పథం
ఆరుగాలం శ్రమించిన రైతన్నల
కలల పంట ముంగిట పసిడిరాసులు
గరిశెల గాదెల నింపుకోవడం
కన్నుల పంటగా విందులు వినోదాల ఆటపట్టవుతుంది
విలసిల్లే సంభ్రమల సంక్రాంతి సంబరాలు
ఆనందాల రసకేళి–పెద్దలపేరిట దానధర్మాలందించడం ఒక రీతి
భోగిమంటల క్రాగి భోజ్యవంటలు గ్రోలడం
పెద్ద పండుగనాటి ఆనందహేలలు
కనుమనాటి గోపూజలు – కోడి పందాలు
తరాలకు నిలిచిన సంప్రదాయాలు
తరగని చెరగని జాతి సంపదలు
గతాల మధురస్మృతుల్లోకి తిరిగి ప్రయాణించడం
నేటి తరానికి ఆ“దర్శనీయం” కావాలి
జియ్యరుల హరిలో రంగ కీర్తనలు
పెద్దకోటును తొడిగిన పెనులింగమూర్తులు
బుడబుక్కవేషాల వింత ఆలాపనలు ఆకర్ణామృతాలు
పుష్యమాసపు సుధలు కనువిందు చేస్తుంటాయి
గొబ్బిళ్ళపాటలతో గుమ్మిళ్ళు పురివిప్పుతుంటాయి
వైకుంఠపాళీలు – వసుధ సూర్యరథాల్ని తలపిస్తుంటాయి
ధనుర్మాసం – ముక్తిమార్గపుక్ష్మి మార్గశీర్షం
మనోవిజ్ఞానపు సంస్కృతుల విరిశ్రుతి
“సంక్రాంతి” మురిపాల ముగ్ధబంతి!!

**వి.యస్.ఆర్.ఎస్.సోమయాజులు**
**ఫోన్ : 9441148158**

సోమాఘోష్ ద్వారా నెలకొల్పిన ‘మధుమూర్ఛన’ సంస్థ వారి ఆధ్వర్యంలో పార్లమెంట్ భవన్‌లో జుగల్బంది యేర్పాటయింది. దానిపేరు ‘రస్‌బర్సే’ అన్నారు. శ్రావణమాసం వర్షఋతువులో యేర్పాటయిన సభ అది. రసవర్షం అనుకోవాలి. ఎంత ఔచిత్యంతో కూడిన పేరది! ఈ కార్యక్రమాన్ని అన్ని తానై విజయవంతంగా నిర్వహించినవారు గౌరవనీయులు బాల్‌ఠాక్రేగారు!

ఆ కార్యక్రమంలో ఆనాటి రాష్ట్రపతి గౌ. అబ్దుల్ కలాంగారు, ప్రధాని, గౌ. వాజపేయిగారు ఇంకా ప్రముఖులు పాల్గొన్నారు. అదొక అపూర్వ సన్నివేశం. అందరూ తన్మయంగా విన్నారు చూసినారు. అబ్దుల్ కలాంగారయితే ముగ్ధులయినారు. ఆనందం పట్టలేకపోయి నారు. ఈ సంగీతం అపురూపమైనది. నాకు ఇంకా తనివి తరలేదు. మరొక్కమారు తనకోసం మొగల్ గార్డెన్‌లో కచేరీ చేయాలని ఆహ్వానించి కచేరి చేయించుకొని మురిసిపోయినాడు. అదే సమయంలో తాను రాసిన ‘విష్ ఫర్ ఆఫ్ జాస్మిన్’ అనే ఆంగ్ల కవితకు బాణీ కట్టి గానం చేయవలసిందిగా డా. సోమాఘోష్‌ను కోరినాడు తర్వా ఆమె అలాగే పాడింది.

భారతరత్న ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్ సంగీతం మధురమైనది. ఆయనతోపాటు ఉస్తాద్ విలాయత్ ఖాన్ సాహెబ్ సితార్‌తో, ఉస్తాద్ అమ్జదలీ ఖాన్ సాహెబ్ సరోద్‌తో జుగల్‌బందీలు చేసిన రికార్డులు లభిస్తాయి. కానీ పండిత్ వి.జి.జోగ్ వాయులీన్‌తో చేసిన జుగల్బంది అపురూపమైనది. వారిద్దరూ వాయించిన మారుబిహాగ్ దుర్గా, బహర్ రాగాలు తప్పకుండా వినాలి. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్‌కు ఇష్టమైన రాగాలు యమన్ కళ్యాణ్, పూర్యా ధనాశ్రీ, మాల్‌కౌంన్స్ మొ॥నవి. అతను వాయించే భైరవి రాగమయితే అప్రతిమానమైనది.

ఒక తరం గడిచిపోయింది. ఈనాడు ఖాన్ సాహెబ్ లేడు. కానీ అతనందించిపోయిన సంగీత వారసత్వం మిగిలి వున్నది. కేంద్ర సంగీత నాటక అకాడమీ వారు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సాహెబ్ మీదున్న గౌరవంతో ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కారాన్ని నెలకొల్పి ఔత్సాహికులైన యువకులకు, వారు చేస్తున్న సంగీత సేవకు గుర్తింపుగా ప్రదానం చేస్తున్నారు. బిస్మిల్లాఖాన్ సాహెబ్ ఈనాడు మనమధ్య లేకపోయినా అతడందించి పోయిన అసంఖ్యాకమైన రాగాల ఖజానా ముందుతరాల కోసం నిక్షిప్తమై వున్నందుకు సంతోషించాలి.



కీ.శే. బి.ఎన్.శాస్త్రి
అముద్రిత సిద్ధాంత గ్రంథం

# శాసనములలో తెలుగు భాషా పరిణామము

విజయనగర రాజుల కాలమున వెలసిన శాసనములు సంస్కృతములోను, తమిళాంధ్ర కర్ణాట భాషలలోను వేయింపబడినవి. ఈ అధ్యాయమున విజయ నగరాధీశుల కాలపు శాసనములతో పాటు గజపతుల శాసనములలోనితెలుగు భాషా పరిణామము గూర్చి వ్రాయబడినది. శాసనములోని గ్రామ నామములు, మండలముల పేళ్ళు పేర్కొనబడినవి. వింత పదములు వాటి అర్థములు తెలుపబడినవి. రూప వైవిధ్య పదములకు దాహరణము లొసంగ బడినవి. ల,ళ, న,ణ. శ,స, చ,శస తద,బు,రి అక్షరములు శాసనములందు తారుమారుగా వ్రాయబడినవి. వికర్షణమునకు ఉదాహరణము లీయబడినవి. ఈ కాలపు శాసనములందు వింత అక్షరమైన... కనిపించడం లేదు. శకటరేఫము అనుస్వారము, అనుసార్వమునకు బదులు వర్గానునాసికాక్షరములు వ్రాయబడిన చోట్లు గల శాసన భాగము లుదహరింపబడినవి. శాసనములలోని బహువచన ప్రత్యయములు, విభక్తులు, విభక్త్యంగములు సర్వనామములు, సంఖ్యా వాచకములు, విశేషణములు ఉదాహరణ పూర్వకంగా వివరించబడినవి. క్రియలు– క్రియాజన్య విశేషణములు, క్త్వార్థక రూపములు, తద్ధర్మ, భవిష్య సముచ్చయార్థకములు ఉంచబడినవి. విజయనగర శాసనములలోని సంధులు పాటింపబడిన వాక్య భాగములు, విసంధిగా వ్రాయబడిన చోట్లు ఉదాహరణ పూర్వకంగా చూపబడినవి. ఈ కాలపు శాసనములలోని వాక్యములు ఉదాహరింపబడినవి. సమాసములు తెలుపబడినవి.

విజయనగర రాజుల కాలమున వెలసిన శాసనములిందు అచ్చటచ్చట అన్య భాషా పదములు కనిపించుచున్నవి. అప్పటికే కన్నడ పదములు, ఉర్దూ, అరబీ, పారసీ, మరాఠీ పదములాంధ్రమున స్థిరముగా నిలిచిపోయినవి. అన్యభాషా పదములకు సంబంధించిన విషయము పదియవ అధ్యాయమున వివరింపబడినవి.

## పదవ అధ్యాయం.. గోలకొండ నవాబులు

ఆంధ్ర దేశమును పాలించిన కుతుబ్షాహి రాజుల చరిత్రయే గోలకొండ రాజ్య చరిత్ర. మలిక్ కులీ కుతుబుల్కీ క్రీ.శ.1512 లో సుల్తాన్ కులీకుతుబ్‌షా అను పేర రాజయ్యెను. ఇతడు క్రీ.శ.1512–1543 వరకు పాలించెను. ఈతని వంశీయులు 1687 వరకాంధ్ర దేశమును గోలకొండ రాజ్యమను పేరుతో పాలించిరి. ఈ వంశమున జంషీద్ కుతుబ్షా, ఇబ్రాహీం కుతుబ్షా, మహ్మద్ కులీ కుతుబ్‌షా, అబ్దుల్లా హుసేన్ కుతుబ్‌షా, అబ్దుల్లా హుసేన్ కుతుబ్‌షా, అబుల్ హసన్ కుతుబ్‌షా అను నవాబులు ముఖ్యులు.

కుతుబ్షాహీల పరిపాలనా కాలము మత సహనమునకు, వాఙ్మయ సేవకు సౌధ నిర్మాణమునకు ప్రఖ్యాతి వహించినది. ఈ రాజులు మహమ్మదీయులై యుండియు హిందూ దేవాలయములకు దానములు చేసినారు.

వీరి కాలమున ఫారసీ, ఉర్దూ, అరబీ భాషలతో పాటు ఆంధ్ర భాషయు వృద్ధి చెందెను. మహమ్మద్ కులీ కుతుబ్‌షా కాలమున వైజ్ఞానిక, సాంస్కృతిక, సాహిత్య కళా రంగములందాంధ్ర దేశము ముందంజవేసెను. అబుల్ హసన్ తానీషా కాలమున ఉర్దూ భాషకొక విశిష్ట రూపము కలిగెను. ఈ భాషలో మహారాష్ట్ర, తెలుగు, కన్నడ, పారసీ, మరాఠీ భాష పదములు వచ్చి చేరినవి. ఈ భాషా పదములు జనసామాన్యమున వాడుకలోనికి వచ్చి క్రమక్రమంగా స్థిరపడి పోవుటయే గాక, గోలకొండ నవాబుల కాలము నందు వెలసిన శాసనములందు సైతము కనిపించుచున్నవి.

ఒక భాషకు అన్య భాషలతో, ఒక భాష మాటాడువారికి అన్య భాషలు మాటాడు ప్రజలతో సంబంధము కలిగిన కొలది ఆయా ప్రజల భావములను ఆచారములను, ఆయా భాషా పదములను గ్రహించుట సహజం. రాజకీయ ప్రాబల్యము, మత, సాహిత్య ప్రాచుర్యము వలన వివిధ భాషలు సన్నిహితమగుట వలన, ఆయా భాషలలో పరస్పరము పదముల, భావముల ఆదాన ప్రదానములు జరుగును. గోలకొండ నవాబుల కాలములో ఆంధ్ర భాషయందిట్టి పదములు చేరినవి.

గజనీ దండయాత్రలు క్రీ.శ.1001–1038 వఱకు భారతావనిపై జరిగినవి. అటు పిమ్మట ఘోరీ దండయాత్ర లారంభమైనవి. క్రీ.శ.1296లో దక్షిణా పథమున దేవగిరి యాదవ రాజ్యముపై ఢిల్లీ సుల్తానుల మొదటి దండయాత్ర జరిగినది. ఆంధ్ర దేశమున ఓరుగల్లుపై క్రీ.శ.1303–1304–1325 వరకు మహ్మదీయుల దండయాత్రలు జరిగినవి.

క్రీ.శ.1313లో కంపిల దేవరాయల గుత్తి రాజ్యభాగములు అనంతపురము, కర్నూలు, బళ్ళారి ప్రాంతములు ఉలుఘ్‌ఖాన్ కైవసము చేసికొనెను. ఉలుఘ్‌ఖాన్ ఉద్యోగియైన సాలాఉల్వి క్రీ.శ.1324 లో రాజమహేంద్రవరమును నివాస స్థలముగా నేర్పర్చుకొనెను. క్రీ.శ.1347 వ సంవత్సరమున బహమనీ రాజ్య స్థాపనము జరిగెను. క్రీ.శ.1347–1565 వరకు బహమనీ విజయనగర రాజ్యముల మధ్య యుద్ధములు సంభవించెను. క్రీ.శ.1512 నుంచి 1687 వరకాంధ్ర దేశములో తెలంగాణ

ప్రాంతమును, తీర ప్రాంతమును గోలకొండ నవాబుల యేలుబడిలో నుండెను. క్రీ.శ.1713 నుంచి నిజాముల నవాబులతో తెలుగు ప్రజలకు సంబంధము కలిగెను.

ఈ మహ్మదీయ రాజుల పరిపాలనా కాలమున మక్తబులు, మదరసాలు స్థాపింపబడినవి ఆంధ్ర దేశమున ఈ విద్యా సంస్థల ద్వారా అరబీ, ఉర్దూ, పారసీ భాషలు వ్యాపించినవి.

ఆంధ్ర దేశమునకు కళింగ దేశముతో ఖారవేలుడు, కపిలేంద్ర గజపతి, లాంగూల గజపతుల కాలము నాటి నుండియు సంబంధ మున్నను, ఒరియా భాషా ప్రభావమాంధ్ర భాషపై నంతగా కాన్పింపదు.

మరాఠీ వారికి తెలుగు వారికి సంబంధము కలదు. పాల్కురికి సోమనాథుని 'పండితారాధ్య చరిత్ర' వలన శ్రీశైల యాత్రకు ఆరెవారు మహారాష్ట్రులు వచ్చుచుండిరని తెలియుచున్నది. ఆరెవారు కొందరాంధ్ర దేశమున స్థిర నివాసులైనారు. ఛత్రపతి శివాజీ మహారాజు కాలముననూ, అటు పిమ్మటను పశ్చిమాంధ్రముపై మహారాష్ట్రుల దండయాత్రలు జరిగినవి. మహమ్మదీయు లాంధ్ర దేశమును పాలించుట వలనే ఈ మహారాష్ట్ర పదములు కొన్ని ఆంధ్ర ప్రజల వాడుక భాషలో జేరినవి. దానికి కారణమాంధ్ర దేశముననున్న మహమ్మదీయులపై మహారాష్ట్రుల దండయాత్రలు. మహారాష్ట్ర పదము లాంధ్ర భాషలో స్థిరముగా నిలిచిపోయినవి.

కవి సార్వభౌముడగు శ్రీనాథుని కాలము క్రీ.శ.1360–1450. ఇతని భీమఖండము బెండపూడి అన్నమాయాత్యుని కంకిత మీయబడినది. అన్నయామాత్యుడు క్రీ.శ.1420 ప్రాంతమున రాజమహేంద్రవర రెడ్డి రాజుల మంత్రియయ్యెను. ఇతనికి అరబీ, తురుష్క, పారసీక భాషలు వచ్చుననియు అహమదుషాకు కాకితముపై పారసీక భాషలో జాబు వ్రాసెననియు, శ్రీనాథుడు గ్రంథావతారికలో అన్నయామాత్యుని గుణగణములను ప్రశంసించుచు వ్రాసినాడు. కావున క్రీ.శ. 1400 నాటికే అరబ్బీ, తురుష్క, పారసీక భాషలాంధ్ర దేశ రాజకీయ వ్యవహారమున వాడుకలో నుండెనని చెప్పవచ్చు.

తెలుగు శాసనములందు 15 వ శతాబ్ది ఉత్తరార్ధము నుంచి అన్యదేశ్యములు కనిపించుచున్నను తత్పూర్వమే రాజకీయ రంగమున నవివాడుకలో నుండెనని చెప్పవచ్చును. రాజకీయ, మత, వ్యాపార, సాంఘిక, సాంస్కృతిక సంబంధములున్ననే కానీ, జన సామాన్యమున అన్య దేశ్యములు వాడుకలోనికి రావు. పర్షియను భాష 15 వ శతాబ్ది నాటికే రాజకీయ రంగమున వ్యాపించినది. అన్య భాషా పదముల నర్థము చేసికొని ప్రయోగించుట కానాటి ఉద్యోగులు, పరిచారకులు, సైనికులు, వ్యాపారులు ప్రయత్నించినారని చెప్పవచ్చు. కావున మత, సాంఘిక, రాజకీయ వ్యవహార వ్యాపార సంబంధమైన అన్య భాషాపదములు, జన సామాన్యమున 100,150 సంవత్సరముల నుంచి వాడుకలో నుండుట వలన 15 వ శతాబ్ది తెలుగు శాసనముల లోనికి ఎక్కినవి.

క్రీ.శ.15 వ శతాబ్ది ఉత్తరార్ధము నుంచి తెలుగు శాసనములందన్య దేశ్య పదములున్నవి. ఆయా పదములు అచ్చులలోను హల్లులలోనూ మార్పునొందుట భాషా స్వభావమునకు విరుద్ధము కాదు. అన్యదేశ్య భాషలలోని వర్ణ సమామ్నాయములోని కొన్ని ధ్వనులు మన తెలుగు వర్ణ సమామ్నాయములో లేనందు వలన గానీ, నేడు తెలుగు శాసనములందు కనిపించు అన్యదేశ్య పద స్వరూపమునకు శాసన లేఖకుల పొరపాటు వలననో లేక శాసనములు చెక్కిన వారి భాషా జ్ఞానరాహిత్యము వలననో, లేక ఈ పదము లానాటి వారిచే నెట్లుచ్చరింప బడెనో తెలియకపోవుట వలననో, ఉచ్చారణములోను ధ్వనులందును మార్పు గల్గుట సంభవించినది.

గోలకొండ నవాబుల కాలమందును, మొగలు రాజుల పరిపాలనా కాలములోను వేయింపబడిన శాసనములలోని అరబ్బీ,పారసీ, ఉర్దూ, హిందీ, మరాఠీ, ఒరియాది భాషా పదములను తెలిసికొనుట వలన ఆనాడు తెలుగు భాషలో అన్య భాషా పదములు రాజకీయాది కారణముల వలన వచ్చి చేరినవని యూహించుట కవకాశమున్నది. ఈ అన్యదేశ్య పదములు గల శాసనములలో ముఖ్యమైన శాసనము లీక్రింద నుదహరించిన గ్రంథములందు ప్రకటించబడినవి.

# మూసీ పదవినోదం - 25

## సమాధానాలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 శు | భాం | శు | డు | X | 10 తే | గ | 13 ము |
| 2 భం | గ | ప | ర | 8 చు | ట | X | న్క |
| 4 భా | క | X | 7 పె | ర | దే | నె | లు |
| 5 వు | ము | 6 క | X | 11 చు | రు | కు | X |
| క | X | 9 నీ | 16 క్లొ | ర | కు | నే | 15 ను |
| X | 12 కా | ని | మ్ము | X | 14 లు | క | లు |
| 17 నా | లు | క | X | 19 చా | కు | X | మా |
| 18 నా | వ | X | 20 ఆ | న | X | 21 త్తో | డు |

# 'రచన'కు అర్ధ శతాబ్దం

**నల్ల భూమయ్య,** ప్రముఖ రచయిత

## 50 ఏండ్ల క్రితం

26 జులై 1970 నాడు ***'మారుతున్న సామాజిక విలువలు - సమాజం పట్ల రచయితల బాధ్యత'*** అన్న అంశం మీద 'యువభారతి' సాహితీ సంస్థ ఆంధ్ర సారస్వత పరిషత్తు భవనంలో సాహిత్యగోష్ఠి నిర్వహించింది. ఈ గోష్ఠిని నిర్వహించడానికి ముందే 37మంది సాహితీమూర్తుల ప్రసంగ పాఠాలను 'రచన' అన్న పేరుతో పుస్తకంగా ప్రచురించారు. ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు గారు 'రచన' పుస్తకాన్ని ఆవిష్కరించి, గోష్ఠిని ప్రారంభించారు.

'రచన'లో ప్రచురింపబడ్డ 37మంది సాహితీమూర్తుల ప్రసంగ పాఠాల్లోంచి నేను కేవలం మూడవవంతు సాహితీమూర్తుల ప్రసంగ పాఠాల్లోని కొంత భాగాన్ని గానీ, కొన్ని పేరాలను గానీ, కొన్ని పంక్తులను గానీ యిక్కడ స్పృశిస్తాను.

యువభారతి అధ్యక్షులు శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తిగారు తమ ప్రసంగ పాఠంలో 'రచయిత బాధ్యతలు' అనే మాట కళాసృష్టికి గొడ్డలిపెట్టు అని అభిప్రాయపడినారు.

ఈ గోష్ఠి సమావేశకర్త శ్రీ వంగపల్లి విశ్వనాథంగారు అయస్కాంతం ఇనుమునే ఆకర్షిస్తుంది, పసిడి విలువ దానికేం తెల్సు అంటారు - సమాజాన్ని చెడు ఆకర్షించినంతగా మంచి తన ప్రభావాన్ని చూపదు అన్న అర్థంలో. ఇక వక్తల ప్రసంగ పాఠాల్లోని అంశాల్లోకి ప్రవేశిస్తాను.

### మారుతున్న విలువలు - రచయిత బాధ్యత : శ్రీ సంజీవ్‌దేవ్

రచయిత ప్రధానంగా రసస్రష్ట మాత్రమే గానీ ఉపదేశకుడూ, సంఘ సంస్కర్త కాదు. లోకాన్ని మరమ్మత్తు చేయాలని రచయిత కంకణం కట్టుకుంటే ఆ రచనలో రసపుష్టి నశించి కేవలం ప్రచార సాహిత్యంగా తయారౌతుంది. విశ్వశ్రేయస్సును వహించాల్సింది సంఘ సంస్కర్తలూ, ప్రజా సేవకులే గానీ, రచయతలు కాదు. రచయితలమీద సంఘాన్ని సంస్కరించాల్సిన బాధ్యత లేదు.

మార్పు సహజం. లైంగిక విషయాల్లో కూడా విలువలు మారిపోయినవి. నియతి రాహిత్యం, స్వేచ్ఛ, వరసకాని ప్రేమ మొదలైనవన్నీ ఫ్రాయిడ్ స్థాపించిన మనో విశ్లేషణలకు అనుగుణంగా వున్నాయి. సాంప్రదాయిక నైతిక విలువలతో కొలిస్తే యివి మంచివి కాకపోవచ్చు. కానీ, మారుతున్న విలువల కొలతలకు ఇవి చెడ్డవి కావు. ఇటువంటి విలువలకు రచయిత విలువ యివ్వకపోతే తాను అసత్యంలో సంచరిస్తున్నట్లే అవుతుంది. జీవితపు వాస్తవానికి దూరమవుతాడు. రచయిత బాధ్యత అద్దమూ - దీపమూ రెండు రూపాల్లోనూ రూపొందాలి. అద్దం తన ఎదుట వున్నదాన్ని వున్నట్టుగా ప్రతిబింబిస్తుంది. దీపం కనబడని వాటిని దర్శింపచేస్తుంది. అద్దం వాస్తవికతకు చెందితే దీపం ఆదర్శవాదానికి చెందుతుంది. జీవితం ఎట్లా వున్నది అన్నదాన్ని చిత్రించినట్లే 'ఎట్లా వుండాలి' అనేదాన్ని కూడా చిత్రించాలి.

### రచయిత - సాంఘిక బాధ్యత : శ్రీ ఆర్.ఎస్.సుదర్శనం

సృజనాత్మక రచయిత పదిమదికి సరదా కలిగిస్తూ ఉండడం సాంఘికంగా తన కర్తవ్యం నిర్వర్తించినట్లు కాదా? నిజాయితీ, ధైర్యం వంటి గుణాలు జీవితానికే కాదు, రచనకూ అవసరమే. అప్పుడే ఆ రచన సమాజానికి ఉపయోగపడుతుంది.

### మారుతున్న విలువలు - విమర్శకుల కర్తవ్యం
### : డా. దివాకర్ల వేంకటావధాని

కాలమును బట్టి సారస్వతపు విలువలు కూడా మారుచుండును. సంస్కృత లాక్షణికులు కావ్య ప్రయోజనాల్లో ఉపదేశాన్ని ఉపేక్షింపక పోయినను, ఉపదేశము కన్న ఆనందమునకే మొదటి ప్రాధాన్యత నొసంగిరి. కాలానుగుణంగా యివి మారుతూ వస్తున్నవి. ఆదునిక యుగారంభము వరకును వెలువడిన వాఙ్మయమున సంఘదృష్టి తక్కువగా కనిపించును.

కావ్యమానందము కొరకే, కావ్యముపదేశము కొరకే, కళ కళ కొరకే, కళాకావ్యములు సంఘ శ్రేయము కొరకే అను నభిప్రాయము లలో ఒక్కొక్క కాలమున నొక్కొక్క దానికి ప్రాచుర్యము లభించినది. ఆ ప్రాచుర్యమును బట్టియే కవులు రచనలు సాగించిరి. వాని విలువయు తదగుణముగనే వర్ధిల్లినది. అందుచే విమర్శకులు మారుచున్న విలువల దృష్టియందుంచు కొనవలసిన అవశ్యమెంతైన నున్నది.

రచయితలు విమర్శకుల సూచనలను పరిశీలించి యుపాధేయము లైన వానిని గ్రహింపవలయును. ఈవిధముగా విమర్శక రచయితల కపహార్యమైన సంబంధమున్నది. ఆ సంబంధమును గుర్తింపబడని నాడు విమర్శకుల దారి విమర్శకులది, రచయితల దారి రచయితలది అగును. అప్పుడు ఒకదాని వలన నింకొకదానికి ప్రయోజన ముండదు. ఆధునిక కాలమున నట్లే జరుగుచున్నది.

### రచయితలు - విమర్శకులు : శ్రీ కె.వి.రమణారెడ్డి

సాహసమంటే సరికొత్త ప్రయోగమంటే భూతంలా కన్పించడం సంప్రదాయవాదులకు రివాజే. మూసలో పోసి తీసినట్లుగా రచనలు వెలువడే రోజుల్లో కొత్త పుంతలు తొక్కేవాళ్ళకు విమర్శకుల నుండి తీవ్రమైన వ్యతిరేకత వెలువడుతుంది.

విమర్శకుడు త్రికాలవేది కాదు. అలా అహంకరించేవాడు మారు పడక తప్పదు. తెలుగులో భావకవిత్వం రెక్కలు పూన్చుకుంటున్న రోజుల్లో అక్కిరాజు ఉమాకాన్తుడు కూడా యిలా ఏటికి ఎదురీదబోయి (ప్రతికూల విమర్శలు చేసిన కారణంగా) రెక్కలు విరుచుకున్నవాడే.

దోషాలు ఎంతటి కొమ్ములు తిరిగిన రచయితలోనైనా వుంటాయి. దోష నిరూపణమొక్కటే విమర్శకుని పనిగాదు. మేఘంలోని నల్లదాగునే చూసి దాని మెరుగంచును చూడకపోతే ఎట్లా? విమర్శ పాదరసం వెలిసిన అద్దంలాంటిది కాగూడదు.

రచయితకూ పాఠకుడికీ మధ్య విమర్శక నామధేయుడై మూడో మనిషి వచ్చి దూరి ఉభయులకూ అన్యాయం చేయడం కంటే రచయితే విమర్శకుని రూపం దాల్చితే నయం కాదా? టి.ఎస్. ఇలియట్ అలాంటివాడే. మన శ్రీశ్రీ, విశ్వనాథ కూడా విమర్శకులు కూడానూ.

విమర్శక వ్యాపారమనేది స్వతంత్ర రచనోత్సాహం మీద నీళ్ళు చల్లేటటువంటి దంటారు కొందరు. విమర్శ అనేది పరోపజీవి మాత్రమేనని కూడా ధ్వని. ఇది అందరికీ అన్ని కాలాల్లోనూ వర్తించవల్సిన సార్వజనీనమైన సత్యం కానక్కరలేదు. కవిగా రాణించలేక విమర్శకు పూనుకునేట్లు విమర్శకులను ఆక్షేపించడ మన్నది అన్ని కాలాల్లోనూ, దేశాల్లోనూ వుంది. ఇది కూడా సార్వజనీన మైన యదార్థం కాకపోవచ్చు.

విమర్శకుడు పరోపజీవి మాత్రమేనా? నిజమే. రచన అనే ఆధారం లేకుండా విమర్శ సాగే వీలులేదు. విమర్శకుని సాయం లేకుండా గొప్ప రచన కూడా నిర్లక్ష్యం వాతబడి మాటుబడి ఉండవచ్చు. రచయిత – విమర్శకుడు ఒకే చేతిలోని పక్కపక్క వేళ్ళు అంటే బాగుంటుంది.

**రచయితలు – ప్రభుత్వం : అక్కిరాజు వాసుదేవరావు**

ప్రజలకు ఉత్తమ వినోదాన్ని, విజ్ఞానాన్నీ, ప్రబోధాన్ని కలిగించే ఉత్కృష్టమైన మార్గదర్శకమైన సాహిత్యాన్ని సృష్టించడం రచయిత ధర్మం. అతని భావనా పరిధికి ఎల్లలు లేవు. అతని సాహితీ కృషికి అసంబద్ధమైన పరిమితులు, నిర్బంధాలు విధించే అధికారం ఎవ్వరికీ లేదనీ అనుకోవచ్చు. తన కాలానికీ, యుగానికీ సంబంధించిన ధర్మాన్ని తన రచనల్లో ప్రతిఫలింపజేయడం ఉత్తమ రచయిత లక్షణం.

**సాహిత్యం – సంఘం – మారుతున్న విలువలు : మంజుశ్రీ**

అసలు సాహిత్యానికీ, వ్యక్తి వికాసానికీ సంబంధం వున్నదా? తద్వారా సాంఘిక విలువలను సాహిత్యం అనుశాసించగలదా? ప్రభావితం చేయగలదా? అన్న ప్రశ్నలకు అవునూ, కాదూ అన్న సమాధానాలను కూడా వితర్కించే అవకాశం లేకపోలేదు. గాంధీగారిని ప్రభావితం చేసిన సాహిత్యం అందరినీ ఎందుకు ప్రభావితం చేయలేక పోయింది? నన్ను మార్చిన పుస్తకం అని గానీ, నన్ను ప్రభావితుణ్ణి చేసిన రచయిత అని గానీ ఎవరైనా స్వానుభవాన్ని ప్రతిపాదించిన మాత్రాన దాన్ని సార్వజనీన సిద్ధాంతంగా అంగీకరించాలా అన్న ప్రశ్న ఎదురవడం లేదా? అలా ప్రతిపాదించిన వాళ్ళు సామాన్యమైన ప్రమాణాలకు అతీతులుగానే చెప్పాలి.

భావకవిత్వం, నవ్య కవిత్వం, అభ్యుదయ కవిత్వం, దిగంబర కవిత్వం వీటివల్ల సాంఘిక ప్రయోజనమేదో సిద్ధిస్తుందనుకోవడం భ్రమ. సాంఘికమైన సమస్యలను ఆర్థిక, రాజకీయమైన పరిణామాలే పరిష్కరింపగల్గుతాయి. అంతేగానీ సాహిత్యంలో బయలుదేరే చిల్లర మల్లర ధోరణులు సాంఘికమైన గతిని మార్చడం కల్ల. సాహిత్యం విధిగా సాంఘిక ప్రయోజనాన్ని సిద్ధింపజేయాలంటే, అటువంటిదే ఉత్తమ సాహిత్యం అనుకుంటే కృష్ణశాస్త్రి కవి గాడు, కాళిదాసు అంతకుముందే కాదు. సాహిత్యం సాధించే సాంఘిక ప్రయోజనం పరిమితమైనదే.

సర్వసంగ పరిత్యాగులమని చెప్పుకునే ఆధ్యాత్మికాచార్యులు ప్రచారం కోసం, పేరు ప్రతిష్ఠల కోసం రాజకీయ నాయకులను, అధికార వర్గాన్ని ఆశ్రయిస్తుంటారు. స్వార్థపరులు, కుత్సితులు అధికారులైనప్పుడు సాంఘిక వ్యవస్థలో అక్రమాలు తలెత్తుతాయి. చీకటి పడగానే గుడ్లగూబలు, గబ్బిలాలూ బయలుదేరుతాయి. ఇప్పుడు మన దేశంలో చూస్తూన్న పరిస్థితులివి.

ప్రభుత్వం సాంఘిక దురన్యాయాల పట్ల నిస్సహాయంగా వుండి పోవడమే గాక కొన్ని మార్లు అక్రమాలను ప్రోత్సహించడం కూడా జరుగుచున్నది. నాయకమ్మన్యులు అవినీతిని, ఆశ్రిత పక్షపాతాన్ని, అలసత్వాన్ని, అన్యాయాలను చూస్తూ వూరుకున్నారు, ప్రోత్సహించారు.

పత్రికల వాళ్ళు సాంఘికాభ్యున్నతి దృష్టితో గాక వ్యాపారదృష్టితో వ్యక్తిగతాభిమానాలతో రచనలను, రచయితల్ని ప్రోత్సహిస్తున్నారు. మనిషిలోని బలహీనతలను రెచ్చగొట్టే రచనలకే ప్రాచుర్యం లభిస్తున్నది.

**సాహిత్యము – జాతీయాకరణ – డా. సుప్రసన్న**

దేశమంటే జీవిస్తున్న మనుషులు మాత్రమే కాదు. ఇదివరలో జీవించిన, భావికాలంలో జీవింపబోతున్న మనుష్యులూ, వారి సఫల జీవనానికి కారణాలైన నదీనద పర్వతాలు, తాత్త్వికత, కళలు, సారస్వత సంప్రదాయాలు, వాటి సమాహార, సమన్విత లక్షణమే జాతీయత.

**పాఠకులు – రచయితలు : శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తి**

రచయితలకేవో బాధ్యతలుండడం అవసరమని అనుకోవడం పొరపాటు.

**విలువలు మారిన సాహిత్యము : డా. కేతవరపు రామకోటిశాస్త్రి**

రాజకీయ వాతావరణమెంత కలుసితముగా నున్నదో సాహిత్య రంగమంతకే మాత్రమును తక్కువగా లేదు. మన నేటి సాహిత్యమున సాహిత్యము కానరాదు.

ప్రజాహితము కొరకు ప్రభుత్వము, ఆనందానుభవము కొరకు ఆర్థిక విధానము, విజ్ఞానం కొరకు విద్య, సర్వమానవ విశిష్టానుభవాభివ్యక్తి కొరకు సాహిత్యము – ఇవన్నియు నిప్పుడు లేవు. వీని కలిమిని ప్రతిబింబించుట ముందు జరుగవచ్చును.

**రచనలలో సామాజిక స్వరూపం : శ్రీ కొడవటిగంటి కుటుంబరావు**

'సంఘం అంటే యిలా వుండాలి' అని ఏనాడు ఎవరు చెప్పినా వారి మాటలు అబద్ధమయ్యాయి. రచయితల అజ్ఞానం కళారూపంలో ఎంతగా ప్రచారం అవుతున్నదో చూస్తే ఆశ్చర్యం వేస్తుంది.

జలుబు చేస్తే ముక్కు చీదుకుంటూ ఉండడం చికిత్సకాదు. ధనికులు లాభాల కోసం పరిశ్రమలు నడుపుతున్నారు గానీ మీకు ఉద్యోగాలివ్వడం కోసం కాదు. వాళ్ళకు మీవల్ల లాభం లేనప్పుడు మిమ్మల్ని ఉద్యోగాల నుండి తీసివేస్తారు.

ఆరిపోయే దీపం మహా వెలుగుతుంది. విషం పుచుకునే ముందు హిట్లరు విజయగర్వంతో డాన్సు చేశాడు. ఈనాటి మన సాంఘిక వ్యవస్థలకు చావు తెలివి పుట్టుకొస్తున్నది!

**జీవితం – సాహిత్యం : శ్రీ కాళోజీ నారాయణరావు**

సాహిత్య నిర్మాణంలో విమర్శ ఒక అంగం కాదు. మానవ జీవిత విమర్శకుడు రచయిత. మానవ జీవిత విమర్శే రచన. మళ్ళీ రచన మీద విమర్శ ఏమిటి? అర్థంలేని మాట కాకపోతే!

పాఠకునికి విమర్శ ప్రయోజనం ఏమీ లేదు. రచనను నేరుగా చదివి ప్రత్యక్షంగా ఆస్వాదించడానికి పాఠకునికి స్వేచ్ఛ కావాలె. ఈ స్వేచ్ఛకు విమర్శకుడు అడ్డు తగిలి తానేదో వ్యాఖ్యానం చేస్తానంటాడు. పాఠకుడ్ని తప్పుదారులు పట్టించినా పట్టించవచ్చు. రచనను నేరుగా చదివి ఆనందించగలవాడే పాఠకుడు. విమర్శకుని సలహా ప్రకారం చదివేవాడు పాఠకుడు కాదు. విద్యార్థి కావచ్చునేమో. 'విమర్శ'ను పాఠకుడు ఏనాడూ ఆదరించలేదు, పట్టించుకోలేదు. ఏ పుస్తక విక్రేతనడిగినా ఈ విషయం రుజువౌతుంది. గురజాడను 'అకవి' అని విమర్శకులు ప్రచారం చేసినంత మాత్రాన పాఠకులు ఆయన రచనలను ఆదరించడం మానినారా? విమర్శ యొక్క ఉపయోగం మళ్ళీ విమర్శకులు కాదల్చుకున్నవారికి తప్ప పాఠకులకూ లేదు, రచయితలకూ లేదు.

సమాజంలో విలువలను మార్చగలనన్న విశ్వాసం, ధీమా, మార్చవలెనన్న ఆతురత రచయితలకు వుంటుంది. అదంతా వట్టి భ్రమే. రచయితకుండే ఆతురతను బట్టి గానీ, అతని ధీమాకు అనుగుణంగా గానీ విలువలు మారవు.

సమాజం మీద సాహిత్యం వేసే ముద్ర అతి స్వల్పం. ఉదా: వాల్మీకి రామాయణం రాయకముందు ఏకపత్నీవ్రతులు లేరా? ఇతరుల భార్యలను ఎత్తుకుపోయే రావణులు లేరా? ఉండే ఉండాలి. ఎవడూ రామాయణాన్ని విన్నందువల్ల ఏకపత్నీవ్రతుడు కావడం లేదు. అదేవిధంగా యితరుల భార్యలను ఎత్తుకుపోయే తత్త్వం వున్నవారు రామాయణాన్ని విని తమ అలవాటును మార్చుకోవడం లేదు. మునిమాణిక్యం వారి కాంతం కథలను చదివిన తర్వాతనే సంసార పక్షానికి మారిన స్త్రీలు ఎంతమంది వుంటారు? చలం నవలలను చదివి కుటుంబ జీవితాన్ని అరాచకంగా మార్చుకున్న వారెందరు? ఉండరనే నా విశ్వాసం ఉంటే బహుస్వల్పం. వారి పుస్తకాలు అమ్ముడుపోయిన దానితో, ఆ గ్రంథాల పాఠకుల సంఖ్యతో పోల్చితే ఇటువంటివారి సంఖ్య అగణ్యం.

ఎవరైనా ఒక వ్యక్తి ఏకపత్నీవ్రతుడో, సంసార పక్షో లేదా విప్లవ వీరుడో అవుతున్నాడంటే అతడు రామాయణం, కాంతం కథలు, మహాప్రస్థానం పాఠకుడైనందువల్ల కాదు. అతని వ్యక్తిగత టెంపరుమెంటు వల్ల, టెంపర్‌మెంట్ వ్యక్తికి ఒక రకమైన సంస్కారాన్ని అభిరుచిని, అలవాట్లనూ కలుగజేస్తుంది. దాన్ని బట్టి ఆ వ్యక్తి తన రచయితను, సాహిత్యాన్ని ఎంచుకుంటాడు.

ఎన్నో సంఘటనలు జరుగుతుంటాయి మన చుట్టూ. ఒకే సంఘటన అందరినీ ప్రభావితులను చేయదు. ఒకేరీతిన అసలే చేయదు. జీవితాల్లో వున్నంత వైవిధ్యం సాహిత్యంలోనూ వుంటుంది. మానవ జీవితానికి ఒక ఖచ్చితమైన నిర్వచనం, పద్ధతీ లేనట్లే సాహిత్యానికీ లేదు. ప్రతీ సాహిత్య స్రష్టదీ ఒక ప్రత్యేకమైన దారి. ఎవరిదారి వారిదే. సాహిత్యం అంటే ఇట్లానే వుండాలీ అని ఖచ్చితమైన సూత్రాలు చేస్తే వాటి ఉల్లంఘనలో జరిగినంతగా ఆచరణలో జరగదు. విమర్శకులూ, అలంకార శాస్త్రజ్ఞులూ కొన్ని సూత్రాలనూ, పద్ధతులనూ రూపొందిస్తూనే వుంటారు. అవన్నీ ట్రంకు రోడ్ల వంటివి. కార్లు, సున్నితమైన వాహనాలను ఉపయోగించే స్వల్ప సంఖ్యాకులకు మాత్రమే వాటి ఉపయోగం. వారికి ఉపకరించేది కాలిబాటనే. ట్రంకురోడ్డు మీది ప్రయాణానికి వేగం, దిశ మొదలగు కట్టుబాట్లు అనేకం. స్వేచ్ఛ ఉండదు. కాలిబాటలోనే స్వేచ్ఛ. ఉన్న బాట అనుకూలం కాదనుకున్నప్పుడు కొత్తబాటలను రూపొందించు కుంటారు. జీవితలక్ష్యం ఆనందప్రాప్తి.

సామాన్య వ్యక్తికీ, రచయితకూ తేడా ఎక్కడ వుంటుందో పరిశీలిద్దాం. కట్టు, బొట్టు, ఆచార వ్యవహారాల్లో తేడా వుండదు. తేడా అంతా భావ వ్యక్తీకరణ ప్రతిభలోనే వుంటుంది. రచయిత ప్రతిభావంతంగా వ్యక్తపరుస్తాడు. సామాన్యుడు వ్యక్తపర్చలేడు. అంతే తేడా...

'కమిటెడ్' లేదా కట్టుబడ్డ రచయిత రచయిత కాలేడు....

**మారుతున్న సామాజిక విలువలు – సమాజం పట్ల రచయితల బాధ్యత : శ్రీ గోరా శాస్త్రి (వచ్చే మాసంలో....)**

# నేను నేను నేను

శ్రీరామచంద్రునికి హఠాత్తుగా ఒక సందేహం పుట్టుకొచ్చింది. సరాసరి వశిష్ఠ మహర్షి ఆశ్రమానికి వెళ్ళి తలుపు తట్టాడు. ఇంత రాత్రివేళ వచ్చిందెవరని ఆశ్చర్యపడ్డాడు వశిష్ఠుడు.

"ఎవరూ?" గట్టిగా అన్నాడు...

"నేనే" అన్నాడు రాముడు!

"నేనంటే ఎవరు?" అని తిరిగి ప్రశ్నించాడు.

'అది తెలుసుకోవాలనే ఇలా వేళకాని వేళ తలుపు తట్టాను గురుదేవా!' అని గాఢంగా నిట్టూర్చాడు స్వామి.

"నేనెవరిని" అనేది యుగయుగాలుగా మనిషిని వేధిస్తున్న ప్రశ్న. వెంటాడుతున్న సందేహం!

ఇది వేదాంతాన్ని గురించి చర్చ కాదు.. వివేకాన్ని గూర్చిన మథనం....

ఆధ్యాత్మిక లోకాల్లోనే కాదు, రోజువారీ జీవితాల్లో కూడా అహంకారం ఉండకూడదని విజ్ఞులు చెబుతారు. "నేను"ని సంస్కృతంలో "అహం" అంటారు.

అహం అంటే తాననే భావన మాత్రమే కాదు. తనలో ఉన్న కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాలనే అవ లక్షణాలు కూడా!

ఆధునిక జీవన సరళిలో అగచాట్లకు గురి చేస్తున్నది, జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తోంది ఇవే.

అహాన్ని, దానికి అంటిపెట్టుకొని ఉన్న ఈ చెడ్డలక్షణాలను కూడా వదులుకోగలిగితే జీవితం ఆనందమయం అవుతుంది. లోకంలో ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతాయి.

మాటిమాటికి మనిషి నోట 'నేను' అనే మాట వస్తూనే ఉంది. కానీ ఈ 'నేను' ఎవరనేది చిక్కు ప్రశ్నగా, చిదంబర రహస్యంగా మిగిలిపోతూనే ఉంది.

సత్యభామ కాలు కృష్ణుడి తలకు తగిలింది. "నన్ను" తంతే తన్నావు. నీ కాలు తగలడం నాకు గౌరవమే.. అన్నాడా భార్యావిధేయుడు. తలనే కాదు, శరీరంలో ఎక్కడ తన్నినా "నన్ను" తన్నాడనే అంటారు.

అలా అని శరీరమే 'నేను' కాదు. కన్ను నాది, కాలు నాది అంటున్నాం. కానీ కన్నూ, కాలూ నేను కాదు. ఎందుకంటే కన్నూ కాలు లేకున్నా 'నేను' ఉన్నాను.

నాలుక మిఠాయిని రుచి చూసింది. చెవి చక్కని సంగీతాన్ని ఆలకించింది. ముక్కు సువాసన పసిగట్టింది. 'నేను' తిన్నాను, నేను విన్నాను. నేను వాసన చూశాను అనేస్తాం. కానీ ఇవేవీ 'నేను' కాదు.

ఎవరైనా తిట్టిపోస్తే మనసు గాయపడుతుంది. కాస్త పొగిడితే చాలు, మనసు సంతోష పడుతుంది. కానీ మనసు, అదెక్కడుందో అంతు చిక్కదు.

అంటే పంచేంద్రియాలు, కర్మేంద్రియాలు, మనసు ... వీటిలో ఏ ఒక్కటీ నేను కాదు. సత్యం ఏంటంటే నేనుకు అంటిపెట్టుకొని ఇవన్నీ ఉన్నాయి.

ఇదివరకు ఒక రాజు జ్ఞానోపదేశం పొందాలనుకున్నాడు. ప్రసిద్ధుడైన ఒక ఆధ్యాత్మిక గురువు ఇంటికి వెళ్ళాడు. అక్కడున్న శిష్యుడిని పిలిచాడు. 'నేనొచ్చానని మీ గురువుగారికి చెప్పు' అన్నాడు.

లోపలికి వెళ్ళిన శిష్యుడు చెప్పిన మాట విని గురువు ఇలా బదులిచ్చాడు. 'నేను' పోయాక రమ్మను ... ఉపదేశిస్తాను'..

ఆ మాట రాజును అయోమయంలో పడేసింది. 'పోయినాయన చెప్పేదేముంది?' అని తెల్లబోయాడు. మారు మాట లేకుండా ఇంటికి తిరిగి వెళ్ళిపోయాడు.

కానీ గురువు మాట మాత్రం రాజు మనసును గట్టిగా పట్టుకుంది. ఎన్నాళ్లో మథనపడగా అకస్మాత్తుగా రాజుకు సత్యం స్ఫురించింది. క్షణంలో ముడి విడిపోయింది.

గురువు చెప్పింది ఆయన పోయాక రమ్మని కాదు ... 'నేను' వచ్చానని కదా రాజు చెప్పాడు... ఆ నేను పోయాక వస్తే తనకు ఉపదేశిస్తానని అన్నాడు. ఇంతే విషయం! ఎప్పుడైతే ఈ ఎరుక కలిగిందో రాజుకు ఆనందం ఉబికి వచ్చింది.

మూసి ఉంచిన గదిలో చీకటిని తరిమివేయడానికి దీపానికి క్షణం చాలు. ఏళ్ళు పట్టదు. తనలోని గుజ్జు, పోగులు సమస్తం కాలి పోయాక వెదురు వేణువుగా మారుతుంది.

రాజు విషయంలో జరిగిందదే. 'నేను' అని తాను భావిస్తున్నది తొలగిపోయేసరికి కథ సుఖాంతమైంది.

మనిషి పతనానికి, సమాజానికి చేటు కలిగించడానికి కారణ మవుతున్న ఎన్నో స్వభావాలు కలగలిస్తే "నేను" అవుతుంది. ఏది మితిమీరినా మనిషి చెడిపోతాడు, సంఘమూ చెడిపోతుంది.

ఇప్పుడు ఆనందం కావాలంటే ఏం చేయాలి?

'నేను' లోంచి అరిషడ్వర్గాలను, సప్త వ్యసనాలను, వల్లమాలిన అహంకార మమకారాలను తొలగించాలి. అప్పుడు మిగిలే 'నేను' స్వయంగా ఆనంద స్వరూపుడవుతాడు.

పైన చెప్పిన వన్నీ సుఖాన్నో, సంతోషాన్నో అందించగలవుగానీ, శాశ్వతమైన, అవసరమైన ఆనందాన్ని మాత్రం అందించలేవు.

వీటిలో ఒక్కోదాన్ని విశ్లేషించుకుంటూ, ఒక్కోదాన్నుంచి 'నేను'ను విడిపించుకుంటూ మనిషి ఆనందస్వరూపుడు కావలసిన అవసరం ఎంతో ఉంది.

మూసీ మాసపత్రిక సంపుటి -24 : సంచిక - 3 (57) ISSN 2457-0796 హైదరాబాద్ జనవరి : 2021

# చిన్నయ్య నవలల్లో మానవతా కోణం

**అఫ్రీన్ బేగం,** ఫోన్ : 9908028835



సాహితీ లోకంలో మరో విశిష్ట రచయిత శ్రీ మల్లవరపు చిన్నయ్య. వీరు బోధన్ మండలంలోని జాడిజమాల్ అనే ఓ చిన్న గ్రామంలో జన్మించినా సాహిత్యంలో వారి ఆలోచనా పరిధి మాత్రం సువిశాలం. ఆర్టీసిలో సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగం చేసి విశ్రాంతి తీసుకుంటున్నప్పటికి, సాహిత్య సేవలో మాత్రం అవిశ్రాంతంగా పాటుపడుతున్న కలం వీరుడు చిన్నయ్య. పేరుకు చిన్నయ్యే కానీ వారి రచనలు ఆయనకు చాలా పెద్దపేరు తెచ్చిపెట్టాయి. కవితలు, కథలు, నవలలు, రేడియో, రంగస్థల నాటికలు, నాటకాలు ఇలా వారు సాహిత్యంలోని దాదాపు అన్ని ప్రక్రియలను స్పృశించారు. అంతేకాదు అనువాద రచనల్లో కూడా వారిది అందె వేసిన చెయ్యి.

చిన్నయ్యగారు రచయితగా తన ప్రస్థానం 1975లో మొదలు పెట్టారు. తన బంధువు రాసిన నవలలు చదివిన తర్వాత తనకు నవలలు రాయలన్న ప్రేరణ కలిగింది. ఆ ఉత్సాహంతో '**తిరిగివచ్చిన వసంతాలు**' అనే నవల రాశారు. అది సీరియల్ గా రావలసి ఉంది. కొందరి మోసాలు, కొన్ని ఒడిదుడుకుల వలన 1983లో విజయవాడ నుండి వెలువడుతున్న జ్యోతిలో రావలసిన ఆ సీరియల్ రాకుండాపోయింది. అయినా తన రచనా ప్రయాణాన్ని ధైర్యంగా కొనసాగించారు చిన్నయ్య.

చిన్నయ్య రాసిన '**స్మశాన రాగాలు**' నవల వ్రాత ప్రతిలో ఉన్నప్పుడే అది చదివిన ప్రముఖ నవలా రచయిత డా.కేశవరెడ్డి ప్రశంసించారు. ఆ కాలంలోనే '**అస్తమించిన సూర్యుడు**' అనే నవల కూడా రాశారు.

తెలంగాణలో పుట్టి పెరిగినందుకు వారు తెలంగాణ మాండలికంలో రచనలు చేసి జన్మభూమి రుణం తీర్చుకున్నారు. తెలంగాణ మాండలికంలో రాసిన 'కాలసర్పం' అనే నవల విశేషంగా ప్రజాదరణ పొందింది. వారు రాసిన '**మృత్యోర్మా అమృతం గమయ**' నవల చదివితే వారికి తెలుగు భాషపై ఉన్న పట్టు మనకు అర్థమవుతుంది.

కాదేది రచనకనర్హం అన్నట్టుగా కులం, మతం, వ్యక్తిత్వ వికాసం, సామాజిక స్పృహ, వెండితెర ఇలా అన్ని అంశాలపై వారు రచనలు చేశారు. ఆస్తిపాస్తులకన్నా ఎక్కువగా వారు అభిమానులను సంపాదించుకున్నారు. ఇంకా వారి రచనలు కొన్ని ప్రచురణకు సిద్ధంగా ఉన్నాయి.

మల్లవరపు చిన్నయ్య రచనల్లో, వారు సృష్టించిన పాత్రల్లో ప్రత్యేకతలు ఉంటాయి. అందులో ముఖ్యంగా మానవతా విలువల గురించి చెప్పుకోవచ్చు. చిన్నయ్య రాసిన '**ది డాంట్ లెస్ సైలెన్స్**' నవల గమనిస్తే ఆ విషయం అవగతమవుతుంది. తండ్రి ఎవరో తెలియని, బాల్యంలోనే తల్లిని కోల్పోయి, దిక్కుమొక్కులేక అనాథయిన ఏకలవ్యను చేరదీస్తుంది ఓ యాచకురాలు. యాచించి జీవనం సాగిస్తున్న ఆమెకు తన ఒక్కదాని కడుపునిండడమే కష్టం. అలాంటి తాను ఇంకోకరిని చేరదీయడం ఆమెలోని మానవీయతకు అద్దం పడుతుంది. అన్నీ ఉండి ఇతరులకు సహాయం చేయడం వేరు. తనకంటూ ఏమీ లేకపోయిన మరొకరిని ఆదరించి, ఆదుకోవడం నిజంగా మానవత్వమే. సమాజంలో చాలా కిందిస్థాయిలో ఉండే యాచకురాలు తాను చూపించిన మానవత్వం వలన ఎంతో ఎత్తుగా కనబడుతుంది. మానవత్వానికి నిలువెత్తు రూపంలా కానవస్తుంది. ఇది చిన్నయ్య కలంలోని బలం. ఓ యాచకురాలి పాత్రను అంత గొప్పగా చిత్రించడం చిన్నయ్య గొప్పదనం.

జోగిని వ్యవస్థకు చెందిన స్రవంతికి చేయూతనివ్వడం ఏకలవ్యలోని మానవీయత కోణాన్ని అవిష్కరిస్తుంది. తనకు ఎయిడ్స్ ఉందని తెలిసి ప్రేమించిన వ్యక్తితో దూరంగా ఉండాలనుకోవడం కూడా స్రవంతి లోని గొప్పతనంగా చెప్పుకోవచ్చు.

మల్లవరపు చిన్నయ్య రాసిన మరో నవల **మృత్యోర్మా అమృతం గమయ**. ఈ నవలను చదివితే అందులో పతంజలి పాత్ర మనల్ని ఆకట్టుకుంటుంది. ఆ పాత్రలో కొంత వరకు మనం మానవీయ కోణాన్ని గమనించవచ్చు. పతంజలి తత్వవేత్త. స్కూలు టీచర్ స్థాయి నుండి క్రమక్రమంగా యూనివర్సిటీ ప్రొఫెసర్ వరకు ఎదిగిన మేధావి.

డిగ్రీలో పతంజలి స్టూడెంట్ చిన్న. వారిద్దరి మధ్య అనురాగం, ఆత్మీయత ఉండేది. పలు కారణాల వల్ల

# సంక్రాంతి ఆశ

చిత్తశుద్ధి వీడినయట్టి జీవితమున
నిలుచునా వెల్గురేఖలు నిక్కముగను
పల్లెలెపుడు చింతల్వీడి పరవశంబు
నొందునపుడె సంక్రాంతి విందుజేయు

కలతలు మరిచి వేగమె కనులు తెరచి
మమత తోడుగ నీడగ మనిషి మదిలొ
ప్రేమను బొదిగి చల్లని సీమలాగ
మనుషులుండుటే సంక్రాంతి! మరువకయ్య!

పల్లెలన్నచొ పంటలు పచ్చదనమె
మురిపములు గూర్చు ముంగిళ్ళ ముగ్గులన్ని
పచ్చతోరణాల్వెచ్చగ పలకరించ
కోడిపందాలు సంక్రాంతి గోలచేయు

పెద్ద పండుగ సంక్రాంతి పెన్నిధవగ
మంచినీటను గలిసిన మురికివోలె
కూలదోసెర కరొన కక్షబూని
జీవరేఖలు మధువెల్ల జావగారె

నందనవనముగ నెంచిన
అందమయిన సంకురాత్రి అలసట బొందెన్
సందడి చేసెడి పండుగ
బంధములన్నియు చెదరగ వన్నెలు తగ్గన్

భయము కాలనభమ్ముగా వ్యాప్తి చెంద
హృదయ వాకిళ్ళు వేదనా నాదమయ్యె
పండుగేల కదలివచ్చు నిండుగాను
చూడు సంక్రాంతిశోభల జాడలేదు

ఎప్పుడెప్పుడా యనుచును ఎదురుచూచు
చుండిన కరోన వాక్సిను, సంతలోకి
వచ్చు రోజుకై విశ్వము వేయికన్నుల
వేచియున్నది రారమ్ము వేగముగను

శార్వరిలొనంతరించిన సంతసమ్ము
మావిచిగురుకు మల్లెను మిసిమితోడ
పృథివియంతయు వ్యాపించి పరవశించు
ఆశ, హృదయాన విహరించె హాయి గొల్ప!

**ఎస్.ఆర్.పృథ్వి**
రాజమండ్రి, ఫోన్ : 9989223245

క్రమంగా వారిద్దరి మధ్య దూరం పెరిగింది. చిన్న స్వార్థపరుడు. అనుబంధాలు, అప్యాయతలు అతనికి అవసరం లేదు. అహంకారంతో తన గొప్పతనం చాటుకోవడానికే ప్రాధాన్యతనిస్తాడు.

ఇదిలా ఉండగా పతంజలికి జబ్బు చేస్తుంది. చావు బతుకుల మధ్య ఉన్నాడు. తాను చనిపోయేముందు లోకానికి జీవన తత్వాన్ని బోధించాలనుకుంటాడు. ఆ బోధనలు విన్న చిన్న పూర్తిగా మారిపోతాడు. మానవత విలువలను తెలుసుకుంటాడు. అనేక కోణాల్లో మానవత్వం అంటే ఏమిటో తెలుసుకున్న చిన్న తన గురువు పతంజలి కన్నుమూసిన తర్వాత యోగిగా మారిపోతాడు. అంతటి స్వార్థపరునిలో కూడా మార్పు తీసుకువచ్చిన పతంజలిలోని గొప్పతనం, అతని పాత్రను మలచిన తీరు పాఠకులను ఆకట్టుకుంటాయి.

చిన్నయ్య రాసిన మరో నవల **కాలస్పర్శ** ను పరిశీలిస్తే మరికొన్ని నూతన విషయాలు అర్థమవుతాయి. ఈ నవల పక్కా తెలంగాణ మాండలికంలో రాశారు. ఈ నవలలో సూర్యం పాత్రను విశేషంగా చెప్పుకోవచ్చు. ఈ పాత్రకు విప్లవ భావాలు ఎక్కువగా ఉన్నప్పటికి అందులో మానవత్వపు దృక్పథాన్ని కూడా మనం గమనించవచ్చు. మనిషిగా పుట్టిన ప్రతివారికి కూడు గుడ్డ నీరు దొరకాలని సూర్యం పరితపిస్తాడు. కనీస అవసరాలు తీరాలని ఆరాటపడతాడు. తాను కోరుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా సగటు మనిషికి న్యాయం జరగలేదనే అసంతృప్తి సూర్యంలో వ్యక్తం అవుతుంది. తన కొడుకును సైన్యంలోకి పంపించడంలోనే అతని వ్యక్తిత్వం, మానవత్వం వ్యక్తమవుతుంది.

ఇలా చిన్నయ్య అనేక రచనల్లోని పలు పాత్రల్లో మనం మానవత విలువలను చూడవచ్చు. పలువురికి చెప్పవచ్చు. మనం కూడా పాటించవచ్చు.

# భవిష్యత్తును చూద్దాం!

ఎక్కడివాళ్ళం అక్కడ
క్షేమంగా ఉంటే చాలు
కరోనా కట్టడి తరువాత
కలుసుకోవడం మేలు

మాస్కులు ధరించుదాం
మాటలు కట్టి పెడదాం
మౌనంగా వర్తమానంలో
మనుగడ సాగిద్దాం

అనుబంధాలు ఆత్మీయతల్ని
అప్పటిదాకా మనం
మనసులో నిలుపుకుందాం
మానసికంగా కలిసి ఉందాం

ఉన్నదానితో పాటుగా
ఉండటం నేర్చుకుందాం
భయం వీడి మనమంతా
భవిష్యత్తును చూద్దాం

**జక్కని వేంకటరాజం**
సిరిసిల్ల, ఫోన్ : 9440021734

# పాల్కురికి సోమనాథుని బసవపురాణము జ- పదప్రయోగ సూచిక

**డా. శ్రీరంగాచార్య**, హైదరాబాదు. ఫోన్ : 9299451266

ద్విపద కవితా భగీరథుడు, శైవ సాహిత్యంలో ప్రత్యేకత గలిగిన మహాకవి, సంస్కృతాంధ్ర కర్ణాట భాషల్లో వివేష రచనలొనర్చి ఖ్యాతి గాంచిన పాల్కురికి సోమన రచనల్లో చాలాభాగం ముద్రణమైనాయి. మరికొన్ని పునర్ముద్రణకు నోచుకున్నాయి. శైవ సాహిత్య పరిశోధకులైన బండారు తమ్మయ్యగారు, కొమర్రాజు లక్ష్మణరావు, నిడుదవోలు వెంకటరావు, శిష్టా రామకృష్ణశాస్త్రి మొదలైనవారు తమ విలువైన వ్యాసాల్లోను, సోమన గ్రంథ పీఠికల్లోను అనేకానేక విషయాలను తెల్పినట్లే కన్నడ సాహితీ పరిశోధకులు – కర్ణాటకలోనే గాక ఇంగ్లీషు రచనల ద్వారా అమూల్య విషయాలను వ్యక్తపరచినారు. ఉభయ భాషల్లో సోమన సాహిత్య పరిశోధన చేసి విశ్వ విద్యాలయాల్లో డిగ్రీలు పొందిన ప్రతిభావంతులున్నారు. ఇంతటి ప్రతిభావంతుడైన సోమన మన తెలంగాణవాడు కావటం మనందరికీ గర్వకారణం. అందుకే కరీంనగర సాహితీ సంస్థవారు చిరకాలం శ్రమించి కేవలం బసవపురాణ పదసూచికను కూర్చి సాహితీలోకానికందించి కృతజ్ఞతా పాత్రులైనారు. దీనికి సుప్రసిద్ధ నిఘంటువుల నిర్మాత, బహుభాషావేది శ్రీ నలిమెల భాస్కర్‌గారు ముఖ్య సంపాదకులుగా వుండి శ్రీయుత బూర్ల వెంకటేశ్వర్లు, తత్వాది ప్రమోదకుమార్, పోగుల విశ్వప్రసాద్, కలువకుంట రామకృష్ణ, కొత్తిరెడ్డి మల్లారెడ్డి, మట్టా సంపత్‌కుమార్‌రెడ్డి వంటి ఔత్సాహిక పరిశోధకుల తోడ్పాటుతో సప్తగోత్ర సంయుతంగా నిర్మించిన ఈ కోశ కృషి ప్రశంసా పాత్రం.

చాలాకాలం నాడు నన్నయ, నన్నెచోడ, తిక్కన, శ్రీనాథాది మహాకవుల పదప్రయోగ సూచికలను ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ వారు ఆనాటి పండిత, పరిశోధకుల సాహాయ్యంతో బృహత్ గ్రంథాలుగా ప్రకటించి కవుల పదప్రయోగ సూచికలకొక రాచబాటను వేయటం హర్షణీయం. అయితే అప్పటి సాహిత్య అకాడమీకి గాని, కొంతకాలం మాత్రమే ఒక వెలుగు వెలిగిన తెలంగాణ సాహిత్య అకాడమీకి, ప్రభుత్వానికి సోమన పద ప్రయోగ సూచిక గూరించి ఆలోచన రాలేదు. వావిళ్లవారు, ఆంధ్రపత్రికవారు, వరంగల్లు శైవప్రచారిణీ (పాత సంస్థ) వంటి సంస్థలు పాల్కురికి రచనలను ముద్రించకుంటే, విలువైన ఎంతో సాహిత్యం కాలగర్భంలో కలిసేది. ప్రస్తుత కోశ నిర్మాతలు కేవలం బసవపురాణ ద్విపదను మాత్రమే పదసూచిక కొరకు గ్రహించినారు. ఇంకా పండితారాధ్య చరిత్ర వంటి బృహత్ ద్విపద కృతి, శతకాలు, మరికొన్ని లఘుకృతులట్లే యున్నవి. ఈ ఒక్క రచనకే ధైర్యం చేసి అనేక బాధల ననుభవిస్తూ ఈ సూచికను సిద్ధం చేసి, తమ 'సూచికా ప్రణాళిక'లో అనేక విషయాలను తెల్పినారు. కవిత, వ్యాసరచన వేరు, నిఘంటు నిర్మాణం – దీనివంటి పదకోశం సిద్ధం చేయటం, గింజలను ఏరుకొని వచ్చి కళ్లంలో కుప్ప పోయటం వంటిదే! నిఘంటు నిర్మాతలైన వారికీ విషయం క్రొత్త కాదు.

ప్రస్తుత గ్రంథానికి 'ఏకసూత్రత లోపించకుండా నలిమెల భాస్కర్‌గారు పర్యవేక్షిస్తూ – మిగిలిన వారికి కొన్ని ఆశ్వాసాలను కేటాయించి, వీటి పదాల కూర్పు విషయంలో ఏకసూత్రత పాటించినట్లున్నారు. వీరి నిర్మాణ నియమాల్లో పాల్కురికి సోముని సంస్కృత సమాసాలను యథాతథంగా ఒకే పదంగా చూపించటం, తెలుగు సమాసాలను కూడా చాలావరకు యథారూపాల్లో చూపినారు. నుడికారాలు, సామెతలు, జాతీయాలు, శబ్దపల్లవాలు విడదీసి చూపలేదు. తెలుగు విభక్తి ప్రత్యయాలను వీలయినంతమేర పదం చివర చేర్చటం, పదాంతంలో యిచ్చిన సంఖ్యలు మాత్రం ద్విపద, ఆశ్వాసాలు, పాదసంఖ్యను తెల్పినా ఒక్క పదం ఎన్ని పర్యాయాలు వచ్చింది దాని ప్రక్కన సంఖ్య బ్రాకెట్లో వేసి – యిట్లా నియమాలు పెట్టుకున్న వీరు కేవలం తెలుగు విశ్వవిద్యాలయం వారు ప్రచురించిన బసవపురాణ రచననే ప్రమాణంగా గ్రహించినారు. (ఈ గ్రంథంలోని ద్విపదలకు సంఖ్యలు లేవు). ఈ సూచికా కోశం కేవలం పదాన్నే సూచించింది. ప్రయోగం జోలికి పోలేదు. సంక్షిప్తంగా వీరి నియమాలు ఇట్లా వున్నాయి.

బసవపురాణ – పండితారాధ్య చరిత్రల పాఠాంతరాలు ఒక్కమాటలో చెప్పాలంటే ఒక పదానికి ఒక పేజీ సగం పాఠాంతరాలున్నవి. వీరు వావిళ్ల, ఆంధ్రపత్రిక ప్రచురణలు కూడా పరిశీలిస్తే మరికొన్ని మంచి పాఠాంతరాలు లభించేవి. (వాటిని నేను సూచించటం లేదు). వీరు ప్రస్తుత కోశంలో సూచించిన సంఖ్యలను దాని పదాన్ని అభిమానియైన పాఠకుడే అన్వేషించవలసి యుంటుంది. ఇదంతా యిట్లా వుంటే –

వీరు అరసున్నను, రు – ఋ లను గ్రహించలేదు. ఒకనాటి సాహిత్య చర్చల్లో చీఁకటి, మూఁకుడు అరసున్నల గూర్చి, ఆ ఋషిపుత్రుడు గట్టిన చీరలు పద్యంలోని ప్రాసాక్షరాన్ని గూర్చి ఎంతో పరిశోధనాత్మక రచనలు వచ్చినాయి. వీటిని వదిలినా, శకట రేఫను యథాతథంగా ఆయా పద్యాల్లో అట్లే ఇచ్చినారు. (శీర్షిక 'పాల్కుర్కి'లో శకటరేఫ లేదు) వీరు 'ఋ'ను వదలటం వల్ల 'నైరుత్యభాగము (పు.183) వచ్చింది.

పుస్తకం సన్న అచ్చులో 1/8 డెమ్మీలో ప్రతి పేజీయందు 3 కాలాలను వేసి పాఠకుని చక్షురక్షర సంయోగ పరీక్ష పెట్టడం బాధాకరమే. టైపు కాస్తా పెద్దది పెట్టి 2 కాలాల్లోనే యిస్తే పుటలు

పెరుగుతాయని ఇట్లా 'ఏకులబుట్ట'ను చేసినట్లున్నారు. పరిశోధన ప్రయత్నం గొప్పది, అందులో వైయక్తిక ధనవ్యయంతో గ్రంథముద్రణ చేసుకొని – ఇటువంటి గ్రంథాల కట్టలను అనుదినం చూస్తూ – దు:ఖానందాలను అనుభవించటం – కృతికర్త చేసుకున్న మొదటి పాపం. వీరు చేసిన శ్రమ గొప్పదే కాని కొన్ని స్థలాల్లో పొరపాట్లు పడినవి. వాటిలో కొన్నిటిని తెల్పుతాను. (పదం ప్రక్క వేసింది పుట సంఖ్య).

ఆ కులస్తుదు (7) ఇది కులస్థ కావచ్చు. విఘునస(9) ఇది అర్థం లేని పదం. 'విఘసము' కావచ్చు. భుక్తవేషం అనే అర్థంలో వస్త్రభరణ (17), వస్త్రాభరణ కావలె అపాంగాశ్రీలు(16) కాదు అపాంగశ్రీలు అనవలెను. అర్వద్దాటిముప్వురు (20)– అఋవత్తొంది ముప్వురు, ఇరుత్తాండి (29) – ఇరువత్తుదు ఇరువదాండారి – ఈ విధమైన పదాల అర్థాలు దొరికేదెక్కడ? కంభకట్ల (45) కాదు కంబకట్లు, కచ్చడము (45) ఇది కచ్చడంబండియా – ఇనుపకచ్చడాల వంటి కౌపీనమా? కద్కు (47) కన్న కత్కు పదం బాగా వాడుకలో వున్నది. కరుణా నిరీక్షణ (49) కరుణ నిరీక్షణ కాదా; కూత్తడినాయనారి (57) సరిగాదు 'నయనారి' కావలెను (శైవ నయనార్లున్నారు గదా). 58లో కృత్య తర్వాత అకారాది క్రమం తప్పింది. 66లో గుఱ్ఱపు గాడిదలు పదం గుర్రానికి గాడిద వల్ల కలిగిన సంతతియా?, 88లో 'తిరు'పదాలు దాదాపు 28 వచ్చినాయి. శ్రీవైష్ణవులే గాక శైవంలోను ఈ పదం వ్యాప్తి ఎంతగలదో గ్రహించవచ్చు. 98 – ద్రవిణాదికేషణ త్రయ విజృంభణ అనేది ద్రవిణాది యిషణత్రయ కావచ్చు. 'కంపు'ను నన్నెచోడుడే గాక సోమన గూడ సువాసన అర్థంలో వాడినాడు. 122లో పువ్వుకంపు కలదు. 149లో మిండపదాలధికం. 169లో సంవిత్సుభా, 22లో అవిముగుతయ్య, 34లో ఉమాబోటి, 90లో తెలుగేశు పదాలు శివకవుల తెగింపు ప్రయోగాలే కావచ్చు. 52లోని 'కస్వుగట్ర' పదం తెలంగాణ పల్లెల్లో నేటికీ వాడుకునే పదం! ఈ గ్రంథం చదువటానికి చక్కని చూపుతోబాటు ఓపిక చాలా అవసరం.

కోశకారులు దీనికి 'పదప్రయోగ సూచిక' అనే పేరుంచినారు. ఇది పూర్వంలోని పద్ధతి గాదు. పదానికి ప్రయోగం అనుకోవద్దు, ప్రయోగించిన పదమే అని గ్రహిస్తే సరిపోతుంది. బండిరాను గ్రహించిన వీరు 'పాల్కురికి'ని బండి ఱా లేకుండా వుంచినారు. మన సాహిత్య పరిశోధకులు సోమన పదప్రయోగాల గూర్చి చాలా చర్చించినారు దీనిలోని పదాలు కొన్ని సంస్కరణ కనువుగా వున్నాయి. వఝులవారు వ్యాకరణ సంహితా సర్వస్వంలోను, చిలుకూరివారు పండితారాధ్య చరిత్ర పీఠికలోను సూచించిన పదాలే గాక శైవ సాహితీభూషణలు బండారు తమ్మయగారు, నిడుదవోలువారు ఎన్నో పదాల గూర్చి చర్చించినారు.

శ్రీ వే.నరసింహారెడ్డి పాల్కురికి సోమనను గూర్చిన తమ సిద్ధాంత వ్యాసంలో పదాలను, వాటి మార్పులను, అర్థాలను సూచించినారు. ఇట్లే ఎందరో మహానుభావుల కృషిని పరిశీలించే ఓపిక, సమయం, సందర్భం వీరికి లేదు. కనీసం భిన్నముద్రణలైన బసవపురాణాల జోలికి పోకుండా కరస్థలింగ సదృశంగా తెలుగు విశ్వవిద్యాలయం వారి ప్రచురణనే గ్రహించి పాఠకులను మీరు దాన్నే చదువండి అని సూచన చేయటం బాధాకరమే. వీరన్నట్టు 'సంతృప్తికరమైన భోజనం పెట్టుకున్నా వాళ్ల ఆకలిని యింతో కొంత తీర్చే తిండిని సమకూర్చాం' అన్నది నిజమే. ఐతే వీరు పాలకురికి పదకోశ నిర్మాణానికి కంకర రోడ్డు వేసినారు. దానికి డాంబరు రోడ్డో, సిమెంట్‌రోడ్డో వేసేవారు సంస్థలు, సర్కారు అవసరమంటాను. ఎవరూ తొంగి చూడని సాహిత్యమార్గంలో పయనించి పదప్రయోగ రత్నాలనందించిన సంపాదక మండలికి ధన్యవాదాలు.

**పాల్కురికి సోమనాథుని బసవపురాణం**
**పదప్రయోగ సూచిక**

**వెల : రూ. 250/- పుటలు : 199 1/8 డెమ్మీ**

**ప్రతులకు :**

**కరీంనగర్ సాహితి,**
**2-10-1524/10, ప్లాట్‌నెం. 403,**
**జ్యోతినగర్ - కరీంనగర్.**

**డా. నలిమెల భాస్కర్,**
**9-5-21811, ప్రగతినగర్, రాంనగర్,**
**కరీంనగర్-505001, ఫోన్ : 9704374081**








**మహా మౌనం**
ముదిగొండ వీరభద్రయ్య
**పుటలు :** 80 **వెల :** 75
**ప్రతులకు :** ఎస్.ఆర్. పబ్లికేషన్స్, డి.ఆర్.ఆర్. వీధి, ఇన్నర్ రింగ్ రోడ్, (అంబాపురం), విజయవాడ రూరల్ -520012.
ఫోన్ : 94948 75959



**తూములూరి షట్పదులు**
డా. తూములూరి పార్థసారధి
**పుటలు :** 32 **వెల :** అమూల్యం
**ప్రతులకు :** రచయిత, 1-7-70/1, రోడ్ నెం.10, చైతన్యపురి, హైదరాబాద్ - 500 060.
ఫోన్ : 96031 48023






**నోముల యాదిలో... (సంచిక)**
సంపాదకులు
**పుటలు :** 145 **వెల :** 100
**ప్రతులకు :** దేవులపల్లి కృష్ణమూర్తి, 17/88, శ్రీశ్రీ మార్గం, నకిరెకల్, నల్లగొండ జిల్లా.
ఫోన్ : 7981701220



**కృష్ణ శతకము (కందగర్భ మణిపూసలు)**
ఐతగోని వేంకటేశ్వర్లు
**పుటలు :** 32 **వెల :** 40
**ప్రతులకు :** రచయిత, జి-1, చందమామ టవర్స్, శ్రీనివాస నగర్, రామగిరి, నల్లగొండ - 508 001.
ఫోన్ : 9912274442





**హనుమాన్ చాలీసా (అనువాదం - ఆనంద వ్యాఖ్యానం)**
ఆచార్య కసిరెడ్డి
**ప్రచురణ : వీరపట్టణం అఖండ ట్రస్ట్, రంగారెడ్డి జిల్లా**
**పుటలు :** 42 **వెల :** అమూల్యము
**ప్రతులకు :** సదా వెంకటరెడ్డి, 7-29/1, ఎంబిఆర్ నగర్, ఇబ్రహీం పట్టణం, రంగారెడ్డి జిల్లా - 501 506. ఫోన్ : 95532 34351



## మూసీ పబ్లికేషన్స్ వారి పుస్తకములు

**వివరాలకు : మూసీ మాసపత్రిక, 3-4-245/1, లింగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్ -27, ఫోన్ - 27560616**

| | | |
|---|---|---|
| 1. | భారతదేశ చరిత్ర - సంస్కృతి (17భాగాలు 4,5 మరియు 7 నుండి 21 వరకు) రూ. 175/- ఒక్కొక్క భాగానికి | రూ. 2875 - 00 |
| 2. | బ్రాహ్మణ రాజ్య సర్వస్వము | రూ. 1200 - 00 |
| 3. | నల్లగొండ జిల్లా కవులు - పండితులు | రూ. 350 - 00 |
| 4. | మల్యాల వంశ చరిత్ర - శాసనములు | రూ. 100 - 00 |
| 5. | శాసన సంపుటి | రూ. 150 - 00 |
| 6. | కందూరు చోడుల శాసనములు - చరిత్ర - సంస్కృతి | రూ. 100 - 00 |
| 7. | షష్ఠ్యబ్దపూర్తి శతజయంతి సంచిక | రూ. 100 - 00 |
| 8. | విజయనగర శాసనములు - సాహిత్య సాంస్కృతిక విశేషములు | 90 - 00 |
| 9. | త్రిపురాంతక దేవాలయ శాసనములు | రూ. 75 - 00 |
| 10. | పులిజాల రంగారావు సంక్షిప్త జీవిత చరిత్ర | రూ. 75 - 00 |
| 11. | దేవాలయ వాస్తుశిల్పము | రూ. 50 - 00 |
| 12. | మూసీ ద్వైవార్షిక ప్రత్యేక సంచిక | రూ. 50 - 00 |
| 13. | మూసీ 'తెలుగు సంస్కృతి' ప్రత్యేక సంచిక | రూ. 75 - 00 |
| 14. | 'సుచరిత' (బి.ఎన్.శాస్త్రి సంస్మరణ) ప్రత్యేక సంచిక | రూ. 100 -00 |
| 15. | మూసీ 'మన తెలుగు' ప్రత్యేక సంచిక | రూ. 100 - 00 |
| 16. | ఆంధ్రదేశ శాసన సాహిత్యంలో స్త్రీలు | రూ. 175 - 00 |

## చిరునామా

### మూసీ రచయితలకు, చందాదారులకు విజ్ఞప్తి.

చందాలు, రచనలు పంపాల్సిన చిరునామా
సంపాదకుడు, మూసీ మాసపత్రిక,
ఇం.నెం. 2-2-1109/
బికె-ఎల్.ఐ.జి.10, బతుకమ్మకుంట,
బాగ్అంబర్‌పేట, హైదరాబాద్-500013.

చందాలకు ఆన్‌లైన్ అకౌంట్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నల్లకుంట,
హైదరాబాద్.
అకౌంట్ నెం. 52019740642
IFS Code : SBIN0020083
editormusi@gmail.com

# సంక్రాంతి సంబరాలు





ఆరుగాలమ్ము శ్రమియించి సైరికుందు
చెమటధారల తడపి సుక్షేత్రమందు
సేద్యముంజేయ కష్ట సంపాద్యమైన
ధాన్యలక్ష్మి లోగిళ్ళ ముదమ్ము గూర్చె

పడిన కష్టంబంత పంటల రూపాన
నట్టింట నడయాడి నందమొసగ
కూతురల్లుళ్ళతో కొడుకు కోడళ్ళతో
కళకళలాడగ తెలుగుటిళ్ళు
భోగిమంటల తోడ బొమ్మల కొలువుల
పేరంటములు తెన్గు విభవమలర
పసిపిల్లలకు భోగిపండ్లను పోసి యా
శీస్సులందించు సౌశీల్యవతులు

క్రొత్త బట్టలు మోదము గూర్చ తొడగి
చక్కిలమ్ములు నరిసెలు జంతికలును
పిండివంటలు చిఱుతిళ్ళు వండుకొనుచు
తెలుగు లోగిళ్ల సంక్రాంతి తేజరిల్లు

చక్కగ వాకిలిం దుడిచి చల్లియు పేడ కళాపి యందు పెం
జుక్కల ముగ్గులేర్పరచి శోభిల రంగుల నద్ది యందులో
మక్కువ మీర గొబ్బెమల మంకెన బంతులలంకరించగన్
మిక్కిలి యందగించి పుడమింగనఁ దోచెను నూత్న వస్త్రమై!

అగ్గలించిన పల్కు లచ్చెరువునముంచు
కోతల రాయుళ్ళ గొప్పదనము
విస్మయమ్మును గూర్చు విన్యాసముల జూపు
గంగిరెద్దుల జూడ కలుగు ముదము
గగన వీధుల యందు గాలిపటమ్ములు
పగటి చుక్కల వోలె నగుపడంగ
పులివేషములు చూచి పురజనులందరు
సంభ్రమాశ్చర్యాల సంతసింప

కోడిపందెముల్ రొక్కమ్మునాడువారు
పల్లెయాటల పోటీలు పడెడు వారు
నించు బోదుల నాట పట్టించువారు
పల్లె సీమల సంక్రాంతి పగిది తెల్పు

తొలిజామున హరిదాసులు
తలపై భవనాసి దాల్చి ధరణీధరునిన్
పలువిధముల కీర్తించుచు
నలువీధుల మేలుగొల్పు నడయాడు మునుల్

సంకురేతిరి సరదాలు సంబరాల
ననుభవించిన వారిదే యనుభవమ్ము
గతము నిండిన విభవమ్ము గనగ నెచట
కానరాకుండె వింత జగాన నేడు

**కాశిరాజు లక్ష్మీనారాయణ**
**విజయవాడ, ఫోన్ : 9494769293**